
26-12-69
ఆంధ్ర సచిత్ర వార
పత్రిక
40 పై

మీరే చూశారుగా! ఎంతెంత లాభాలు వచ్చాయో, మీ పైరులకు గ్రోమోర్ 28-28-0 వాడితే!

ఇదిగో చూడండి! సరిక్రొత్త లాభసాటి ఎరువు!!

గ్రోమోర్

22-22-11 !!!

వరి, చెఱకు, జొన్న, ఇతర చిరుధాన్యాలకు బలుపు, పొలుపు చేకూర్చే ముఖ్యమైన పోషక పదార్థాలన్నీ సరైన తగుపాళ్లలోవున్న చేవ గల చక్కని ఎరువు.



గ్రోమోర్ 22-22-11:

- చేవ కలిగించే ముఖ్యమైన పోషక పదార్థాలన్నిటిని మొక్కలు తేలికగ పీల్చుకొనే రూపంలో(నత్రజని అమోనియా రూపంలోనూ, భాస్వరము, పొటాష్ పూర్తిగా నీటిలో కరిగే రూపంలోనూ)పుష్కలంగా పైరుకు అంద చేస్తుంది. పోషక పదార్థాలు ఎక్కువ పాళ్లలో వుండటం వల్ల, ఇటువంటి మిగతా ఎరువులకన్న ఇది ఎంతో ఆదా
- నత్రజని, భాస్వరామ్లము ఎక్కువ పాళ్లలో కలిగి వుండటమే కాక పొటాష్ కూడ కలిగి వుంది. దానివల్ల మీ పంటల దిగుబడికి మరింత తోడ్పడుతుంది. దీనికి తోడు, ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలు వాడితే వేరే చెప్పాలా?
- చీడలు, తెగుళ్లకు పైరులోనుగావటం తగ్గిస్తుంది. అందు వలన బలమైన, బరువైన గింజ రాలుబడి అవుతుంది. గ్రోమోర్ 22-22-11 మీద మీరు వెచ్చించే సొమ్ముప ఎన్నో రెట్లు లాభం కలుగుతుంది.
- వేళ్లు బాగా బలంగా పెరగటానికి తోడ్పడి అందుబాటులో వున్న నీటిని సులువుగాను, పూర్తిగాను వినియోగింప చేస్తుంది.
- ధాన్యానికి నిలవ వుండే శక్తి, ఇంపైన రుచి లభింప చేస్తుంది.
- కొనండి! కొనండి! మీకు కావలసినంత గ్రోమోర్ 22-22-11 మీ దగ్గరలోనున్న ప్యాకీ ఎరువుల డిస్ట్రిబ్యూటర్లవద్ద వెంటనే కొనండి.
- చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం, చేకూర్చటంలో పెట్టింది పేరు—గ్రోమోర్.

coromandel gromor

కోరమాండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

ఉత్తరాలు

పాఠకులకి మా క్రిస్మస్ శుభాకాంక్షలు.

—సం॥

ముఖచిత్రం

నేను మీ పత్రికను రెండు సంవత్సరముల నుండి చదువుచున్నాను. ఈ వారం (21—11—69) ముఖచిత్రం సావిత్రిగారిది. పత్రికకు వన్నె తెచ్చినది. ముఖ్యంగా 'రాధికా పరిణయము' ఎంతో ఆకర్షణీయంగా ఉంది. మనుషులు—మమతలు సీరియల్ ప్రజా హృదిని ఆకట్టుకుందనుటలో సందేహం లేదు. న్యూఢిల్లీ లేఖ రాజకీయాలను బాగా బయటపెట్టుతుంది. నిష్పక్షపాతముగా వ్రాసిన శ్రీకృష్ణగార్కి ధన్యవాదాలు. మనుషులు—మమతలు సీరియల్ అత్యద్భుతముగా వ్రాసిన రఘూ స్వీలక్ష్మి గార్కి నా ధన్యవాదాలు. జయలలితతో ఇంటర్వ్యూ బాగాఉన్నది. మద్యనిషేధంపై ప్రముఖ చిత్రసీమ వ్యక్తుల అభిప్రాయాలను సేకరించిన మీ కృషి ప్రశంసనీయము.

యు. కె. ప్రసాద్, (జగ్గయ్యపేట)

* * *

21—11—69 తేదిని వెలువడిన ఆంధ్ర పత్రికపై శ్రీమతి సావిత్రిగారి ముఖచిత్రం చాలా బాగుంది.

"మనుషులు—మమతలూ" సీరియల్ చాలా బాగుంది

"లలిత" క్రొత్త సీరియల్ ప్రారంభం నా మనసున ఎంతో ఆనందం కలిగించింది. మిగతా కథ రాధికాపరిణయం, ఆశించిన అదృష్టం కథలు కూడా బాగున్నాయి.

పి. వి. మహేశ్వరరావు, (మువగపాక)

కథలు

ఈ వారం ప్రచురితమైన కథలలో 'అపరాధి' ఒక్కటే బాగుంది. మిగిలినవి చదివేందుకు తగట్టుగా లేవు.

సీరియల్సు రెండు కూడా చాలా బాగుంటున్నాయి. ముఖ్యంగా చెప్పాలంటే ఆకర్షనీయంగ వున్నది "ముగ్గురు మూర్ఖులు" రామలింగని ప్రశ్న నిజంగ చాలా బ్రహ్మాండంగా వుంది.

ఒకవారం విపరీతం శీర్షిక బాగుంటోంది. 'శ్రీ కృష్ణ' గారి న్యూఢిల్లీ లేక చాలా బాగుంటుంది. నిజంగా ఆయన ప్రతి విషయం చాలా బాగా వ్రాస్తున్నారు. ఆయనకి మా ధన్యవాదాలు అంద జేయవలసిందినదిగా కోరుకుంటున్నాను.

——ఏ. యస్. ప్రకాశరావు [కాకినాడ.]

* * *

"గోదావరి మరచిపోయినా..." భట్టిప్రోలు బాలాదేవి గారికథ — 12.12.69 వారపత్రిక — అతిఉదాత్తమైన విషయాలని కూడా అతి

ఆ స్వచ్ఛమైన
మనోహరమైన తెల్లతనానికి





లయన్ బ్రాండ్

విక్టోరియా
బ్లూ ఒఒబి (OOB)

(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు కొలిపే తెల్లి తనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు ఆటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.
సోల్ సెల్లింగ్ ఏజంట్సు: కెంప్ బ్రైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

సోల్ సెల్లింగ్ ఏజెంటు: కెంప్‌బ్రైన్ ట్రేడింగ్ కంపెని, 318, లింగిచెట్టి వీధి, జి. టి. మద్రాసు.
డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎస్. రావన్‌లాల్ బ్రదర్స్., 416, మింట్ వీధి, మదరాసు—1.

వీరవంగా పేలవంగా కొందరు సృష్టించగలిగితే మరి కొందరు అతి సామాన్యము ప్రజలదృష్టికి సాధారణంగా ఆనని మామూలు విషయంలోంచి ఒక వ్యాసాని సృష్టించగలుగుతున్నారు.

మామూలుగా నిత్యం అనుభవించి మరిచి పోయే సంఘటనని రచయిత చాలా కాలం వరకూ స్మృతి పథంలో నిలచిపోగల చక్కని మధురస్వప్నంగను కళాఖండంగా యీ చిన్న కథని మలచడం జరిగింది.

గోదావరి మరిచిపోయినా మనం మాత్రం యీ కథని మరిచి పోలేము....

— —సూరిబాబు [బందరు.]

సి ని మా

'తెరమీద ముద్దు'ను గురించి తారల అభిప్రాయాలు ఈ ఉత్తరం చదవబోయే ముందు స్మరించుకోవడం అవసరం. అదే సందర్భంలో తెర మీద ముద్దులు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అనుమతించవచ్చునన్న సూచన శ్రీ ఖోస్లా వ్యక్తిగతమైనది కాదనీ, ప్రభుత్వం చేత నియమించబడ్డ కమిటీ—దేశం నలుమూలలా తిరిగి పరిశ్రమలోని కొందరు పెద్దలతో సంప్రదించి—చేసిన సిఫార్సు మాత్రమే నని జ్ఞాపకం చేసుకోవటమూ అవసరమే!

తెరమీద 'రావణు'డి పాత్రలోని నటుడు నిజ జీవితంలోనూ దుర్మార్గుడేనని, 'సీత' పాత్రధారిణి నిజ జీవితంలోను అగ్నిపరీక్షలకు నిలవగలదనీ చిత్రం చూసిన ప్రేక్షకులు భావిస్తారని ఎవరూ భయపడ నవసరం లేదు. ఎందువల్లనంటే—తాము చూస్తున్నది కేవలం'నటన' మాత్రమేనన్న విషయం ప్రతి ప్రేక్షకుడికీ తెలుసు. అంతేగాక—

సినిమా పరిశ్రమను గురించిగాని, తారలను గురించిగాని [లేక— 'భారతీయ సంస్కృతి గట్రాల విషయంగాని] తారలు చెబితే తెలుసుకునేటంతగా ఆంధ్రదేశంలోని ప్రేక్షకులు వెనుకబడి లేరు. "తెరపై ముద్దులు ఉండవచ్చా—కూడదా" అన్నది నిర్ణయించవలసినది ప్రజలు తప్ప—తారలూ, నిర్మాతలూ కాదు. దేశంలోని అధిక శాతం ప్రజలు తెర మీద ముద్దులుండాలన్న నిర్ణయానికి రావడమే జరిగిననాడు— దానికి తారల అంగీకారంతో పనే వుండదు. ఎందుకంటే, తారలు ప్రభుత్వంచేత ఏర్పాటు చేయబడ్డ వ్యక్తులు కారు. ప్రజాభిప్రాయానికి తల వొగ్గగల తారలే వుంటారు. ప్రజలకోసం మా సెంటిమెంట్సు వదులుకోలేమన్న తారలంతా తప్పుకుంటారు. తద్వారా ప్రజలుగానీ, పరిశ్రమగానీ కోల్పోయేదీ వుండదు.

కె. సత్యనారాయణ, [హిందీ]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 26—12—'69
శ్రీ సౌమ్యనామ సం॥ మార్గశిర బహుళ తదియా
సంపుటము: 63 సంచిక: 15

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము:
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం: క్రీస్తు జననం
చిత్రకారుడు శ్రీ గనిశెట్టి



చంద్రునిలోని పదార్థాలని సేకరిస్తున్న అపోలో—12 వ్యోమగాములలో ఒకరు. కాన్రాడ్, అలన్ బీన్‌ల పాద ముద్రలని కూడా చిత్రంలో చూడవచ్చు.


ఇద్దరిలోనూ సమమైన
మంచి లక్షణాలున్నాయి
మామీద ఆధారపడి
చరఖా తీసుకుంటుం
నంటున్నావా?
ఇందిరా గాంధీకి మార్క్సిస్టు సహాయం
సంజీవరెడ్డి పునరాగమనం
ముఖ్యమంత్రి
గవర్నరు
ఆంధ్ర రాజకీయాలు

తీర్మానాలవల్ల పేదరికం పోతుందా?

ప్రస్తుత రాజకీయ వాతావరణంలో 'భారతీయుడు' అనే భావమే తలనొప్పులుగా వున్నట్లు వుంది. మైనారిటీ వర్గం, ముఖ్యంగా ముసల్మానులు భారతీయులుగా గుర్తింపబడడాన్ని కమ్యూనిస్టు సోదరుడు హిరేన్ ముఖర్జీ ఎదురు సవాలు చేశారు. ముసల్మానులను భారతీయులుగా చెప్పడం—హిట్లర్‌కి ముందు నాజీ సిద్ధాంతం లాంటిదని శ్రీ ముఖర్జీగారు సెలవిచ్చారు. మొట్టమొదట, భారత దేశానికి ముసల్మానుల విశ్వాసపాత్రత విషయంలో ఎలాంటి భేదాభిప్రాయమూ లేదు. పాకిస్తాన్ ఏర్పడినా దానితోపాటు వెళ్ళిపోకుండా భారతదేశంలోనే వుండిపోవాలని నిర్ణయించుకొన్న ముసల్మానుల నిజాయితీని శ్లాఘించి తీరాలి. స్వాతంత్ర్యం ముందు రెండు యుద్ధాల్లోనూ వారి ధర్మనిరతి స్పష్టమై వుంది. భారత - పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో ముసల్మానులు తదితర వర్గాలతో భుజాలు భుజాలు కలిపి వారి ధర్మాన్ని నిర్వహించిన సంగతి మనం మరచి పోకూడదు.

మైనారిటీ వర్గాల గోడు

మనదేశంలోని మైనారిటీ వర్గాలు 1947 ముందున్న సౌకర్యాలు లేవని గోల పెడుతున్నారు. ముఖ్యంగా ముసల్మానులు, ఆంగ్లో ఇండియన్లు స్వాతంత్ర్యం ముందున్న ఉద్యోగ సదుపాయాలు ఇప్పుడు లేవని అసంతృప్తులు వాపోవడం. ఇది ప్రభుత్వ కార్యాలయాల్లోనే కాదు. మిలిటరీ ప్రయివేటు రంగంలో కూడా పరిస్థితి ఇలాగే వుంటున్నదని వారి భావం.

కమ్యూనిస్టుల ప్రేమ

కమ్యూనిస్టులకి పరస్పర వాణిజ్య సదస్సు అంటేనే చాలా ప్రేమ. ఈ అభిరుచి మీద వారి మైండుకే చాల రకాలయిన అభిప్రాయాలున్నాయి. భారత దేశంపై కమ్యూనిస్టుల అభిమానం ఆలోచించ తగ్గదే. మనదేశంలోని కమ్యూనిస్టులు రష్యా సాంప్రదాయాన్నయినా పాటిస్తున్నారు, లేదా చైనా సాంప్రదాయాన్నయినా అవలంబిస్తున్నారు. ఈ కమ్యూనిస్టులు ముసల్మానుల్లో చేరదామని చూస్తున్నారు. అలాగే మేడమ్ గాంధి కాంగ్రెసుని కూడా కబళించాలని చూస్తున్నారు. భారతదేశానికి కమ్యూనిస్టులే కనక అధినేతలయితే అప్పుడు తమ భవిష్యత్తు ఎలా వుంటుందో అన్నది ముసల్మానులు గ్రహించుకోవాలి. చైనాలో మసీదుల్ని పడగొట్టేస్తున్నారు.!

క్విట్ పావర్టీ మూవ్‌మెంట్

మేడమ్ గాంధి కాంగ్రెసుకు సి. సుబ్రహ్మణ్యం గారు అధిపత్యం వహించి వున్నారు. ఆయన ఆ పదవిలో ఎక్కడ సమయం మించిపోతుందో అని గొంతు నొప్పెట్టేవరకు గోల చేస్తున్నారు. ఈ మాజీ ఆహార వ్యవసాయ మంత్రిగారు క్రిందటి వారంలో ఒక చరిత్ర ప్రసిద్ధమైన ఉపన్యాసం ఇచ్చారు: భారతజాతీయ కాంగ్రెసు ఎనభై నాలుగేళ్ళ క్రితం బొంబాయిలోనే పుట్టిందట. 1942 లో 'క్విట్ ఇండియా మూవ్‌మెంట్' కూడా అక్కడే ఆరంభమైందట. ఇప్పుడు దారిద్ర్యాన్ని పారద్రోలే ఉద్యమం [క్విట్ పావర్టీ మూవ్‌మెంట్] కూడా అక్కడే ఆరంభం కాబోతున్నదట! శెభాష్!

కాంగ్రెసు అంత్యక్రియలు

అదేవిధంగా ఎనభై అయిదేళ్ళ కాంగ్రెసు బ్రతుకు బొంబాయిలోనే సమాధి కాబోతున్న దని చెప్పటానికి చింతించ వలసి వస్తోంది. మేడమ్ గాంధి, బాబూ జగ్‌జీవన్‌రామ్, సి. సుబ్రహ్మణ్యం వీటికి సారథ్యం వహిస్తున్నారు. ఫ్రక్రుద్దీన్ అలీ అహ్మద్. టి. టి. కృష్ణమాచారిగారు బ్రాహ్మణ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించ బోతున్నారు. లాలా గుల్జారీలాల్ నందా పవిత్ర జలం కలిపి స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఆ చితిలో పోస్తారు!

జాతీయ సమైక్యత!

కాంగ్రెసు రెండు ముక్కలవ్వటాన్ని ప్రత్యేకత సంతరించుకొన్న వ్యక్తులు. వారు జాతీయ సమైక్యతకి ఉదాహరణంగా వున్నారు: ఒక బ్రాహ్మణ స్త్రీ [ఆమె విధవ కూడా], ఒక షెడ్యూల్డ్ జాతి పురుషుడు, మరో బ్రాహ్మణేతరుడు, మరో హిందీ వది, ఇంకొందరు హిందీ యేతరులు కూడా ఇందులో వున్నారు. కాంగ్రెసుని సమాధి చెయ్యటానికి ఇంత అవసరం ఇప్పుడు దేనివల్ల వచ్చింది? అని అడగొచ్చు. దానికి కారణం ఒకటే. అది ఎనభై అయిదేళ్ళ వృద్ధాప్యంలో వుంది. మేడమ్ గాంధి గారు దేశం 'యువకులది' అని పాడిందే పాడుతూ కేకలు వేస్తూ వున్నారు. ఆమె చూపించే మొదటి అభ్యంతరం ఏమిటి అంటే, ఇప్పుడున్న కాంగ్రెసు నాయకులు ముసలివాళ్ళయి పోయారన్నదే ఆమె బాధ!

గాంధీ సిద్ధాంతం?

ఇక, దేశంలో దారిద్ర్యం ఎలా తరలిపోతుంది? అని తరిచి చూద్దాం. మేడమ్ గాంధిగారు 'దేశంలో దారిద్ర్యం పోవాలి' అని ఒక తీర్మానం చేస్తారు. అంతే, మరుక్షణంలో దరిద్రమంతా మంత్రం వేసినట్లు హరించుకు పోతుంది. లేదా మహాత్మాగాంధిగారు క్విట్ ఇండియా మూవ్‌మెంటును లేవదీసినట్లు మేడమ్ గాంధిగారు 'క్విట్ పావర్టీ మూవ్‌మెంటు' లేవదీయవచ్చు!

దరిద్రమంటే ఏమిటి?

మంత్రులు పెద్ద పెద్ద కార్లలో దరిద్రాన్ని తరిమివేస్తారు. ఇది చాలా గొప్ప యుద్ధమనే చెప్పాలి! పేదవాళ్ళ మీద జాలిపడ్డ కోసం మంత్రులంతా కలిసి అశోకా హోటల్లో భోంచేస్తారు! మేడమ్ గాంధిగారి మంత్రివర్గంలో ఎంత మందికి అసలు దరిద్రమంటే ఏమిటో తెలుసు? బాబూ జగ్‌జీవన్‌రాంగారు కూడా పేదతనమంటే ఏమిటో మరచిపోయి వుండొచ్చు!

వి. ఐ. పి. సమాజం

పేదలు అనాథ వాదులకి, స్వార్థపరులకి బలిపశువులా వుండడం అనివార్యంగా వస్తున్నది. మన మాతృ దేశంలో విషాదకరమైన సంఘటన. ఇక్కడ ఒక సమయం వచ్చిన, ఇంతకాలం కాంగ్రెసు పాలనలోనూ పేదవారికీ ధనికులకీ మధ్య వ్యత్యాస రేఖ విశాలమైపోయింది. మధ్యలో 'వి. ఐ. పి.' అనే సమాజం వర్ధిల్లింపబడింది. ఈ సమాజం ఇప్పుడు, వారి దేశస్థులతోనూ కలవరు, అలా స్వంత వ్యక్తి వారిలోనూ కలవరు! ఇదో ప్రత్యేకమైన కొత్త రకం సమాజం! మూడేళ్ళ క్రితం వరకు సుబ్రహ్మణ్యంగారు కూడా ఒక 'వి.ఐ.పి.' అలాగే హరిజనుడయినా బాబూ జగ్‌జీవన్‌రామ్ గారూ కూడా!

విధిగా సమావేశాల్లో ఈ 'వి.ఐ.పి.' లు అందరికంటే విడిగా కూర్చుంటారు, వేడిగా ఉంటారు. ఈ తెగ సమాజం ఇప్పుడు చాలా ప్రసిద్ధిలో వుంది! నమ్మశక్యం కాని విషయమే! కొంతమంది చాలామందిని దద్దమ్మల్ని చెయ్యడమంటే ఇదే......

బ్యాంకుల జాతీయం వల్ల మేలు?

మేడమ్ గాంధిగారు బ్యాంకుల్ని జాతీయం చెయ్యడం గురించిన ఒక గొప్ప ఉపన్యాసం ఇచ్చారు. ఆమెని చాలామంది అభినందించారు. అభినందించిన వారిలో రిక్షా లాగే వాళ్ళు దగ్గర్నుంచి అంత రిక్షాలో ఎగిరే వాళ్ళదాకా వున్నారు. కాని, క్రిందటివారం ఆమె ఎంతమంది రిక్షావాళ్ళకి అప్పులు ఇప్పించగలరో, ఎంతమంది టాక్సీ డ్రయివర్లకి సహాయం చెయ్యగలరో చెప్ప లేక పోయారు.!

టి. టి. కె రాజకీయ ప్రచారం

తమ రాజకీయ ప్రచారానికి ఉపయోగించు

కుంటున్నారని టి. టి. కృష్ణమాచారిగారు విమర్శించారు. ఇక్కడికే టి. టి. కృష్ణమాచారిగారు ఇందిరాగాంధి ఆహ్వానం మీద వచ్చారు. ఆయన సన్నిహితులూ, స్నేహితులూ ఒక డజనుమంది నాకా శ్రీమతి గాంధి కాంగ్రెసుతో కలవమని ఒత్తిడి చేసినట్లు చెప్పేశారు. ఆయన అంత క్రితం రాత్రే కాంగ్రెసు జెండా నెగురవేయడానికి కూడా వెళ్లనని ఆయన స్నేహితులతో చెప్పి నట్లు వినికిడి.

మాడమ్ గాంధీతో బంధుత్వం

రాత్రికి రాత్రి ఆయన అభిప్రాయం మారిపోయింది. జెండా ఎగరేసే సమావేశంలో పాల్గొన్నారు. ఇదోరకమైన స్టంటు! ఆయన నెహ్రూగారికి ఆప్తుడు. అలాగే ఆయన కుటుంబంలోని ఇందిరాగాంధికి కూడా. వారి కుటుంబానికి ఏనాడో రుణపడి వున్నారు. ఫిరోజ్ గాంధి గారి భార్య శ్రీమతిగాంధి. టి. టి. కృష్ణమాచారిగారు ఆర్థిక మంత్రిగా వున్నప్పుడు ఆయన్ని వెళగొట్టాలని ఫిరోజ్ గాంధిగారు ఎంత ప్రయత్నం చేసిందీ అందరికీ తెలుసు!

ఇండియానా? ఇందిరానా?

ఇక్కడ ఒక అర్థం కాని విషయం వుంది. నెహ్రూ కుటుంబానికి విధేయతగా వుండాలా? భారతదేశానికా? ఏదయినా గొడవ వచ్చినప్పుడు కృష్ణమాచారిగారు భారతదేశం వైపు మొగ్గు చూపిస్తారా? లేక శ్రీమతిగాంధి పక్షాన్నా?

దమన నీతి

మాడమ్ గాంధి ఆట బాగా సాగింది కృష్ణమాచారిగారు కామరాజ్ గారు బాగా సన్నిహితులు, స్నేహితులూ. మాడమ్ గాంధిగారు ప్రధాని పదవిలో వుండడానికి కామరాజ్ గార్ని ఒప్పించింది కృష్ణమాచారిగారే. కృష్ణమాచారిగారి దక్షిణాది మిత్రులు కామరాజ్ ఎన్నికలో ఓడిపోయారని చెప్పడం కూడా నిజమే!! ఇంతటి ప్రగాఢ మైత్రిని చెడగొట్టాలని శ్రీమతి గాంధి ప్లాను. కృష్ణమాచారి మిత్రుల ద్వారా కామరాజుగారికి సహాయం అందకుండా చెయ్యాలని ఆమె అభిప్రాయం. కృష్ణమాచారిగారు ఆమె వలలో పడ్డారు. ఆమె ఆయనగారి పుట్టినరోజు పండక్కి వెళ్లి అభినందించి వచ్చారు. టి. టి. కె. గారి మనస్సులో కృతజ్ఞతాభావం బాగా పేరుకుపోయింది. కాని విషయాన్ని తరచి చూస్తే ఈ అంతర్ యుద్ధంలో టి. టి. కె. నష్టపోయారని స్పష్టంగా తెల్లమవుతున్నది. కామరాజుగారు పేదవాడిలా పేదవారి పక్షాన నిలబడ్డారు. టి. టి. కె. గారి సాయం లేకుండానే ఆయన తన స్థానాన్ని ఇక కొద్ది రోజుల్లోనే నిలదొక్కుకోగల్గుతారు.

మధ్యంతరిక ఎన్నికలు

మాధ్యంతరిక ఎన్నికల గురించి వచ్చే సమాచారాన్నంతా శ్రీమతి గాంధి కొట్టిపారేస్తున్నారు. అయినా ఆమె మాధ్యంతరిక ఎన్నికల్ని దాటి పోలేరు. ఎన్నికలంటూ ఆరంభమైతే కమ్యూనిస్టులు కూడా ఆమెని నెగ్గించలేరు. వచ్చే నెలలో మాధ్యంతరిక ఎన్నికల గురించి ఇక్కడ ప్రస్తావన జరుగుతున్నది.

శ్రీమతి గాంధి కొత్త కాంగ్రెసు ప్రెసిడెంటు జగ్‌జీవన్‌రాంగారిని గురించి కొంచెం ముచ్చటించుకుందాం:

జగ్‌జీవన్‌రాంగారి ఉదంతం

ఆయన ఆదాయపు పన్ను వివరాలని అందజేస్తామంటూ స్పీకర్ జి. యస్. ధిల్లాన్‌గారు ప్రకటించారు. దానిమీద ఒక చర్చ సాగుతుందని ఆయన చెప్పారు

జగ్‌జీవన్‌రాం చెల్లించిన ఆదాయపు పన్ను మేరకు ఆయన ఆదాయం వివరాలు స్పష్టంగా లేవని శ్రీ పీలూమోడీ అభియోగం తెచ్చారు. ప్రభుత్వం ఆ సమాచారాన్ని సేకరించి తెలియపరుస్తుందని స్పీకరుగారు సెలవిచ్చారు.

సమాచారం అందగానే మళ్లీ ఈ చర్చ కొనసాగాలని శ్రీ పీలూమోడీ పట్టుపట్టారు. ఆ ప్రశ్న వచ్చిన సమయానికి మళ్లీ అది వాయిదా పడింది. కారణం, యింకా సమాచారం అందకపోవడమే!

ప్రభుత్వం కప్పదాటు పద్ధతి

ఇలా చెప్పుకుని విషయాన్ని దాచ ప్రయత్నిస్తున్నదని శ్రీ పీలూమోడీ తెచ్చిన అభియోగం మీద శ్రీమతి గాంధి కలగజేసుకుని అది సరికాదన్నారు. శ్రీ మోడీ ఉద్రేకపడుతున్నారు తప్పితే అందులో అర్థంలేదని ఆమె తోసిపుచ్చారు.

ప్రభుత్వానికి అందిన సమాచారం బిల్లుమీద వుంచుతారని, ఆ సమాచారం సేకరించవలసిన విధి దానికి సంబంధించిన అధికారుల మీద వుందని. ఇన్‌కమ్ టాక్సు కమిషనరు, రిజిస్ట్రార్ ఆఫ్ సొసయిటీస్ అందించిన సమాచారమూ, ఉత్తరాలు, టెలిగ్రాంలు ఇలాంటివన్నీ సేకరించాలంటే ఇంకా కొంత సమయం పడుతుందని ఆమె జగ్‌జీవన్‌రాం గారి తరఫున వకాల్తా పుచ్చుకుని చెప్పారు.

వృథా కాలయాపన

జగ్‌జీవన్‌రాం సంస్థకి సంబంధించిన వివరాలు తప్పితే మరో స్టేట్‌మెంట్ ఏదీ లేదని — ఇన్‌కం టాక్సు వివరాలకోసం ఇంత కాలయాపన అనవసరమనీ, దీనివల్ల ప్రభుత్వం కప్పదాటు పద్ధతి స్పష్టంగా అర్థమవుతున్నదని శ్రీ పీలూమోడీ గట్టిగానే చెప్పారు.

మాడమ్‌గాంధీ మద్దతు

ఈ రకం సంభాషణకి శ్రీమతిగాంధి అడ్డుతగిలారు. 'భారత్‌కృషక్ సమాజం' అన్న సంస్థలో బాధ్యతగల ఒకవ్యక్తి ప్రభుత్వం 'బ్లాక్ లిస్టు'లో వున్నారో లేదో తాను తెలుసుకోగోరుతున్నట్లు శ్రీ ఆర్. కె. అమీన్ అడిగారు. స్పీకరుగారు ఈ ప్రశ్నని అంగీకరించలేదు. దానిమీద వాదప్రతివాదాలు లేవాయి.

ఈ ప్రభుత్వం వున్నంత వరకూ పూర్తి సమాచారం అందకపోవచ్చు!



మిస్ యునైటెడ్ కింగ్‌డమ్‌గా ఎన్నికైన షీలా డ్రూమాండ్ 19వ జన్మదినోత్సవ సందర్భంగా లండన్‌లో అందాలరాణులు వేడుక జరుపుకుంటున్న దృశ్యం. ఆమెతోపాటు మిస్ వరల్డ్ పోటీలోపాల్గొంటున్న గ్లోరియా హెర్నాండజ్ (మిస్ మెక్సికో), జమానా అరెస్టియా (మిస్ ఈక్వెడార్), జాకీ పెర్రిన్ (మిస్ కెనడా) లనికూడా చిత్రంలో చూడవచ్చు.

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

విక్రమకేసరి సమాగమం

—— అనువాదం: తిరుమల రామచంద్ర ——



మృగాంకదత్తుడు మిత్రులతోపాటు దక్షిణ దిక్కుకు బయలుదేరాడు. అతనికి దక్షిణ దిక్కు ప్రియురాలు లభిస్తుందనే ఆశను కలిగించింది. మధ్యాహ్నమయింది. చండకిరణుడు ప్రచండుడుగా ఎండ కురిపిస్తున్నాడు.

దారిలో ఒక అడవి కనిపించింది. అది వియోగుల వనితల విరహతాపంతో మరింతగా మండిపోతున్నట్టున్నది. అడవి దున్నపోతులు, వరాహాలు, ఏనుగులు ఎండకు తాళలేక బురదలో దిగుతున్నాయి. అప్పుడే ప్రళయవహ్నులు బయలుదేరి దిక్కులను కాల్చుతున్నట్టు దావాగ్ని సెగలు వ్యాపించాయి. ఆ దావానలం వ్యాపించిన వనం జనార్దన కృతారంభము (జనార్దనుడు ఆరంభించినది— జనులను పీడించడంతో ప్రారంభమయింది), తప్తార్జున సమాకులము (కోపగించిన అర్జునుడు చీకాకు పరచినట్టిది—కాలిపోయిన మద్దిచెట్లతో నిండిపోయినది)— అయిన ఖాండవ వనంలాగ కనిపించింది.

మృగాంకదత్తుడు ఒకచోట విశ్రమించి పైకి చూచాడు. ఒక మనిషిని మరొక వికారమయిన మనిషి మోసుకొని పోతున్నాడు ఆకాశంలో. మృగాంకదత్తుడు మోసుకొని పోబడుతున్న మనిషిని పోల్చుకున్నాడు; మిత్రులతో ఇలా అన్నాడు వెంటనే:—

'మిత్రులారా, అతడు విక్రమకేసరి. ఎవరో అతనిని మోసుకొనిపోతున్నాడు. అతనిని విడిపించడానికి ప్రయత్నం చేద్దాం.'

మృగాంకదత్తుడు ఇలా అని, అతనిని విడిపించడానికి మిత్రులతోపాటు సిద్ధం అయ్యాడో లేదో, ఆ వ్యక్తి ఆకాశంనుంచి దిగివచ్చి, రాజకుమారునికి నమస్కరించాడు; ఆనందం వెల్లివిరుస్తున్న ముఖంవంచి శ్రుతధి మొదలయిన మిత్రులను సంతోషంతో కౌగిలించుకొన్నాడు. తర్వాత, తనకు వాహనంగా వచ్చిన వికృతాకృతితో 'ఓ మహాసత్త్వా, నీవు వెళ్ళు. నేను తలచుకోగానే మళ్ళీ రా.' అని అన్నాడు. ఆ వికారస్వరూపుడు అతనివద్ద సెలవుపుచ్చుకొని క్షణంలో మాయమయిపోయాడు.

మృగాంకదత్తునికి ఇదంతా చూసి చాల విస్మయం కలిగింది. 'ఈ మహా కిరాతాకారుడు నీకు మంత్రి ఎలా అయ్యాడు? ఎక్కడ దొరికాడు?' అని ఆపలేని ఉత్సుకతతో ప్రశ్నించాడు. విక్రమకేసరి ఇలా చెప్పసాగాడు; తన దంత కాంతిచంద్రికలు దిక్కులకు ప్రసరించి ఆహ్లాదం కలిగిస్తుండగా: —

'రాజకుమారా, ఆ రాత్రి మనమంతా నాగేంద్రుని శాపంతో చెల్లా చెదరై పోయాము గదా! నేనుకూడా మూర్ఛతో కుప్పకూలి పడిపోయాను. కొంతసేపటికి తెలివి వచ్చింది. దప్పిక చాల బాధపెడుతున్నందున, ఆ పుష్కరిణి వద్దకు వెళ్ళి చంద్రునిలాగ చల్లగా వున్న నీళ్ళు కడుపార తాగి గట్టుమీద విశ్రమించాను.

'అప్పుడికి ఒక ముసలి బ్రాహ్మణుడు వచ్చాడు. పాము కరిచింది. విష వ్యథకు ఓర్చుకోలేక పుష్కరిణిలో పడి మరణించబోయాడు. నాకు దయ కలిగింది. నాకు సుపర్ణవిద్య (గరుడమంత్రం) వచ్చుగదా! దానితో అతనికి నేను విష బాధ పోగొట్టాను. ఆ ముసలి వాడు కృతజ్ఞతతో 'నాయనా! నీవు దేవుడవి, సత్యసాగరం వంటివాడివి. నాకు బేతాళ విద్య వచ్చు. నేను దానిని ధైర్యం లేనందున సిద్ధింపచేసుకోలేదు. నీవు ధైర్యవంతుడివి. సిద్ధి చేసుకో.' అని అంటూ ఆ విద్యను నాకు ఉపదేశించబోయాడు.

నేనన్నాను - 'మిత్రులందరూ చెల్లా చెదరై పోయాము, ఒంటరివాణ్ణి. నాకు ఈ విద్యతో ఏమిటి ప్రయోజనం — మిత్రుల వారికి వెన్నెలలాగా?— ఇలా అని నా కథ చెప్పాను. అతడు అంతా విని 'ఈ విద్యతో మిత్రసమాగమం కలిగేది ఏమిటి? అంతా చెప్తాను!' అంటూ ఒక కథ చెప్పాడు:

పూర్వం ప్రతిష్ఠానమనే పట్టణం రాజధానిగా త్రివిక్రమసేనుడనే రాజు రాజ్యమేలే వాడు. అతడు ఇంద్రునికి జన్మ భూమి అయిన రత్నాకరం వంటివాడు. సర్వ సంపదలలో శ్రేష్ఠుడు. అతని యశస్సనే తారకాతార హారాలు అలంకరించిన అద్దంతో చంద్రసూర్య కుండలాలు ధరించిన స్వర్గలక్ష్మి తొంగి చూసి మురిసిపోతున్నట్టు అనిపించేది.

[illegible] ఆ సికిదరుని దర్శనానికి దినమూ ఒక శ్రమణుడు వచ్చేవాడు. అతనిని చూస్తుంటే సీతాపహరణానికి మళ్ళీ లంకాధిపతే వచ్చాడా, అనిపించేది. అతని పేరు క్షాంతిశీలుడు. అతడు దినమూ రాజుకు ఒకపండు బహూకరించేవాడు. రాజు దానిని కోశాధ్యక్షుని చేతులలో పెట్టేవాడు.

ఇలా రాజసేవలో ఆ భిక్షువుకు పది సంవత్సరాలు గడిచాయి. ఒకనాడు భిక్షువు ఇచ్చిన పండు పెంపుడు కోతి చేతిలో పడింది. అది దానిని పళ్ళతో కొరికింది. దానినుంచి దివ్యమయిన రత్నం వెలువడింది. దానికాంతికి ఆస్థాన మండపమంతా ధగ ధగ వెలిగిపోయింది.

అప్పుడు రాజు కోశాధిపతిని పిలిపించి ఇక్కడి పండ్లను ఏమి చేశావని అడిగాడు. కోశాధిపతి చాల స్వామిభక్తుడు. 'భిక్షువు ఇచ్చిన పండ్లన్నిటినీ ఒలిచి రత్నాలు భద్రపరిచే వుంచినాను. వాటిని రాజుకు అప్పగించాడు. రాజు త్యాగశీలుడు. అతని స్వామిభక్తికి మెచ్చి, ఆ రత్నాలన్నిటినీ కోశాధిపతికే ఇచ్చివేశాడు.

మరుసటిదినం శ్రమణుడు వచ్చినప్పుడు, రాజు అతనితో ఇలా అన్నాడు: 'క్షాంతిశీలా, నీ సంగతి నాకు విచిత్రంగా వుంది. నీవు నా కిచ్చిన ఒక్కొక్క రత్నమూ నా భూమండలమంత విలువగలది. నీవు ఈ రత్నాలతో ఏమిచేయమంటావు?'

శ్రమణుడు తన కాంక్షసిద్ధి అయ్యేదాకా చెప్పనని రాజుతో మాట తీసుకొన్న తర్వాత ఇలా అన్నాడు: — 'మహారాజా నీలాటివారు మాట తప్పనివారు. పరుల కోసం కష్టాలు సహించేవారు. కోర్కెలకు సముద్రులు. ఇలాటివారిని ఎవరు సేవించేరు? పరార్థంకోసమే జీవిస్తూ, అందరి ఆశలను పూరించగలిగి, దరిద్రులకు మిత్రులయిన నీవంటివారిని ఎవరు యాచించరు?

'ఒక సంగతి అడుగుతున్నాను. ఈ కృష్ణపక్ష చతుర్దశినాడు నేను శ్మశానంలో మంత్రసాధన చేయదలచి వుంది. నాకు రెండవ సాధకుడు లేడు. కనుక నీవు నాకు రెండవ సాధకుడుగా ఉండాలి. నేను ఆ రాత్రి శ్మశానంలో మహా వట వృక్ష మూలంలో నిలబడి ఉంటాను.

మహావీరుడవయిన నీవు కరవాల హస్తుడవై రావాలి.'

రాజు సరేనని మాట యిచ్చాడు. శ్రమణుడు సంతోషించి మంత్రసాధనలో ప్రవేశించడం కోసం సెలవు పుచ్చుకొని వెళ్ళిపోయాడు.

రాత్రి వచ్చింది. రాజు ధగధగ మెరిసే కుండలాలు ధరించి, చేతిలో ఖడ్గం పట్టుకొని, తన కీర్తి చంద్రికలచేత భూమిమీదే చంద్రుడున్నట్టుగా చేస్తూ శ్మశానానికి బయలుదేరాడు. అతడు వెళ్తూంటే, చేతికి తొడుక్కున్న వజ్రాల కంకణాల కాంతి దిక్కులకు వ్యాపించి, వాటికి కొత్త కొత్త రంగులు వంతరించాయి. కిరీట కాంతులు నభోమండలం వ్యాపించింది. దానిని చూడగా, రత్న పర్వతం నడిచిపోతున్నదా అని అనిపించింది. అయిన తమాల వృక్షం చిగురుటాకులు అసంతంగా ధరించాడు. ఒంటికి కాలాగరు లేపం అలదుకొన్నాడు. పల్లని ఉత్తరీయం కప్పుకొన్నాడు. దానిని చూస్తే, గజవర్మధారి అయిన ఈశ్వరుడు తన పేరు సిద్ధమయిన యుద్ధానికి వెళ్తున్నాడా అనిపించింది.

అతడు వెళ్తుండగా మూలల్లో మండుతున్న చితులు, ఆయనతోనే సత్వాకారం ధరించి వెళ్ళిపోతున్నట్టు, ఆయన అలదుకొన్న కస్తూరి చందనం జలకుంజరం అయినట్టు, పీకచే అయిన విలువైన పట్టి వెనక పూరి గొలుసుగా అయినట్టు, శిరస్సుపై ధరించిన పూలమాలల పరిమళానికి మురిసిన తుమ్మెదల దారి అతని యాత్ర కోసం పట్టుబడే మంగళధ్వని నాదాలు పలుకుతున్నట్టు అనిపించింది.

అలాగ వెళ్ళి రాజు భూత ప్రేతాలు కికికిలాడే శ్మశానం చిన్నంకోవంగా చేరాడు. ఆ శ్మశానం సర్వ అపాయాలకు నిలయమై, అమంగళాలకు ఆశ్రయమయినట్టిది. నేలను పూసిన తెల్లని ఎముకలు, రక్తమనే మధువు, కపాలాలనే పాన పాత్రలు—వీటితో కాలుని క్రీడాస్థలంలాగ వుంది. పగలనే చిక

...బృహత్కథామంజరి

ట్లతో నల్లనై, వీరవరుల గర్జనలు నిండి, కాలుతున్న చితుల మంటల మెరపులతో ప్రళయకాల మేఘమే ఆవరించిందా అన్నట్టు వుంది. గద్దలు పీనుగల ప్రేవులు లాగివేస్తున్నాయి. అది చూడగా కాళీదేవి ప్రళయోత్సవంలో ఉన్మత్తుడై, గజచర్మధారి అయిన పతిని తన వైపు లాగుకొనడానికి చేస్తున్న విలాసాలలాగా కనిపించింది. విరిగి నలిగిన ఎముకల గొట్టాలనుంచి గాలులు పారుతూ వుంటే, యోగినీ బృందం సంచరిస్తున్నప్పటి అందెల రవళి ఏమోనని భ్రాంతి కలిగింది. హుంకారాలు దిక్కులు పిక్కటిల్లేట్టుగా ఉన్నాయి. అవి యముడు త్రిజగత్ప్రళయారంభంలో చేసే ఓంకార ధ్వనిలాగ వినిపించాయి. ఎక్కడ చూచినా తలలు, కంకాళాలు, మండుతున్న చితులు — వీటిని చూడగా శ్మశానం ముండమాలా మండితుడు, కంకాళధారి, జ్వలితాంగారనయనుడూ అయిన భైరవుడా అనిపించింది. పీనుగులను పీక్కుతింటూ కొత్త నెత్తురు నింపుకుంటున్న వృకోదరాలు, కర్ణాలకు శల్యాలవంటి శబ్దాలు, దుష్ట శాసనులను వధించడం, భీమరూపులయిన పురుషులు చరించడం —ఇదంతా చూస్తే రెండవ భారతంగా కనిపించింది. జూదంలాగా, ఛలయుతమూ, స్త్రీ చిత్తంలాగా దారుణమూ, అవివేకం లాగా అనేక శంకాభయాలకు ఇల్లు వలె శ్మశానం కనిపించింది. ఖరోత్కాటత్కాదిజనస్థానం (ఖరుడుఅడ్డదిడ్డంగా తిరిగిన జనస్థానం వంటిది, గరుసెక్కిన ఎగుడు దిగుడయిన ప్రాంతం) గాను, ఘోర సర్పనఖావృతం (ఘోరమయిన శూర్పణఖ తిరిగినది, ఘోరమయిన పాములు, గోళ్ళుగల హింస్ర మృగాలు తిరిగేది), మారీచ రుచిరాంతకం (మారీచుని అంతం సంభవించినది అగ్నికాంతులతో అందముయినది) కావడం వల్ల దండకారణ్యంవలెను కనిపించింది. ఒక విధంగా చూస్తే లంకా దహనం లాగా అగుపించింది. ఎందుకంటే, భ్రాత్రాకంపన ధూమ్రాక్ష మేఘనాద విభూషణము (భ్రాతలు మరణించడంవల్ల వణికిపోతూ ఏడవడంవల్ల కళ్ళు ఎర్రబడి, మేఘాలలాగ పెడబొబ్బలు పెటే జనం వుండడంవల్ల, భ్రాత అయిన రావణుడు బెదరించడం వల్ల యుద్ధానికి బయలుదేరిన ధూమ్రాక్షుడు, మేఘనాదుడు మొదలయిన వారున్నది.) జీవద్రావణ విప్లవం (జీవించినవారి ఏడుపులతో అల్లకల్లోలమయినది, జీవించిన రావణునితో అల్లకల్లోలమయినది) గనుక. సర్వ దుఃఖాలకు నిలయము, భూత సంఘాలకు హర్షం కలిగించేది, అనేక లోపాలు ఉన్నది, ప్రేత రాసులతో నిండినది, రాక్షసులతో కిటకిట లాడేది, నక్కలు కూసేది, అమంగళకరమయినది, అంతకుడు తిరుగుతాడేది, విశాలమయినదీ. కడవలవంటి పాలిండ్లతో, పెద్ద శ్రోణీ భారంలో దిగంబరలయిన స్త్రీలు ఒకవైపు నాట్యమాడుతూ భయం కలిగిస్తున్నారు. ఎటు చూచినా గద్దలు, నక్కలు, కాకులు, మత్తులై ఎగుర్లాడే బేతాళులు, పిశాచాలు, శాకినులు, ఢాకినులు, డమరు ధ్వనులు, అట్టహాసాలు, చక్రేశ్వరీ క్రీడలు — పిటుస్థితిలో భయానికే భయం కలిగిస్తూ, మోహానికే మోహం కలిగిస్తూ, అంధకారానికే చిమ్మచీకట్లు కలిగిస్తూ, కృతాంతునికే ఒళ్ళు జలదరింపజేస్తూ, మహా భయంకరమయిన పితృవనం చేరాడు.

(ఇంకా వుంది)

ఆనాటి నుంచి నేటికి — 25 సంవత్సరాలు వతికి ఆ రాజు యాభై యేళ్ళ ముసలి వాడయ్యాడట. ఇప్పటి కాతను 2000రూపాయల బంగారం మాత్రమే చేర్చ గలిగాడట — పాపం!

అనుకున్న దొకటి అయిందొకటి

వ్యాపారంలో వచ్చే నష్టంతో తన ఆస్తి నాశనం అవ్వకూడదని ఒక మహానుభావుడు తన ఆస్తి సంతా తన భార్య పేర పెట్టాడట. కానీ విధి వక్రించి భార్య అతని నుంచి విడాకులు పుచ్చుకుని పోయిందట. ఆయన "ఆ ఆస్తి నాది" అని కోర్టులో చేసిన ఫిర్యాదుకు జడ్జిగారు నవ్వుతూ "మిస్టర్ నా అప్పులతో



మీ ఆస్తికి ప్రమేయంలేదు. అది కేవలం నా భార్యది. నీకు హక్కులేదు అని రాసిచ్చి ఇప్పుడాస్తి నాది అని గోలపెడ్తే ఎలా! కీప్ క్వయట్" అన్నారట. ఆయనకు అటు వ్యాపారం ఇటు ఆస్తి రెండూ పోయాయట — పాపం.

*   *   *

ఇండొనీషియాకి చెందిన ఒక గర్భిణి స్త్రీ తన గర్భంలోవున్న శిశువు అమితశక్తి గలదని, మాట్లాడ గలదని, ప్రార్థన చేయగలదని ఉద్ఘాటించిందట. ఈ సందర్భంలో నిజానిజాలు పరీక్షించడానికి దేవాదాయమంత్రి ఆమెకు కబురు పంపారట. నాబిడ్డ మక్కాలోనే జన్మిస్తానని చెప్తోంది అన్నదటామె. పూర్ణిమిలానే ఓరాణిగారు కొన్ని సంవత్సరాలు కడుపుతో వుండి పిల్లను కనబోయేసరికి రాజాగారికి విసుగుపుట్టి "అహో! నీకు మేమేం అపకారం చేశాం. ఏం చేస్తే నువ్వు జన్మిస్తావు" అని ఆమె గర్భాన్ని ఉద్దేశించి అడిగాడట. అప్పుడా శిశువు గర్భంలోంచే "ఓ రాజా రోజుకి ఒక ఆవును బంగారాన్ని ఒక్కొక్క బ్రాహ్మణుడికి దానం ఇస్తే 18 సంవత్సరాలకు అనంతరం [అంతేనో కాస్త ఎక్కువో] పుట్టెదను" అందట. ఆ రాజు [రాజుగాబట్టి] అప్రకారంగా చేస్తే ఆమె పుట్టినందువల్ల ఆమెకు "గాందిని" అని పేరు పెట్టారట — గర్భంలోంచి శిశువులు మాట్లాడడం అనాదిగా వస్తోంది — యస్సార్!

దివ్యతార

అదిగో అదిగో అల్లదిగో
అమలమైన ఆ ఆకాశమ్మును
అందమైన ఒక దివ్యతార
అలంకరించెను తూరుపు దిక్కున!

పతిత లోకమును ఉద్ధరించుటకు
పరమేశ్వరుడే అవతరించెనని
తారగనుంగొని జ్ఞానులు తలచిరి.
ప్రభు దర్శనమును పొందగ నేగిరి!

పశువుల కొట్టము పొత్తిలి లోపల
ముసి ముసి నవ్వుల ముద్దులొలుకుతూ
వసుధ కంతకును వరమై వెలిగెడు
పసు గనుంగొని మోకరిల్లిరి.

కానుక లొసగిన ముప్పురు జ్ఞానుల
కరుణా దృక్కుల గాంచుచు బాలుడు
కేరింతలతో పలుకరించి తన
కేలు సాపుతూ దీవెన లిచ్చెను.

వరదుని క్రియలకు జ్ఞానులందరును
మురిసి పోయి రెద ముదము మీరగా
ప్రభువునుతించి పరిపరి విధముల
పాటలు పాడుచు పరవశించిరి!

పాపము నశించు పర్వదినమ్ము
శుభములనొసగే మదినమ్ము
సకల జగతికిక సంతసమోయుగు
క్రీస్తు జనించిన క్రిస్మస్ దినము.

— గనిశెట్టి.

టిలో శ్రమ కలుగుతుంది. వృత్తివ్యాపారాల్లో ఆకస్మికంగా చికాకులు కలగవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగంలో మార్పుల నిమిత్తం ప్రయత్నం చేయడానికి యిది సమయంకాదు. అనారోగ్య సూచనలు ఉన్నాయి. ఆందోళన కలుగుతుంది.

మార్చి :

వృత్తివ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఇదివరకు సాధ్యం కావనుకొన్న వ్యవహారాలు కూడా యిప్పుడు నెరవేరగలవు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీకృషి రాణించగలదు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో మిత్రుల సహకారం లభించగలదు.

ఏప్రిల్ :

మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. ఏదో ఒక కారణం వలన తరుచుగా ఆందోళనకు గురికాగలరు. వృత్తివ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మే :

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తంమీద లాభించగలవు. శుభకార్యాల విషయంలో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

జూన్ :

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు రావచ్చును. కొన్ని వ్యవహారాల్లో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా ప్రయోజనం ఉండదు. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. నెలాఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

జూలై :

వృత్తివ్యాపారాల్లో ప్రోత్సాహకరమైన పరిస్థితులు యేర్పడతాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వ్యాపారంలో ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది.

ఆగస్టు :

మీరుయిప్పుడుజరిపే వ్యవహారాలవల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగాఉంటాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సెప్టెంబరు :

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు కార్యరూపాన్ని ధరిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

అక్టోబరు :

గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తిలో మీకు మున్ముందు ఉపయోగించగల వ్యక్తులను కల్సుకొంటారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

నవంబరు :

ప్రతి వ్యవహారంలోను మీకు యేదో ఒక సందేహం కలుగుతుంటుంది. వ్యాపారంలో పోటీదారితో పోటీ పెరుగుతుంది. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. ఇతరులమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. దూరప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. పుణ్యకార్యాలు చేస్తారు.

డిశంబరు :

ఇదివరకు మీకు యేర్పడిన సందేహాలు తొలగిపోతాయి. వృత్తిలోఆదాయం బాగాఉంటుంది.వ్యాపారరీత్యా ప్రయాణం చేసి కార్యసాధన చేయగలరు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. బంధు మిత్రులను కల్సుకొంటారు. భవిష్యత్తులో ఉపయోగించే వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం.

—మహేష్

(పైవారం సింహం, కన్య)

ప్రశ్నోత్తరం

.... కె. రామలక్ష్మి ....

కె. ఆర్. ఆర్, మంగళగిరి

జీవితంలో ప్రేమ తిరస్కరింపబడిన వాని జీవితానికి మరో మార్గం?

ప్రేమించి ప్రేమ పొందినవాడికి ఒకే మార్గం. కాని ప్రేమ తిరస్కరింపబడినవాడి కేం—మహారాజ — బోలెడుదారులుంటాయి. కట్నం కోసం పెళ్ళి చేసుకోవచ్చు. ఉద్యోగం కోసం పెళ్ళి చేసుకోవచ్చు. అందం కోసం పెళ్ళి చేసుకోవచ్చు. ఇల్లరికానికి పోవచ్చు. బోలెడు కండున్న పెట్టె పోయినా పెళ్ళాడవచ్చు. ధైర్యంగా ఉండు తమ్ముడూ, ఏం ఫరవాలేదు!

పి. జె. ఎల్, హైదరాబాదు

అజ్ఞానంలో ఉన్న నేను అన్నయ్యతో అబద్ధం చెప్పాను ... ఇంక జీవితంలో అబద్ధం ఆడకూడదని నిర్ణయించుకున్నాను ...

లాభంలేదు. తొలిత ఆడిన అబద్ధానికి ఫలితం అనుభవించక తప్పదు.

టి. ఆర్, విజయనగరం

చిత్రాలు చూసి కష్టపడుతూంటే మళ్ళీ రోగాలూ ముట్నాలూ ఏమిటి చెప్పండి.

బాగా పోల్చారు — ముట్నాలు కూడా సీజనల్ రోగాలు అనుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవడమే మరి. ఏం చేస్తాం చెప్పండి.

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

అనేక ప్రదేశాలకు బానిసలవుతున్న నేటి యువతరానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల పేరుతో పిచ్చి వ్యామోహానికి ఆకర్షితులవుతున్న యువ స్త్రీ లోకానికి మిగిలే దేమిటి?

ఆవేశం ఉద్రేకం లేకపోతే యువతరం ఎలా అవుతుంది రామారావుగారూ, వాటిని సరైన దారిని పెట్టగలిగిన నాయకత్వం లేకపోవడమే శోచనీయం. ఇక స్త్రీలోకపు పోకడల్లో భిన్నాభిప్రాయాలు మామూలే కదా. కొత్త ఫేషనులనీ, పోకడలనీ చూసి — వీరు అనర్థం చేసుకుంటున్నారేమో కొంచెం ఆలోచించి చూడండి.

ఎస్. ఎస్. ఎమ్, ఖర్గపూరు

మిమ్మల్ని పొగడ్తలతో ముంచేత్తాలని ఉందండీ.

సత్య మూర్తిగారూ! నేను పొగడ్తలకు అతీతమూ కాను, అనర్హమూ కావచ్చును!

ఎస్. జె. ఆర్, విశాఖపట్నం

పెండ్లి అయిన తరువాత భర్త భార్యకు ఎందుకు మానసికంగా లొంగిపోతాడు?

అది సహజమైన పరివర్తనే. మానసికానందం కోసం, సంతృప్తి కోసం పురుషుడు స్త్రీపై ఆధారపడక తప్పదు. అందుకే పెళ్ళి అయేదాకా తల్లిమీదా' తరువాత భార్యమీదా ఆధారపడతాడు అబ్బాయి.

కె. ఎస్. ఆర్, [illegible]

నిజం చెప్పండి పూర్వంలాగా ఇప్పుడు చంద్రునిపై కవితలు అల్లగలరా?

నేను అల్లగలను. కాని మాపిల్లలిప్పుడు చంద్రునిలోని మచ్చను, మునలమ్మ అనడంలేదు. కుందేలూ అనడంలేదు. నీల్ ఆరమ్‌స్ట్రాంగ్ పాదచిహ్నాలంటున్నారు!

కె. జి. డి, భీమవరం

పిల్లలు మొదలు పెద్దవారి వరకూ అందరికీ సినిమా పిచ్చేకదా అలాంటప్పుడు పెద్దలు ఏం చెయ్యాలి?

సినిమాలు సరదాకేగాని పిచ్చిగా చూడ్డం మానుకోవాలి.

ఎన్. ఎన్, విజయనగరం

మీరు పదిపైసల కార్డుమీద పదిహేను ప్రశ్నలకి జవాబు లివ్వడం బాగులేదు.

ఇంకానయం — నూట యాభై లోంచి ఏరాను — ఆ పదిహేనూ!

ఐ. ఎస్. కె. ఆర్, అర్తమూరు

మనిషి అందం ప్రకృతి అందం దేవుని సృష్టికి తార్కాణము కాదా?

ఎందుకు కాదు?

ఎమ్. కె ఆర్, విశాఖపట్నం

నేను సిగరెట్లు అలవాటుకి పూర్తిగా బానిసనైపోయాను ఏం చేయాలి?

నిన్ను లోబరచుకుంటాయన్న భయం ఉండే అలవాట్లని జాగ్రత్తగా పెంచాలి భాయీ, పౌరుషం తెచ్చుకుని మానే ప్రయత్నమో, తగ్గించే ప్రయత్నమో చెయ్యి.

పి హెచ్. ఎస్. ఆర్, హైదరాబాదు

ఒక క్రిస్టియన్ స్నేహితుడు నన్ను వారి బైబిలులో భగవంతుడు ముందు భూమి, సూర్యుడు, చంద్రుడు నీరు చెట్లు ప్రాణులను సృష్టించిన తర్వాత ఆడమ్ ఈవ్‌లను సృష్టించుట ద్వారా సృష్టి ప్రారంభమైనట్లు చెప్పబడినదని మరి హిందూ పురాణంలో ఏరకంగా చెప్పబడింది అని అడిగాడు. దానికి నేను నా స్నేహితులు సమాధానం చెప్పలేక పోయాం. దానికి కారణం క్రిస్టియనులు ప్రతి ఆదివారం చర్చికి వెళ్ళినట్లు మనం మన ఆచారాలను పాటించక పోవడమేనని విచారం కలిగింది...

అనేక పురాణాలలో అనేక రకాలుగా చెప్పబడింది సృష్టి క్రియ. అందుకే హిందూ నమ్మకం సృష్టి స్వయంభూ అని. విశాలంగానే చెప్పవలసింది. మన ఆచార వ్యవహారాలన్నీ ఆదరణ లేకపోయినా తెలుసుకోవడం మంచిదని అందుకే పెద్దలు చెప్తారు బ్రదర్, తెలిసికొని కాదనగల్గడం విజ్ఞత. తెలిసికోకుండా తోసి రాజనడం మూర్ఖత.

ఎమ్. ఆర్. ఆర్, గంగాపురం

అపజయం విజయానికి నాంది అంటారు కదా, మరి విజయం సాధించకుండా జీవితాంతం అపజయం పొందే వారెందరో ఉన్నారు...

అపజయాలకి అంతు మాత్రం ఎవరితరం కాదు. కనీసం మరణంతోనైనా అపజయాన్ని జయిస్తాడు మనిషి. ఇటువంటి నిరాశావాదం ఉండకూడని ధోరణి.

ఎమ్ ఎస్, పుత్తూరు

మా హేమంతం సుమనోజ్ఞ మనోహరంగా ఉంది. మీరేమంటారు?

నేనేమంటాను. .... మరైతే కోకిల వసంతమే వద్దా? అంటాను.

ఎమ్ ఎమ్ ఆర్, ఇచ్ఛాపురం

మనదేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది. దానికి పరిష్కార మార్గం లేదా?

విద్యాలయాలు, మధ్యతరగతి దాంపత్యాలకు సృష్టి చెప్పి 'పని' చేసే కల్పనం ప్రధానంగా భావించి ప్రభుత్వం చేతపట్టిననాడు యీ సమస్య కొంతవరకైనా తగ్గడం ప్రారంభిస్తుంది.

స్టూడెంట్ లైఫ్ ఈజ్ గోల్డెన్ లైఫ్ అన్నారు. మరి చదువుకోనివాడి జీవితం?

అలా ఎందుకూ? కొందరు విద్యార్థులలా శాశ్వతంగా చదువుకుంటూ ఉండిపోకూడదూ?

(గత సంచిక తరువాత)

ఇగ నడుసుకుంట, దుక్నములు సూసుకుంట నవ్వాపూల్ కాడికొచ్చిండు. అడ ఒకసోట జనం గుంపులు గుంపులుగ నిలబడి సూడబట్టిండ్రు. ఎంకన్న ఆ గుంపుమధ్యలకు పొయ్యి సూడ బట్టిండు.

అడ ఒకడు పాములను ఆడిస్తున్నడు. ఎంకిగాడికి గుబులైంది. ఇంతల ఒక ముంగీస పామును కొరికి సంపింది. ఆడు జర ఏదేదో ఒర్లి పాముకు పానం తెప్పించిండు. గిట్లనే అనేకం గిమత్తులు సేసిండు. అన్ని సూసి అంత ఆడికి పైకం గిట్ల కట్టి ఎల్లిపో బట్టిండ్రు. ఆడు ఎంకిగాడి దగ్గరి కొచ్చిండు. ఎంకిగాడు జెబ్లకెల్లి ఐదు పిస్స పైసలు తీసి ఏసిండు. ఆడు కోపమె మనోడి దిక్కు సూసి. 'ఇగ నువ్వు ఒక రుపాయి ఇయ్యాలె. లేకుంటె రాత్రికి పాము నీ యింటికి పంపుత. నన్ను నాగులదేముడు ఇరుస్తడు. ఎరకైందా?' అన్నడు సేత్ల ఉన్నదోలు గట్టిగ కొట్టి.

ఎంకన్నకు ఇగ బుగులు ఎక్కువైంది. ఇగ కండవలకెల్లి రుపాయి ఇచ్చి ఆడికి దండంపెట్టి. ఆడికెల్లి ముందుకు నడువ బట్టిండు. అండ్ల ఒకడు ఆడి ఎనకనే అన్నడు 'ఏం చక్కా దిన్నడని' (అంటె ఎంత మొసపోయిండని అర్థం) అని ఎంకిగాడు అనుకున్నడు. 'పోతె పోయి నయ్ పానం దక్కింది. ఇగనన్న జర సొంచాయించి మెల్గాలె' అనుకున్నడు.

ఇగ ముందుకు నడ్వబట్టిండు. నవ్వాపూల్ ఎంత బాగ కట్టిండు గొప్ప మెంటోడు! దాని మీదికెల్లి రెండంత్రాల బస్సులుకూడ ఉరుకుతున్నయ్. రంగురంగుల సీరలున్న ముడుసులు మంద లకు మందలు పోబట్టిండ్రు. ఆరందర్ని సూసుకుంట తనుగూడ పోబట్టిండు ఎంకిగాడు.

'ఇగో ఓ, గిట్రా.' అని పిలిసిండొకడు.

అడికాడికి పోయిండు ఎంకిగాడు. అడిసుట్టు బొమ్మలు తగిలించి ఉన్నయి. ముంగల సిన్న సిన్న సీసలు మందులు



అనేకం ఉన్నయి. బొమ్మల్ల ఉన్న ముడుసులు బాగ బలిసి ఉన్నరు. ఆరి కండలు సూస్తనే దడవాతె. ఆరందరు వస్తాదులు లాగ ఉన్నరు సూడనీకి. మధ్యల ఉన్న ముడిసి ఎంకిని పిలిసి సెప్పబట్టిండు. 'ఇగో జమ్మన్ కమాల్, సూడుండ్రి ఈ బొమ్మల్ల కండలు పెట్టిన పెద్దమడిసి ఇట్లున్నడంటె ఈ సీసలమందు రోజు పొద్మకి తెనెల కలిపి నాకిండు. అందుకే గిట్లున్నడు, నువ్వుకూడ తినిసూడ నెలరోజుల్ల నువ్విట్ల కాకుంటె పైకం వాపస్.' అనబట్టిండు.

ఎంకిగాడు అడి ఏపే సూసిండు.

'జా' సేత్లున్న సీసల ఏదో పొడి ఉన్నది. అది దింటె నిజంగానే కండలు ఒస్తయొ?' అడట్ల సొంచాయించంగ ఒకాయిన అడికాడికొచ్చిండు.

'ఇగో నువ్వంత బక్కగున్నవ్ ఒక సీసా కొనుక్కోరాదు? నేనుగూడ మందు కొనుక్కొని దిన్న. ఎట్లున్నో సూడు.' అన్నడాడు. అడి ఏపు సూసిండు ఎంకిగాడు. ఆడు బాగ బలిసి వొడ్డుగున్నడు. అడి మీసాలు సూస్తనే ఒణుకు పుడ్తది.

'ఖాలీ నెలదినాలు దిన్న! జా!!' అన్నడాడు.

ఇగ మనోడు సొంచాయించిండు.

'అవ్! ఆడు సెప్పినదాన్ల అబద్ధము లేదు.' అనుకున్నడు.

'ఏమ్మో సొంచాయిస్తున్నవ్, ఒకటి కాని నువ్వే నూసుకొ ఒక సాదాసీసాకు నాలుగురుపాలు. డీలక్స్ స్పెషలైతె పదిరుపాలు!' అన్నడాడు.

'ఏందీ పది రుపాలదేంది?' అడిగిండు మనోడికి సమజ్గాక.

'డీలక్స్ స్పెషల్ మందు, పది రుపాలు. అది దింటె పదిదినాల్లనే బలస్తవ్. సాదా సీస దింటె నెలరోజులు

పెట్టుద్ది!' అన్నడాడు.

'గట్లనా !' అన్నడు ఎంకిగాడు.

'అవ్ !' అన్నడాడు.

'ఇగో ఐతె రెండోరకం 'ఓల్లక్కి పైసలు' గదే పదిరుపాల దియ్యి.' అన్నడు ఎంకన్న పదిరుపాల నోటు కండవ మడత్తలకెల్లి తీసి ఇచ్చు. ఆడు సీసా ఇచ్చి పదిరుపాలు దీస్కున్నడు.

ఎంకిగాడు సీసను సూసి మీసం దువ్వుకున్నడు. 'ఛా' తనుగూడ బలిసి అబ్బ భలెగౌతడు. నాగి ముక్కున ఏలేసుక్కోవాలె. 'అనుకుంట ముందుకు నడవబట్టిండు. జర్రంత దూరం పొయ్యి ఎవ్వరు సూడకుండ సీస మూత దెరిచి జర్రంత మందుపొడి నాలుకమీద ఏస్కున్నడు. అబ్బ !! వుల్లగుంది. తన సెయ్యి సూస్కున్నడు. ఆడి మనసుల జోషొచ్చింది. 'హు ?' అనుకుంట సీసా కండవలో ముడికట్టి ముందుకు నడవబట్టిండు.

గట్ల సోంచాయిస్త రోడ్డు నడిపికి రాంగనె 'బయ్‌ccc!!!' అని పెద్ద రెండంత్రాల బస్సుమీదిదాక ఒచ్చి ఆగింది. ఒక పోలీసోడొచ్చి ఎంకిగాడ్ని దూరంగ గుంజుకొని పొయిండు.

'ఏంర్రా పల్లెటూరోడా. చస్తవు బస్సుకిందపడి? పద పోలీస్ స్టేషన్‌కి, అమీన్‌సాబ్‌కి సెప్పి నీపని ఎల్లబెడ్త!' అని పోలీసోడు గుంజబట్టిండు,

'నన్ను గుంజాతవ్ ఎందుకయ్యా? నన్నేడికి రమ్మంటవ్?' అని ఒర్ల బట్టిండు.

ఇంతల రామిగాడు రిచ్చబండి ఏస్కొని ఆళ్ల కాడికొచ్చిండు.

'రామీ గీయన నన్ను గుంజబట్టిండు సుద్రో !' అన్నడు పెద్దంగ.

'ఏమైంది దొరా ?' అడిగిండు రామి పోలీసొయిన్ని.

పోలీసోడు జరిగింది రామికి ఎరుక పర్సిండు.

'గట్లగా, ఆడు మా ఓడే, పల్లెటూరోడు. మీకు 'బక్షీష్' ఇప్పిస్త ఆడ్ని ఒదలండి' అన్నడు రామి.

'నిన్ను సూసి వదుల్తున్న' అని ఎంకి సెయ్యి ఒదిలిండు పోలీసొయిన.

'ఎంకన్నా ఆయినకు ఒక రుపాయి ఇయ్యి' అన్నడు రామి.

'ఎందుకియ్యాలె?' అడిగిండు ఎంకి గాడు కోపమై.

'అదికాదురా నువ్వు ఈనకు రుపాయి ఇయ్యకుంటె నిన్ను అమీన్—సాబ్ దగ్గరికి దీస్కొని పొయ్యి బాగా దెబ్బలు కొట్టిస్తడు.'

'ఈడెవడు నన్ను కొట్టించనీకి?'

'ఇగో దేశం మీద గిట్లనే ఉంటరు. ఆయనకు కొపం ఒస్తది. జల్ది పైకం కట్టు.' అని జల్ది సెయ్యబట్టిండు రామిగాడు.

ఇగ ఇయన్ని ఇనెటాల్కి మనోడికి బుగుల్ పట్టుకున్నది. ఇగ ఎంటనే ఆడికి రుపాయి కట్టిండు. .

'పోన్లె పైకం పోతె పొయిందిగాని రిచ్చలెక్కుకో గుడిసెకు ఎల్దాం' అన్నడు రామిగాడు.

ఎంకిగాడు రిచ్చ ఎక్కంగనే రామిగాడు రిచ్చను శాలిబండ సాయిగ నడప షురు జేసిండు. 'ఇగో ఎంకన్నా పోలిసోళ్ల సూపినావ్? ఆరు గొప్పోరు. ఆర్ని ఏమన్న అంటె తీస్కపొయ్యి సితకబాదు తరు. జర్ర సంబాల్లయించుకొని మసలాలె' అని పోలీసోళ్ల గూర్చి రాస్తపొంటి సెప్పుకుంట పోయిండు రామిగాడు.

అన్ని ఇనుకుంట ఎంకిగాడు నోరెల్ల బెట్టిండు.

* * *

గుడిసెకు జేరి లెక్క సూసుకుంటె యిరువైరుపాల పైనే ఒదిలినై. ఇగ ఆ మాటనే రామిగాడికి ఎరుక పర్సిండు.

అది ఇని రామిగాడు, 'ఎంకన్నా నువ్వొక్కడివే పోతె గిట్ల శాన పైకం పోగొట్టుకుంటవ్. అన్ని రకాల దందాలు సూడలంటె ఝుమ్మేరాత్ బజార్‌కి పోవాలె. రేపు జేప్తరం గదా? ఆడైతె రకరకాల సామాన్‌లను అమ్మతరు, ఆడ సూడచ్చు రేపు తొల్కపోతగాని నువ్వేమొ గిట్ల జల్దివడి ఊకెనే పైకం పోగొట్టుకోకు.' అన్నడు.

బువ్వలైనాంక ఎంకిగాడు ఒకొక్కటే ఎరకబర్స బట్టిండు.

'రామీ పదిరుపాలు పెట్టి ఇచ్చు రుపాల తిక్కటుల్ల కొన్న'

'గవ్వేంద్రా ఎంకన్నా?'

'బరబాదీ బత్తిరేత్రిలంట ఏదో!'

'ఓర్నీ బారాబత్తి రైపిలా! అది మన కేడ ఒస్తది? ఒక్కటి కొనక పదెందుకు కొన్నవ్?' అడిగిండాడు.

'ఆడు కొనమన్నడ్రా! తప్పకుండ ఒస్తదన్నడు.'

'ఆడి మొగం' అని రామిగాడు అనం గనే ఎంకిగాడి పానం కిందికి మీదికైంది.

'గది పోనిగాని బలమొచ్చే మందు కొన్న' అని సీసల మందు గురించి ఎరక బర్సిండు.

'గిది కూడ మొసమె. లేకుంటె ఏందన్నా? రేజుకు రెండుసేర్ల ఉడికిన బియ్యం నమిలితె బలం సరిగ్గ రాదు. గీ పొడి దింటె వారంలో కండ లొస్తయ్?' అని జరిగిన మోసం ఎరక బర్సిండు.

ఎంకిగాడి గుడ్లల్ల కెల్లి నీళ్లొచ్చినై.

'పోన్లె ఇగ పోని గాని రేపు ఝుమ్మే రాత్ బజార్ పోదాంలే. ఆడ నువ్వు దంద సేస్కోనీకి ఏదైనా దొరుకుద్దేమొ సూద్దాం' అన్నడు.

ఇగ రాత్రి పొద్దుపొయ్యెటాల్కి ఇద్దరు నిద్రబోయింద్రు

* * *

తెల్లారంగనె లేసి మొహం గిట్ల కడుక్కొని 'చాయ్'తాగి ఝుమ్మేరాత్ బజార్‌కి బైలెల్లింద్రు.

ఇక దాని మత్లబేందో ఎంకిగాడికి దార్ల ఎరకబర్స బట్టిండు రామిగాడు.

'ఇగో ఈడ ప్రతి గురారం, గదే జేప్తరం పొద్దున్న ఐదుగంటల కెల్లి మద్యాన్నం పన్నెండు గొట్టేదాక సంత జరుగుద్ది. ఈడ సామానులు అనేకంగ అమ్మతరు. చిన్నసూది కాడికెల్లి పెద్ద పెద్ద రిచ్చబండ్లదాక అమ్మతరు. అన్ని తక్కు ధర్లకె దొరుకుతై. అనేకంగ జనం ఒచ్చి సామాన్‌లు కొంటరు. ఇగెందుకు నువ్వే సూస్తవ్ గద?' అని రిచ్చను నడప బట్టిండు.


ఝుమ్మేరాత్ బజార్ చేరెటాల్కి జనం బాగ జమ ఐంద్రు. ఇక రిచ్చ

'ప్రేమిక'
చీరలు

'విలాసప్రియ'
చీరలు



'బుద్ధి జీవిక'
చీరలు



మగవానిని
ఆకర్షించుటకు ఎన్నో
రకముల చీరలు కావాలి:
మీకు సరిపోయినది
ఎంచుకోండి!

ప్రియుని మనసును ఆహ్లాదపరచుటకు మనోహర రంగులలో, అతిశయమైన డిజైనులలో నున్న బొంబే డైయింగ్ చీరలు ధరించండి. మీకు మనసైన చీరలతో సరిపడు చోళీలకు 60 ఛాయలలో రొమాంటిక్ రూబియా బట్టలు, 10 ఛాయలలో 'టెరీన్'/కాటన్ బట్టలు ఉన్నాయి. పెటికోట్లకు 120 ఛాయలలో పాప్లిన్లు, సటీన్లు దొరుకుతాయి. బొంబే డైయింగ్ చీరలలో గెలుపు మీదే!

బొంబే
డైయింగ్

BD. 8852

ఎంకిగాడి దందాలు

బండిని 'ఫాజల్' (స్టాండ్)ల పెట్టి జనంని తోస్కుంట దుకానులు సూసుకుంట నడవబట్టిండ్రు. అబ్బ ఎన్ని రకాల బట్టలు! ఎంకిగాడు తంగై సూడబట్టిండు. ఎన్ని మందల జనం వొచ్చిండ్రు? 'ఉబ్బ' అనుకున్నడు. జర దూరంల సైకిల్‌బండ్లు, రిచ్చబండ్లు 'హరాజ్' సెయ్యబట్టిండ్రు. గది సూడంగనే ఎంకిగాడికి సెల్ల హరాజ్‌ల ఒక కొన్న గడారంయాద్ ఒచ్చింది. ఇక అన్ని సూసుకుంట నడవబట్టిండ్రు. ఎన్నిరకాలు, పదాలు పాడే రేడియోలు రామిగాడు సెప్పిండు గామఫోనులంట. ఇంక పెన్నలు, గడారాలు, మంచాలు అబ్బ ఎన్ని రకాల దందాలు?! ఏం ఉన్నయ్ ఈడ?' అనుకున్నడు ఎంకిగాడు.

'రామి ఈడ నచ్చెం కొనమంటవ్?' అడిగిండు మనోడు.

'నీకాడ ఎంతుంది పైకం?'

'రొండొందల యాభై రూపాలున్నయి అనుకోరదు?' అన్నడు ఎంకిగాడు.

'గట్లైతె ఒక్క రిచ్చబండి కొనరదు? పట్నంల నడిపితె దినానికి ఐదు రుపాలు కట్టుబొతైనై, ఏమంటవ్? గిదే మంచిదంటా' అన్నడు రామిగాడు.

ఎంకిగాడు బాగ సొంచాయించిండు 'అవ్, రామిగాడి ఎంబడి తిరిగితె సవారి కట్టి పైకం సంపాదించొచ్చు దినానికి ఐదు రుపాలంటె నెలకు శానరుపాలొస్తయి' అనుకున్నడు.

'సరె ఇక పద రామి రిచ్చబండి కొందాము' అనుకుంట అడ్కి రిచ్చబండ్లు అమ్మేసోటుకు తొస్కోపోయిండు.

'రొండొందల పది రుపాల్' అన్నడు హరాజు ఆయన.

రామిగాడు 'రొండొందల పదేను' అన్నడు.

ఇగ పాటను ఎవ్వరు పెంచకపొయ్యేటాల్కి రొండొందల పదేనిటికి ఎంకన్నకా రిచ్చబండిని అమ్మిండా హరాజు ఆయన. పైకంకట్టి రిచ్చబండితో ఇద్దరు బైటికెల్లిండ్రు.

పక్కన ఉన్న మైదానంలకి రిచ్చను ఎంకన్నను తొల్కోని పోయిండు రామిగాడు. ఆడ ముంగల సీటుమీద ఎంకన్నను కూకోబెట్టి హాండిల్ పట్టించి కాళ్ళు పెడల్‌మీద పెట్టించి తొక్కమన్నడు. ఆడుగట్లనే సేసిండు కాని రిచ్చనడవటం ముష్కిలైంది. అసక నాలుగు గంటలు 'తక్లీఫ్' ఐతె రిచ్చ నడపటం నేర్చుకున్నడు ఎంకిగాడు. రిచ్చ నడపటం నేర్చుకున్నాంక రామిగాడి ఎనకనే రిచ్చని తొక్కుకుంట శాలిబండ జేరిండు ఎంకిగాడు.

నాగి రిచ్చనుసూసి మురిసిపోయింది. ఎంకిగాడు రిచ్చ ఎక్కి తొక్క షురూజేసెటాల్కి నాగి ఖుషీతో సప్పట్లుకొట్టింది 'ఆడుకాబట్టి రిచ్చను తొక్కిండు!' అని మురిసిపోయింది.

ఎంకిగాడు నాగిని రిచ్చల కూకుండబెట్టుకొని శాలిబండల గల్లీలన్నీ తిప్పుకొని తెచ్చిండు. నాగి సూరత్తా ఇద్దరు ఎంకిగాడికి దిష్టి తీసేసిండ్రు 'ఒరే ఎంకి నాగక్కని రిచ్చ కూకుండబెట్టుకొని రిచ్చతొక్కితే అచ్చం సినిమలహీరో హీరోయిన్ని ఎక్కని తొక్కినట్టుండిరా' అని రామిగాడు ఖుషీతో ఈలేసిండు. ఇక అందరు అన్ని పొగడబట్టిరి.

'ఎంకీ రిచ్చ తొక్కేదందాను సేపట్టి నవ్ సుష్వమరి ఎట్ల సేస్తవో? బాగ శాన పైకంతెచ్చి నాగమ్మను ఎట్ల సాద్‌తవో సూడాలె' అంది సూరత్త.

ఇగ ఆరాత్రి ఆరింట్ల కోడిని కోసి కూర తిన్నారు. ఎంకన్న అన్నాడు 'అత్తా నీ సేతి కోడికూర రుచియసుగ ఉంది. ఇగ ఇట్లనే ఉండాలె నారిచ్చదందా!' అన్నడాడు.


ఆడా ఖుషీల రాత్రి సరిగ్గ నిద్ర కూడ పోలేదు.

* * *

తెల్లారంగనే బువ్వతైనాంక ఎంకిగాడు రామిగాడు రిచ్చతేసుకొని బైలెల్లిండ్లు. ఇక చార్‌మినార్‌కాడి కొచ్చినాంక ఎంకిగాణ్ని రామిగాడు ప్రక్కకెల్లి ఎట్లతిప్పోని పొవ్వాలో ఎరక పర్చిండు. నవ్వపూల్ కాడికి రిచ్చలు రాంగనే రామిగాడు నెప్పబట్టిండు.

'ఎనక చార్‌మినార్ పోయిందిగదా, ఇంక జర ముంగల చార్‌కమాన్ సూసినవ్‌గద, తరవాత పత్తర్‌గట్టి, మదీనా. ఇగో ఆ ఎనకనున్న పెద్దభవంతి. ఇగ మదీనా ముంగలదేమొ సెత్తాబజార్, ఇంకముందు మిరాలంమండి' అని అన్ని ఎరక జెయ్యబట్టిండు.

'ఇగో ఎంకన్నా గిట్ల ఎడమసాయిగపోతే హైకోర్టు, జూ, సిటికాలేజి గివ్వి ఒస్తయి, గిట్లకుడి సాయిసైతె చాదర్‌ఘాట్‌పూల్, మలక్‌పేట్, ఉప్పల్



ముందుకింక పిసాబోతె కోఠి, సుల్తాన్ బజార్, గటుపోతయ్. ఇగ ఇట్లనే సీద పోతె పవ్వపూలు గోషామహెల్, పీల్‌ఖానా మొజంజాహి మార్కెట్టుకు పోతయ్...'

గిట్ల మద్యాన్నందాక ఎంకిగాడికన్ని సూపుకొని తెచ్చిండు రామిగాడు. ఎంకిగాడు అన్ని సూసుకున్నాడు ఎట్లెట్ల పావ్వాలో అన్ని తెలుకున్నాడు. ఇగ సాయింత్రం రామిగాడు ఎంకిగాడు పవ్వపూల్ కాడ కుసోనిఉంటె ఒక ముసుగుమడిసి ఎంకి గాడ్ని పిలిసింది. ఆ మడిసి నెత్తిమీదకెల్లి కాళ్లదాక నల్లగ ముసుగున్నది. కళ్ల దగ్గరమాత్రం బొక్కలున్నాయ్.

'చెల్‌తే!' అడిగిందా మడిసి.

'ఒహో! ఏం తేవాలయ్యో? తే అంటె ఏం తెస్తరు?' అన్నడు ఎంకిగాడు కోపమై.

పక్కనున్న రామిగాడన్నడు 'అది కదురా ఎంకన్నా ఆ ఆడమడిసి ఉర్దూల అడుగుతున్నది. చెల్‌తే అంటె ఒస్తవా? అని అర్థం' అంటు ఎరక బర్చిండు.

'గట్లనా' అనుకొన్నాడు ఎంకి. 'యాడికిపోవాలె?' అడిగిండాడు.

'గోషా మహెల్‌పాస్ గుడికీపాస్' అన్నదామె.

ఎంకన్నకు రామిగాడు పతా బాగా ఎరక పర్చిండు.

'పసా ఏమిస్తవ్?' అడిగిండు.

'క్యాలేతె'

'అంటె?' అడిగిండు ఎంకిగాడు.

'ఏమ్ తీసుకుంటవ్ అని అర్థం' ఎరకబర్చిండు రామిగాడు.

'ఎంత అడగమంటవ్?' అడిగిండు ఎంకిగాడు.

'దస్సోనా అడుగు' అన్నాడు రామిగాడు.

'అంటె?'

'పది అణాలు.'

'గట్లనా! సరె ఐతె, ఇగో వోముసుగు మడిసి దస్సోనా ఇయ్యి' అన్నాడు ఎంకి.

'నై, అఠానా దేవుంగి.'

'హాహోం! అఠానా! అది దేవుడి పేరు సెప్పి మరద్దు' అన్నాడాడు కోపంగా.

రామిగాడు సమ్జాయించిండు 'అది కదురా అఠానా దేవుంగి అంటె అఠానా ఇస్తను అని అర్థం' అన్నాడు.

ఎంకిగాడు దందాలు

'పోమ్మంటావా? అడిగిండు ఎంకిగాడు.

'పో' అన్నాడు రామి.

ఇగ 'సరె' అని ఆమెను కూకుండబెట్టుకుని రిచ్చసి తోల్కోని పోయిండు ఎంకిగాడు.

రామిగాడికి ఇంకొక సవారి దొరికె టాల్కి ఆడు ఇంకొక దిక్కుకుపోయిండు.

* * *

రాత్రి సుడిసెకు రాంగనె అడిగిండు రామిగాడు. 'ఎంకన్నా ఎంత గిట్టుబాటైందే?' అని.

'అఠాని ఒచ్చింద్రా?' అన్నాడాడు.

'ఇంక వేరే సవార్లు దొరకలేదా?'

'గదుగాని ఆముసుగు మడిసి ఎవ్వర్రా?' అడిగిండు ఎంకిగాడు.

'ఆమె అడది. తురకమనిసి. ఆరి మతంల తురుకోల్లందరు ముసుగులు ఏసుకుంటారు. దాన్ని 'బుర్ఖా' అంటరు. ఆరి మతంల అది ముక్యం' అన్నాడాడు.

'గట్లనా?!' అని పొరెల్లబెట్టిండు ఎంకిగాడు.

'ఎంకన్నా రిచ్చోల్లు ఎట్లుండాలో ఎరుకా?' అని అంత తెలియ సెప్పిండు రామిగాడు.

ఎంకిగాడంత విని 'సరె'నన్నడు

తెల్లారి లేసంగానె ఉసారుగ ఎంకిగాడు ఒక్కడే బైలెల్లిండు సవారి కట్టనీకి.

'ఏమ్ రిక్షా చల్తే?' పిలిసిండొక పెద్ద మడిసి.

'ఏడికి బోవాలె?' అడిగిండు ఎంకన్న.

'ఉమెన్స్ కాలేజి.'

'గదేడుంది' ఎంకన్న వెర్రి మొగ మేసిండు.

'కోఠీమియా!'

'హో. కోఠికా ఒస్త' అన్నడాడు.

'క్యాలేలె?' అడిగిండాయన.

'రుపాయ్' అన్నడు ఎంకిగాడు.

ఆ మడిసి ఇగ ఏమనకుండ రిచ్చ బండి ఎక్కిండు. ఇక ఎంకిగాడు రిచ్చ బండిని సవుసుఘరూ జేసిండు

అర్దదూరం పోంగనె ఏమైందో ఏమోగాని రిచ్చబండి జోర్ తగ్గి ఆగి పోయింది. ఎన్నిసార్లు పైడిల్ కొట్టినా రిచ్చ ముందుకే కదలలేదు. 'అరె!' ఎంకిగాడు సోంచాయించబట్టిండు.

'చేన్ గయా,' అన్నాడు లోలోపల కూకున్నాయన.

'అంటె? అడిగిండు ఎంకన్న సీటు మీదికెల్లి కిందికి దిగి.

'ఆయన గొలుసును చూపి వశ్శున్నన్ని చెక్రంమీద ఎయ్యమన్నాడు. ఆయన సెప్పినట్లు సేసి రిచ్చనెక్కి తొక్కిండు. రిచ్చ నడవబట్టింది. 'అరె!' ఎంకన్న ఖుషైండు.

ఇగ ఖుషిల రిచ్చని జోరుగ నడవబట్టిండు. ఇగ కోఠిదగ్గరవుతున్న కొద్ది ఎంకిగాడు రిచ్చ జోరును ఎక్కువ సేసిండు. ఇగ బ్రేకుమీద సేతువెయ్యలేదు. ఇరతల మధ్యల పోలీసాయన ఎర్ర దీపం ఏసిండు రిచ్చను ఆపమని. ఎంకన్న బ్రేకున్ని గట్టిగ దబాయించిండు. రిచ్చ ఆగకుండా ఉరకబట్టింది. పోలీసోడు పెద్దంగా ఈలేయ్యబట్టిండు.

ఎంకిగాడి సేతిల్ల హాండిల్ పట్టు ఒచ్చింది. ఉమెన్స్ కాలేజిగేట్లకు ఉరకబట్టింది రిచ్చబండి గూర్కోడు ఎంబడి బడబట్టిండు. ఆడి ఎనక పోలీసోడు ఉరకబట్టిండు. రిచ్చలో ఉన్నాడు పెద్దంగ అరవబట్టిండు. దార్ల ఉన్న అడోరంత పెద్దంగ ఒర్సుకుంట పక్క కురకబట్టిండ్రు.

రిచ్చ ఒకామెను తోసి చెట్ల మధ్యలకెల్లి దూరి గోడకెల్లి గుద్దుకున్నది. ఎంకిగాడు ఎగిరి దూరంగా పడ్డాడు. రిచ్చల ఉన్న పెద్ద మడిసి ఎగిరి పక్క మున్న సిటి బొట్లపడ్డాడు టాప్ పోయి ఉరికొచ్చిన పోలీసాయనమీదపడ్డది. రిచ్చ ముంగటి సక్రం ఒంగిపోయింది.

అడోళ్ళంత మందలకు మందలు ఉరికొచ్చి సూడబట్టిండ్రు. ఎంకిగాడు హోష్ లేకుండా పడిపోయిండు. పోలీసోడు, గూర్కోడు ఇగ ఒళ్ళు అప్ప సూడకుండా కొట్లు షురూ జేసిండ్రు. అడు ఉలుక లేదు పలుకలేదు. దెబ్బలు తగిలిన సోట్లకెల్లి రక్తం రాబట్టింది. ఆడి హాలత్ సూసి ఆడోరు పోలీసోళ్ళ బాగా తిట్టిండ్రు. ఇగ అడుమాత్రం ఏంసేస్తడు రిచ్చ

బ్రేకులు పాడై పోతే ?!

* * *

కళ్ళు తెరిచేటాలికి ఎంకిగాడి పక్కన పోలీసోడు, రామిగాడు, నాగి నిలబడి ఉన్నరు. నాగి ఏడవబట్టింది. ఎంకిగాడు అందరి సాయిగా సూసిండు.

'రామి' అన్నడు ఎంకన్న.

'ఏందన్నా?' అన్నడు రామిగాడు ఏడ్పును ఆపుకుంట.

'రిచ్చబండి......అన్నడాడు.

'బాగనే ఉన్నదిలే' అన్నడు రామిగాడు.

'మావా!' అని నాగి పెద్దంగ ఏడ్వ మరూజేసింది.

'ఇగో వో అమ్మా నువ్వట్ల ఏడుస్తె అయిన గుండె పగుల్తడు' అన్నడు డాక్టరాయిన.

ఇగ రామిగాడు నాగిని బైటికి తోలిండు.

ఎంకన్న మెల్లంగ కళ్ళు మూసుకున్నడు.

* * *

ఎంకిగాడు రిచ్చలకెల్లి గుడిసెలకి పొయ్యేటాలికి నాగి ఆడ్ని గట్టిగా వాటేసుకొని ఏడవబట్టింది.

'మావా, గీడ దందా ఒద్దు ఏమొద్దు, రిచ్చగూడా ఒద్దు. పాలెం ఎల్లిపోదాం. బతికుంటె సాలు. గివ్వేమి ఒద్దు' అన బట్టింది.

ఇగ ఎంకిగాడి కళ్ళల కూడ నీళ్ళొచ్చినై.

'ఎంకన్నా రిచ్చబండి ముంగలపయ్యా ఒంగిపోయింది. టాప్ ఎగిరిపోయింది. ముప్పై రుపాల పనుంది' అన్నడు రామిగాడు.

ఎంకిగాడు గుండెల్ల రాయిపడ్డది. జర సేపు సోంచాయించి, 'రామిగా రిచ్చను బాగుసేయించి అమ్ము, పైకం ఒచ్చిందేదో ఇయ్యి. ఇగ ఈడ ఉండకుండ పాలెం పొయ్యి ఆడనే బతుకుతాం—అలవాటు పడినోడికేగాని నాలాంటోడు ఈడ బతకలేడు' అని అన్నడు గాని ఆడి గుండెల్లో ఏడుపు ఆగలేదు. అందుకే పాపం! ఆడు ఏడవబట్టిండు. ఆడు ఏడుస్తుంటె నాగి ఏడ్వబట్టింది, దాన్ని సూసి సూరత్త ఏడ్వషురూ జేసింది. ఇగ ఆమె ఏడ్వబట్టేటాల్కి రామిగాడి కొచ్చింది ఏడ్పు.

ఇగ అందరు ఏడ్వబట్టిండ్రు పాపం!



తేలు, కొండికి ప్రసిద్ధి. దీని కాటు సాధారణంగా ప్రమాదం తీసికొని రాకపోయినా, విపరీతమైన బాధ పెడుతుంది. అలా అని అజాగ్రత్తగా ఉండకూడదు. ప్రపంచంలో కొన్ని జాతుల తేళ్ళ కాటు మనిషి మరణానికి కారణం అవుతాయి. అమెరికాలోని ఒక చిన్నతేలు ఇలాటిదే. అదే విధంగా కడప, కర్నూలు ప్రాంతాల్లోని కొన్ని తేళ్ళ కాటు మనిషి మరణానికి కారణమవుతున్నదని డాక్టర్లు అంటున్నారు.

తన అడ్డంగా వచ్చిన ఏ జీవినయినా ఇది కాటు వేస్తుంది. (ఆమాటకొస్తే ప్రాణంలేని వాటిని కూడా—బిందెలు గిన్నెలు వగైరా) సాధారణంగా రాత్రులందు సంచరిస్తూ చిమ్మెటలు, సాలెపురుగులు, బొద్దింకలు మొదలైన వాటిని తింటుంది. తన బలమైన ముందు జత 'కాళ్ళ'తో పట్టి, బల్బులా ఉండే కొండితోనే కాటు వేసి, జీవి రసాన్ని పూర్తిగా పీల్చివేస్తుంది.

మగ ఆడ తేళ్ళు కలుసుకొన్నాక, సాధారణంగా ఆడ తేలు మగదాన్ని చంపివేస్తుంది. కలుసుకోబోయే ముందు మాత్రం రెండు కాసేపు నృత్యం చేస్తాయి. తన విషం తన మీదనే పని చేయదు. అయితే ఇతర తేళ్ళ మీద పని చేస్తుందేమో. రెండు తేళ్ళు కలుసుకుంటే ఒకటి రెండో దాన్ని చంపి వేస్తుంది.

కోడి, నెమలి తేలుని చంపి తిని వేస్తాయి. ఒకే పోటులో కొండిని వేరు చేసి, తేలుని భక్షిస్తాయి.

'ఒంటిపూస' తేళ్ళు అని మనం అంటూంటాం. అది కట్టు కథే. పూసలు అని మనంఅనేవి తేలుకు అయిదు ఉంటాయి. వాటి చివర కొండిమలో పూస ఉంటుంది. ఇంతకన్నా తక్కువ ఉండడం అసంభవం — తెగి ఉంటే తప్ప. అప్పుడు కొండి ఉండదు కదా?

తేలు గుడ్లు పెట్టదు. పిల్లలు పెడుతుంది. అదికూడా మామూలు పద్ధతిలోనే కాని, తల్లి వీపు చీరి కాదు. పిల్లలు మొదట్లో తల్లి వీపు మీద స్వారి చేస్తాయి. దీనివల్ల మనకు ఆ భావం కలగవచ్చు. కాని పిల్లలు పుట్టాక కూడా తల్లి చక్కగా బతికి ఉంటుంది. అది మన దురదృష్టకరం కదా!

—జమ్మి కోనేటిరావు



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి సాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. ఆమెని కోడలిగా చేసుకోవాలని రాజ్యలక్ష్మమ్మ కోరిక. గ్రహించిన మాధవి తన సమ్మతి తెలియపరుస్తూ అక్కగారికి రాసింది. సారథి వెంటనే బయలుదేరి అక్కడికి వచ్చాడు. సారథికి అరుణతో పెళ్ళవుతుంది. అరుణ స్వభావం మంచిది కాక పోవడం వల్ల భార్యాభర్తలిద్దరి మధ్యా సయోధ్య వుండేదికాదు. అనుకోకుండా అనురాధ మాధవిని చూడ్డానికి వచ్చింది.

7

తెల్లవారుఝామున అనూరాధ నిద్రపోతున్నా — మాధవి లేచి పనులు చూసుకోసాగింది. అప్పటికింకా అనాటి ముచ్చట్లు చెప్పుకుని అలసి నిద్రలోకి జారిపోయిందా స్నేహమయి. మాధవికి ఎంతగా ప్రయత్నించినా నిదురే రాలేదు. అందుకే లేచి వచ్చింది.

వాకిట్లో ముగ్గు పెడుతూ శ్రీకాంత్ స్వరం విని తలెత్తిందామె.

'ప్రకృతి అందాలను మీ రొక్కరే చూడాలనా ఏమిటి ? అప్పుడే లేచారు!'

'మీ కైన బాధ్యతల బరువు పడి నట్టుందే! ఈ వయస్సునే యింత హారిమి నా కుండదు బాబా!' అన్నా డతడు తిరిగి.

'పరిస్థితులే నేర్పుతా యి అన్నిం టినీ !' అన్నదామె.

'కొందరికి నేరిమేగాదు. సు గుణ సంపత్తి యావత్తూ సహజంగానే అల వడుతుంది.'

ఎవరిని ఉద్దేశించి అన్నదీ గ్రహిం చిందామె. ఆ ప్రశంస కామె సమాధా నంగా చిన్నగా నవ్వింది.

'ఈ మీ నిర్మలమందహాసమే అమరి కాలో వున్నన్నాళ్ళూ మమ్మల్ని స్మృతికి తెచ్చేది'

ఆశ్చర్యం వెలిసిందామె కనులతో పువ్వులా.

ఏదో అడగబోయి ఆగిపోయింది. అంతలో అరుణ రావడంతో. అతడు లోపలికి వెళ్ళిపోయాడు.

'ఏమిటో ?! అంత రహస్యంగా మాట్లాడుకుంటున్నారు ?' అన్నది మాటలను మాడుపంచుల్లా విసిరేస్తూ.

మాధవికి సమాధానం చెప్పాలనే అనిపించలేదు. సహజంగా తన పని తను చూసుకోసాగింది తలైనా ఎత్తకుండా.

'ఒకళ్ళు వినగూడదు గాబోలు !' మరోసారి అభిమానాన్ని అణిచి వేసింది.

'వినగూడనివి చెప్పగూడ దనేగా తాత్పర్యం !'

'అహా ! అరకొరకూ వచ్చిందన్న మాట కథ !'

'వదినా ! కథ ఎంతవరకు వచ్చిందీ మన కనవసరం ! ఏదో స్నేహాన్ని పుర స్కరించుకుని మన వూరు చూడాలన్న సరదాతో వచ్చారు వాళ్ళు. అయినా వాళ్ళనుకూడా 'ఏమిటీ! కథ, ఏమా మిషా !' అంటూ వెంటబడుతున్నావు! మర్యాద కది లక్షణంగాదు. వో యింటి యిల్లాలు కది తగదు కూడాను' కించిత్ ఆవేశం చిందిందామె సమాధానంలో.

'నా కెందుకులేతల్లి ! ఈ వుపన్యాసా లన్నీ ! కాస్త కాఫీ తొందరగా పెట్టు ! అమ్మకీవేళ తల నొప్పిగా వుందట' వెళ్ళబోయిందామె.

'ఒక్కమాట! వదినా! పంచదార లేదు యింటిమందికి ?'

'అయితే అమ్మకే పెట్టు ! కాఫీ లేక పోతే వుండలే దసలు.'

'కాఫీయేగాదు ! ఈ యింట్లో పోట్లాట లేకపోయినా బావుండదు అత్త య్యకు' అన్నది మాధవి శాంతంగానే.

'ఏమిటమ్మా! ప్రొద్దున్నే యుద్ధం మొదలైంది ?' అంటూ వచ్చాడు సారథి. అప్పుడే పట్నంనుంచి వచ్చిన అన్న మనసున చింత నింపడం యిష్టంలేక 'ఏమీ లేదన్నాయ్ ?' అంటూ మాట మార్చివేసింది తన స్నేహితురాలి సంగతి చెప్పి.

అరుణ బొమ్మలా అక్కడే నిలబడి పోయింది. కాని అరుణముఖం చూసి ఏదో రభసకాండ జరిగే వుంటుందని గ్రహించా డతడు. లోపల అతిథులున్నా రని మాట్లాడకుండా లోనికి వెళ్ళాడు. మాధవి అరుణ వంకే చూస్తూండి పోయింది ఎంతోసేపు.

సారథికి పరిచయం చేసింది అనూరాధా శ్రీకాంత్‌లను. నమస్కారాలు పూర్తయిన తర్వాత సారథి వాళ్ళు చూడనపుడు మాధవిని కనులతో ప్రశ్నించాడు. 'మర్యాదకేమీ లోపం రాలేదు గదా యింట్లో కొన్ని అవసరమైన సామగ్రి లేకపోడం మూలాన' అన్నభావం వచ్చేట్టు.

'కనులతోనే సమాధాన మిచ్చింది చిరునవ్వు చిందించి. తృప్తిగా నిశ్వసించాడతడు.

ఆ అతిథుల ఆగమనానికి అరుణా కామాక్షమ్మల మూతి విరుపులు అంతు లేకుండా వున్నాయి. మాధవిని ప్రతి పనిలోనూ 'నాకేం తెలుసునమ్మా! అయిన వాళ్ళకు ఆకుల్లోనూ కాని వాళ్ళకు కంచాల్లోనూ వడ్డించడం తప్ప' అంటుంది కామాక్షమ్మగారు 'అయ్యో! నాకెలా చేతనవుతుంది? మాధవీ! పరాయి వాళ్ళముందు పన్నెత్తిన పాపాన పోని దానికి' అంటుంది అరుణ హేళనగా. సమాధానంగా మాధవి ఒక్క చిరునవ్వు విసిరి పనంతా చేసుకుని పోతుంది చకచకా.

'మాధవీ! కాస్త సాయం చేయనా నేనుకూడా!' .అన్నది అనూరాధ వంట యింట్లోకి వచ్చి.

'ఎందుకు? అనూ! ఇదిగో! ఓ నిమిషం అలా కూర్చొనువ్వు! ఈకూర దించి వస్తాను' అంటూ పీటవాల్చింది మాధవి.

'అదేమిటి! మాధవీ! మీ వదిన కొత్త పెళ్ళికూతురిలా గది విడిచిపెట్టి రానే రాదు! పనంతా ఒకర్తివే చేసుకుంటున్నా!'

'కొందరు కలిసిమెలిసి వుండలేరు అనూ! ఒంటరిగా వుంటూ అర్థంలేని ఆలోచనలతో వాళ్ళ జీవితాలని నాశనం చేసుకుంటారు. అయినా వారి బ్రతుకులోనూ - సరికం సృష్టిస్తారు వాళ్ళను గురించి బుర్రలు బద్దలు కొట్టుకున్నా మార్పురాదు.'

'అహ! యమ్. ఏ గాదు నేను ఫారి. వెళ్ళినా నీ ఆలోచనల్ని అందుకోలేను మాధవీ! ఏరకం మనుషుల్లోనయినా యిట్టే కలిసిపోతావు. మనసుల్లో మధురమైన అనుభూతినీ, హాయినీ నింపుతావు. అందుకే బావ నిన్ను మరిచి పోలేదు' అన్నది అనూరాధ.

సమాధానంగా 'అపవే తల్లీ! పొగడ్తలు!' అన్నదామె.

వంటయిల్లు సర్ది అనూరాధనుకూడా తోడు తీసికొని బావిదగ్గర కెళ్ళింది. అనూరాధ ప్రశంసాపూర్వ దండకం పొగి



పోతోంది. అడ్డూ ఆపూ లేకుండా: మాధవి నీళ్ళతోడి నింపుతోంది పాత్ర లన్నింటిలోనూ.

'నువ్వసలు వినడంలేదమ్మాయ్! నా మాటలు!' బుంగమూతి పెట్టింది.

'వింటున్నానే మహాతల్లీ! పొగడు తూంటే నన్ను నేనే మరిచిపోయి యిన్ని నీళ్ళు తోడేశాను అలుపూ పలుపూ లేకుండా' అన్నది మాధవి చిన్నగా నవ్వుతూ.

ఆసాయంత్రం అందరూ కలిసి తోటలు చూడ్డానికి బయల్దేరారు. హుషారుగా, నవ్వుతూ వెళుతున్న వాళ్ళను చూసి అరుణా, కామాక్షమ్మలు మెటికలు విరిచారు. 'అవ్వ!' అని నోటమీద కొట్టుకున్నారు గట్టిగా.

'కాలానికి దెయ్యం పట్టింది' అనుకున్నారు. 'ఆడపిల్లల్ని ఘోషాలో దాచి వుంచాలనుకున్నారు. అందుకు ప్రతిజ్ఞ కూడా తీసుకున్నారు ఎర్రగా మెరిసి పోతూన్న సూర్యుడి సాక్షిగా.

సారథి గులాబీల తోటల్ని చూపించాడు ముందుగా. ఆ సుమబాలల అందాల్ని చూసి పరవశించింది శ్రీకాంతుని మనస్సు. కళాహృదయుడేమో మరింత స్పందించింది మధుర భావనలతో, క్రొంగ్రొత్త వూహాలతో ఆతని హృదయం.

స్వచ్ఛంగా నవ్వుల్ని చిందించుతోంది ఓ గులాబీ కన్య, వయ్యారంగా ఎర్రని కాంతితో. 'యౌవ్వనమంతా నాదేనోయ్! నవ్వులపంట నేనేనోయ్!' అంటోంది నాట్యం చేస్తూ మరో సుందర సుమ కన్నియ.

'వలపంతా దాచివుంచేనురా! దొరా! దోచుకోను వలపన్నెవులే!' అంటూ పచ్చని ఆకులమాటునుంచి తొంగిచూస్తోందో వయ్యారి సిగ్గుతో.

'అందాలరాణినోయ్ నా! అందుకొన రావోయ్ నా!' కనువిందు చేస్తోందో అందాల గులాబీ చిరుగాలికే వూగిపోతూ.

'మాధవీ! చూశారా! ఎంత అందమైన లోకమో! యీ పూలప్రపంచం' మృదుమధురంగా వినదించిందతని స్వరం.

'అమ్మా! చూడు! ఎలా మనసుల్ని ఆకట్టుకుంటున్నాయో! ... యీ గులాబీ

మనుషులూ...

బాలలు!' పూలలో పూవై కలవరించాడు.

'రంగురంగుల బంగారుకలల్ని అల్లుకుంటూ పొంగిపోతున్నాయి ఆనందంతో! 'ఎంత హాయి! నిండెనోయి! అని మధురంగా పాడుకుంటున్నాయి!' పరవశించి పోయిందతని మనస్సు.

మాధవి ఆతని పరవశతను చూసి ఆశ్చర్యపోయింది. అనూరాధ 'బావకు ఎంత పిచ్చి! యీ పూల అందాలపైన' అనుకుని నవ్వుకుంది. ప్రతి పువ్వునూ కోమలంగా స్పర్శించి, ఆ మధురానుభూతి కనులనిండుగా విరిసి మెరుపులై మెరవగా మరో గులాబీని పిలిచేవాడతడు.

సారథి తమ తోటలోనే మిగిలి పోయాడు కూలీలతో పనిచేయించుతూ. అనూరాధ ఎర్రని గులాబీలను తలలో తురుముకొంది.

'మాధవీ! పూల బాసలు తెలుసుకునే పూవులా మారిపోయారు మీరు! అందుకే మీ మనస్సంత అందంగా ఆలోచిస్తుంది' అన్నాడు.

'లేదండోయ్! పూవులా మారలేదింకా! మీ వూహే అలా అన్పించుతోంది. అంత అదృష్టం అందరినీ వరించదు!'

'బావతో మాట్లాడకే తల్లీ! మనల్ని ఏ పువ్వులో అనుకొని కవిత్వం మొదలెడతాడు' అన్నది అనూరాధ నవ్వును దాచుకుంటూ.

అన్ని పూలల్లోనూ ఒకే ఒక్క గులాబీని ఏరుకున్నాడతడు. తర్వాత సెలయేటిదగ్గరకు ప్రయాణమయ్యారు. ఏరు పదిగజాలుంది. అంతలో చల్లని పిల్లగాలులు అందరినీ పలకరించాయి మృదువుగా. ఏరు సమీపించగానే శ్రీకాంతుని ఆనందానికి హద్దు లేకుండా పోయింది.

సంధ్యాకాంతులలో ఏటి నీటి అందాలు పసిడికాంతులతో మెరిసి పోతున్నాయి. మెల్లగా పరువు లెత్తుతోంది సెలయేరు మధురాతి మధురంగా పాడుకుంటూ.

ఏటి నీటిలో తమ అందాల్ని చూసుకుంటున్నాయి వంగిన లతలూ, వృక్షాలు. రివ్వున పైనుంచి ఎగిరిపోతున్నాయి, కోయిలమ్మలు కమ్మని పాటలతో కవ్వించుతూ.

నిర్మలంగా, మృదువుగా సరిగమలు పలుకుతూ నడిచిపోతోంది సెలయేరు.

'సెలయేరు నవ్వుతోంది మనల్ని చూసి' అన్నాడు శ్రీకాంత్.

'అయ్యో! కాస్త పెందరాడే బయల్దేరాలి! లేకపోతే మనల్ని చూసి వూరివాళ్ళు నవ్వుతారు. చీకట్లు తరుముకొస్తున్నా యిక్కడే ఆడుకుంటూంటే' అన్నది అనూరాధ.

అతనికా మాటలు విన్పించనేలేదు. సెలయేటి అందాన్ని చూస్తూ పరిసరాల్ని కూడా విస్మరించేటంత పరవశత ఆవహించింది.

అనూరాధ ఇసుకలో కూర్చుండిపోయింది 'ఇక నడవలేను బాబూ!' అంటూ. శ్రీకాంత్ ఏటిఒడ్డునే నడుచుకుంటూ ఎంతో దూరం వెళ్ళిపోయాడు. మాధవీ, అనూరాధా చదువుకున్నప్పటి ముచ్చట్లలో పడిపోయారు.

చీకట్లు తెరల్లా జారుతూండగా శ్రీకాంతుడు తిరిగివచ్చాడు.

'ఎంత దాచుకున్నారండీ! మీరు! నిజంగా మీరెప్పుడో తపస్సు చేసివుంటారు! అందుకే ప్రకృతి యింత సుందరంగా లాలించుతోంది మిమ్మల్ని!' అన్నాడతడు.

'అయితే బావా! ఎలాగూ ఇంజనీరువే గదా! వో చిన్ని గుడారం వేసుకుని యీ యేటి ఒడ్డునే వుండిపో!' అన్నది అనూరాధ.

'మరి తోడుగావుండే దెవరో?'

'ఎవరో ఎందుకూ? ఏరూ! నువ్వూ! చాలరా?'

'ఊహూ! ఏటికీ నాకూ జత కుదరదు! ఆ ఏటిలోని అందాల్ని నింపుకున్న ఓ మహాసుందరి అయితే బావుంటుంది!'

'అయితే అన్వేషణ మొదలుపెడతాం! మీరిక్కడే వుండండి! ఇంజనీరు మహాశయా!!' అంటూ నవ్వుతూ లేచి నిలబడింది అనూరాధ. ముగ్గురూ కలిసి వూరి దారి పట్టారు.

* * *

స్నేహితులకు ఏకొదువా లేకుండాగడిపేసరికి మాధవికి తల ప్రాణం తోకకువచ్చింది.

పంచదార పక్క యింటినుంచి బదులు తీసుకుంది. ఫలహారాలు కూడా తయారు చేసింది. ఎక్కడినుంచి తెస్తోంది వీటన్నింటికీ డబ్బు! చెల్లాయి! అని ఆశ్చర్యపోసాగాడు సారథి.

అడిగినా బదులు చెప్పలేదామె. 'అన్నాయ్! నీకేమీ బెంగ అక్కర్లేదు! మన పరువుకేమీ కొదువరాదీ మాధవి వున్నన్నాళ్లూ!' అన్నది మరోసారి ప్రశ్నించినపుడు.

మరునాడు అనూరాధా, శ్రీకాంత్‌లు ప్రయాణమయ్యారు

సారథితో ఓ చీరా, జాకెట్టూ తెప్పించింది మాధవి, అనూరాధకోసమని. వాటికి కూడా ఆమే యిచ్చింది డబ్బు. అతని కిదంతా ఇంద్రజాలంలా వుంది. అనూరాధ లోన బట్టలు సర్దుకుంటోంది. సారథి ఎవరితోనో మాట్లాడుతున్నాడు వసారాలో.

అరుణా, కామాక్షమ్మలు పక్కయింటికి వెళ్ళారు. మాధవి పెరట్లో కూర్చుని మల్లెలు గుచ్చుతోంది.

'మాధవీ! ఇక్కడున్నారా?' అంటూ వచ్చాడు శ్రీకాంతుడు.

'రండి! రండి!' అంటూ లేచి నిల్చుందామె.

'కూర్చోండి...ఆ...మీరు......' ఆగిపోయాడతడు మధ్యలోనే. విస్మయత నిండుకొచ్చిందామె నేత్రాలలో అతని మౌనం చూడగానే. అయినా పెదవి కదు

మనుషులా...

పనేలేదామె కావాలనే.

'అమెరికానుంచి మీకోసమని ఇలా నెక్లెస్ తెచ్చాను!' అంటూ ఓ చిన్న పెట్టెను అందించాడు.

మల్లెల్ని గుచ్చుతూనే అందుకోకుండా అన్నదామె.

'నాకోసమా! ఎందుకూ! అంత విలువైనది?'

'ఇంతకన్నా విలువైనదాన్ని మీనుంచి అందుకోవాలని ఆశించి' వెంటనే తలెత్తిందామె. అతని వంకే చూస్తూండిపోయింది క్షణంసేపు.

'ఆశించినవన్నీ అందుతాయనే అనుకుంటున్నారా? అదిగాక విలువైనదంటూ ఓ విశేషణం కూడా తగిలించారు!'

మిలమిలా మెరుస్తూన్న నెక్లెస్ ఆమె కనులలో ఏవో వింతకాంతిని నాట్యం చేయించింది. కనులు దించుకుని, తలవంచుకుని మల్లెలు గుచ్చుకోవడం మొదలెట్టింది, లోపల కదులుతూన్న వూహల్ని అతడు పసిగట్టడానికి వీలులేకుండా. అందుకే అతడే అన్నాడు కొంచెంసేపాగి—

'అది దురాశ కాదుగదా! ఆపైన అతి సహజమైనది కూడాను!'

సహజమో, అసహజమో తర్వాత నిర్ణయించుకోవచ్చు! ముందు మీ మనస్సును మెసలుతూన్న ఆ మధురమైన ఆశ ఏమిటో చెప్పండి.'

'సాహసించానని అంటారేమో! చెప్పగానే!'

'అంటానని వూహించినపుడు అందుకు తగిన ధైర్యంకూడా వుంటుంది లెండి' అన్నదామె ఒకసారి అతని కనులలోకి చూసి.

నెక్లెస్‌ను తీసికొని మెరుపుల్ని పరిశీలించుతూండిపోయాడెంతో సేపటి వరకు. అతని మనస్సున ఏదో మధుర రహస్యం దాగివున్నదని, పైకి చెప్పడానికి సంకోచంతో వూగిపోతున్నాడని గ్రహించింది మాధవి. ఆ రహస్యాన్ని కూడా కొంతవరకు వూహించ గలిగింది. కానీ అది హర్షణీయమూ గాదు, ఆశించదగినదీ కాదని ఆమె మనస్సు చెబుతోంది.

'మీ మధుర హృదయాన దాగిన తలపుతో స్నేహం చేయనీయండి' అన్నాడతడామెవంకే చూస్తూ.

ఆ సుందర విశాల నయనాలను పైకెత్తి అతనివంకే చూస్తూ అన్నదామె—

'మీ రంటున్న దేమిటో నా కర్థం గాలేదు సరిగా !'


'ఏమీలేదు...మీ...మనస్సు...అహ !... ఇదిగోండి ! ఈ నెక్లెస్ మీ కోసమనే తెచ్చాను—తీసుకోవలసిందే ? నిరాకరించి చిన్నబుచ్చకండి ! ఓ స్నేహితుడు మనసుపడి ఏదో బహూకరించినపుడు తిరస్కరించడం సహించలేను' అంటూ నెక్లెస్ ఆమె చేతుల్లోవుంచి మరో మాటైనా మాట్లాడకుండా వెళ్ళిపోయా డక్కణ్ణుంచి వడివడిగా.

'ఏ రకం మనిషి ? ఇతడు ? ఇదే రకపు స్నేహం ?!' ఆశ్చర్యం వెల్లువలై దూకిందామె హృదయాన్నుంచి.

మల్లెల మాలనూ, నెక్లెసనూ తీసి కొని లోనికి వెళ్ళింది.

వెళ్ళేముందు అనూరాధకు చీరా, జాకెట్టు అందించి నుదుట కుంకుమ వుంచి అన్నది—

'మళ్ళీ త్వరలో పెళ్ళికూతురివై ఈ చీరతో మాధవికి కన్పించాలని ఆశించుతూ, ఆశీర్వదించు తున్నాను.'



'ఆశిస్సు అందంగానే వుంది. కాని అంత తొందరమాత్రం వద్దని చెప్పకుండా వుండలేను' అంటూ నవ్వింది అనూరాధ—

'తొందరెందుకు అంటావేమిటి అనూ !? వరుడు సిద్ధంగానే వున్నాడుగా !?' అన్నది మాధవి కను కొలకుల్లోంచి శ్రీకాంత్‌వంక చూస్తూ.

'అదేమిటండోయ్ ! అలా అంటున్నారు ? ఆశించినవన్నీ అందుతాయని ఎలా అనుకోమంటారు ?' సూటిగా ఆమె వంకే చూస్తున్నాడు శ్రీకాంత్. తన నుద్దేశించే అలా అన్నాడని గ్రహించింది మాధవి. మృదువుగా నవ్వుతూ అన్నది అనూరాధ వైపుతిరిగి—

'మా అనూరాధ అదృష్టవంతురాలు! కోరినవన్నీ అందుతాయి! అప్పైన 'ఫారిన్ రిటరన్డ్', మీ రుండగా ఏం తక్కువ ? ఎందుకు అనుమానం ?'

'చూస్తూ వుండండి' అన్నాడు శ్రీకాంత్.

'మేస్తూ పోతారంటారా కొందరు?!'

'కొందరేమిటి ?! అందరూ అంతే!'

'ఆహా ! నేను ఒప్పుకోను అలా అంటె! చూస్తూవున్నా కాలైనా కదపని వాళ్ళున్నారు. ఆ చూసేవాళ్ళనీ మింగేవాళ్ళున్నారు' అన్నది మాధవి.

'కంచే చేను మేసినట్లుంది' అలాగయితే అన్నాడతడు. అంతలో రైలుబైము దాటిపోతోందన్న సారథి హెచ్చరికతో బయల్దేరారు.

రైల్లో కూర్చుంటూ అన్నది అనూరాధ—

'ఈ రెండురోజులు ప్రాణం హాయిగా వుంది. మళ్లీ సాధింపులూ, హేళనలూ, జడివానలా కురుస్తాయిగా ! ఏమో ! మాధవీ ! నీ గురించి ఆలోచించుతూంటేనే మనస్సంతా ఏదోలా అయిపోతోంది. ఎలా భరించుతున్నావో మరి ? ఆ మూర్ఖత్వాన్ని ! పోనీ సంటూరు వచ్చేయగూడదూ ! ఏ స్కూల్లోనో టీచరుగా జాయినవ్వవచ్చు !' స్నేహపూర్ణ హృదయం బాధపడిందెంతగానో.

'నన్నే యిలా అంటున్నావ్ ! అన్నయ్యకెంత బాధో చూడు ! పెళ్లి వద్దంటున్నా నేనే బలవంత పెట్టాను. నరకం అనుభవించుతున్నా డనుకో ... వూ—! సరే! వెళ్లగానే జాబు వ్రాయి. ఉద్యోగం చేయాలనే వుంది ! మరెలా వుంటుందో...'

'ఎలా వుంటుందేమిటి ? ఎలాగైనా ఆ నరకాన్నుంచి ముందు బయటపడు తల్లీ ! వుండు! నాన్నారితో చెప్పుతాను? వుద్యోగం చూడమని' అన్నది అనూరాధ. అంతలో రైలు కదిలింది. శ్రీకాంత్, సారథికి నమస్కరించి పెట్టెలోనికి వచ్చాడు.

'జాబులు వ్రాస్తూండండి' అన్నాడు మాధవితో.

'ఉహూ ! జవాబులే వ్రాస్తాను ! అన్నది మాధవి నవ్వుతూ.

'పోనీలెండి ! ఏవైనా మీ నుంచి రెండక్షరాలు చాలు !' అంటూండగానే రైలు వేగాన్నందుకుంది. అనూరాధ, ఆ స్నేహమయి కన్పించినంతసేపూ చేయి వూపుతూనే వుంది. శ్రీకాంత్ కనుల నుంచి భావ తరంగాలు ఆ ప్రేమమయి వెంట పయనించుతూనే వున్నాయి.

(ఇంకా ఉంది)

వారఫలం

26-12-1969 శుక్రవారం మొదలు 1-1-1970 గురువారం వరకు

మేషం: ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి.

వృషభం: వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. సామాన్యమైన పనులకు కూడా యెంతో కృషి చేయవలసివస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు వారం ఆఖరులో ఫలిస్తాయి.

స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కర్కాటకం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం: వారం ప్రారంభంలోనే అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో రాణించగలరు. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. సంతానప్రాప్తి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

తుల: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఉద్యోగంలో మెప్పుకుదాని కార్యభారాన్ని వహిస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో వివాక్కృషి రాణించగలదు. మిత్రుల సహాయం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. అలంకార వస్తువులు కొంటారు.

ధనుస్సు: సహాయం చేస్తామన్న వారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం: ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. వ్యాపారంలో చికాకులు యేర్పడతాయి. వారం ఆఖరులో వృత్తివ్యాపారాల్లో, అనుకూలమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

కుంభం: వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును.


స్త్రీలకు— ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పోటీవారితో మాట పట్టింపులు తగవు. వృత్తిలో శ్రమ వి: ద అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

—మహేష్


ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
□ వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషబుల్ డిస్టెంపర్.
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్
పెయింట్స్
LPE-AIYARS.A 192A TEL



వయసు చెడ్డది

వి.యస్.ఆర్.శాస్త్రి

పనులు ముగించి పిల్లలు, పెంబెట్లు సర్దుకొని, తలుపులు గడివెట్టి, సరిచేసి, పార్వతమ్మయిన పార్వతి పడకమీదకు చేరడం ఒకేసారి జరిగాయి. తన ప్రక్కమీది బుజ్జిగాడ్ని పక్క పడుకోబెట్టి, చేయి వేసుకోండా మరి చెయ్యి వెయ్యగానే కదిలి కళ్ళు తెరిచాడు వాడు.

'బుజ్జీ! ఇంకా నిద్రపోలా?' అడిగింది పార్వతి అప్రయత్నంగా. తన ప్రశ్న వెనుకనున్న తత్తరపాటు, స్వరంలోని మార్పు ఆమెను ఆశ్చర్యపరచాయి.

'నువ్వేమో ఇంతాలస్యం చేసావు. నాకేమో నిద్దరొస్తోంది.' అన్నాడు వాడు నిష్ఠూరంగా.

'అయితే నిద్రపో మరి.' నడుము వాలుస్తూ అంది పార్వతి.

'మరి కథ చెప్పవా?' వాడు బిగుస్తూ అన్నాడు.

'అయ్యో. మరిచానురా. నిన్న ఎంత వరకు చెప్పాను మరి?'

'బంగారు పిట్టను వెతుక్కొచ్చేందుకు తోటవాడి చిన్న కొడుకు బయలు దేరాడు.'

'ఆఁ! అయితే అక్కడి నుంచి విను.' అంటూ మొదలు పెట్టింది పార్వతి. 'పోగా పోగా వాడిక్కడ అడివి మార్గం తగిలింది. వాడలాగే మూడు పగళ్ళు, మూడు రాత్రులు పోయి మంత్రాల మర్రి చెట్టుక్రింద నిద్రపోయి లేవగా, చెట్టు తొర్రలోంచి వేటకుక్క బయట కొచ్చింది...'

అడ్డం వచ్చాడు బుజ్జి. 'వేట కుక్క కాదమ్మా, గుంటనక్క కదూ!'

తాను పరధ్యానంగా చెప్పిన తప్పు బుజ్జి సవరించే సరికి తెలివి తెచ్చు కొంది పార్వతి. 'అవును బాబూ. నక్కే. నక్క కన్పించింది గా. వాడు అన్నల్లాగా వదిలేయకుండా దాన్ని ఒక్క బాణంతో పడగొట్టాడు...' మళ్ళీ అడ్డం వచ్చాడు బుజ్జి. 'కాదమ్మా! వాళ్ళన్నలు దాన్ని కొట్టారు. అందు కని అది దారి చెప్పలేదు.' అంటూ గుర్తు చేశాడు.

'అవును బాబూ, నీకంతా బాగా జ్ఞాపకం ఉంది. నా బాబు కదూ! ఏది అయ్యేటి ముద్దియ్యి.' అంటూ ముద్దు పెట్టుకో బోయింది. తల్లి గారాబంతో వాడు తృప్తి పడలేదు. 'ముందు కథ చెప్పమ్మా!' అంటూ గునిశాడు.

'సరే విను.' మళ్ళీ మొదలెట్టింది పార్వతి. 'ఆ నక్కను కొట్టబోయే సరికి, అదేమో, మనిషి భాషలో, 'బాబూ! నన్ను కొట్టకు, బంగారు పిట్ట ఉండే చోటె మామిడి చెట్టుకు దారి చెబుతా'నంది. అప్పుడు సరేనని, తోట వాని చిన్నకొడుకు దాన్ని విడిచి పెట్టే సరికి, 'ఈ దారంటా వెళ్ళితే ఓకొండ అడ్డం వస్తుంది. ఆ కొండ అవతలే అందాలరాణి ఉండే అద్దాలమేడ. ఆ యింటి పెరట్లో తేనె మామిడిచెట్టుం టుంది... చిన్నవాడా! చిన్నవాడా!! మరేమో! కొండెక్కి దిగితే క్రోసెడు

దూరం. కాని దారిలో తేళ్ళుంటాయి, పాములుంటాయి, పులులుంటాయి, సింహాలుంటాయి. గడపరాని గండాలుంటాయి. చుట్టూ తిరిగి వెళ్తే చక్కని బాటమీద ముప్ఫైమూడు యోజనాలుంటుంది. నీయిష్టం మరి' అంది. 'వింటున్నావా?' అంటూ ఆగింది పార్వతి.

బుజ్జి దగ్గర్నించి సమాధానం లేదు. తిరిగి చూచేసరికి, నిద్రలో మునిగిపోయున్నాడు. సంతృప్తిగా నిశ్వసించింది పార్వతి.

మ్రోగుమంది గడియారం. పదిన్నర! ఒత్తిగిలి పడుకొంటున్నట్టు ప్రక్కకు తిరిగి భర్తపడుకున్న మంచం వైపోసారి చూచిందామె. కళ్ళు మూసుకొని కదలకుండ పడుకున్నాడతడు. కనుబొమలు ముడిపడి ఉన్నాయి. ఆయనలోని ఆలోచనలు, ఆందోళనలు అలవాటయి పవే తనకు.

ఊళ్లో యింకా సందడి అణగిపోలేదు. కాబోలు దూరంగా అస్పష్టంగా ఏదో కలకలం. అప్పుడప్పుడు విన్పించే వాళ్ళ కొట్టే గంటలు, ఉండీ, ఉండీ, కుక్కల అరుపులు ఆ వీధిలో నిశీధిలో నైరాశ్యానికి ప్రతీకలు. అప్పుడే కురిసి వెలసిన వర్షంతో జలమయమై ఉన్న వీధిలో నీటిని చిరికి చిందకొట్టుకుంటూ ఓ కారు ఆమె మనసులోకూడా ఏవేవో ఆలోచనల్ని చిందకొట్టి హృదయ చలనాన్ని నిలిపి వేసిందొక్క క్షణకాలం...

కాని, ఆ కారలాగే సాగిపోయింది. నెమ్మదిగా కుదుటపడి కదలసాగిందామె హృదయం. ఎదగాలి విసురుగ వీస్తోంది. మళ్ళీ పెద్దపెట్టున వాన వచ్చేలా ఉంది. ముంచుకొని రాబోతున్న తుఫానుముందరి నిస్తబ్దమైన, నిశ్చేతనమైన భయంకర ప్రశాంతత రూపు దిద్దుకొంది.

డాక్టరు కృష్ణమూర్తికి ఓటీ రాసి పంపి, తన గుండెలమీద బరువు దించుకొన్నానని తేలికపడి ఊపిరి పీల్చింది తను. ధైర్యంతో సాహసం చేసి, అదృష్టాన్ని పరీక్షించు కొంటున్నానని సంతృప్తి చెందింది. కాని, అదంతా భ్రమ అని తెలుసుకొనేందుకు ఆట్టేసేపు పట్టలేదు. తను కుదుర్చుకొన్న సమయ్యం కదలి పోసాగింది, భర్తముఖంలోకి చూచి నప్పుడల్లా...

'ఆయన కదిలినట్టున్నారు' మనసు 'కీర్రు' మని ఆలోచనా ప్రవాహానికి ఆనకట్ట వేసింది. ఆమెలో ఏదో తెలియని భయం ఆవహించి వణికిపోయింది. ఒక వేళ ఆయనింకా నిద్రపోవడం లేదేమో! తనలో చెలరేగే ఆలోచనల్ని పసికట్టారేమో!

పసికట్టే మాత్రం ప్రమాదమా? తనా రహస్యాన్ని అంతరాంతరాల్లో దాచుకోవాలని జాగ్రత్తగా మసులుకోవాలని అనుకొన్న రోజు అరునెల్ల నాటిది. ఆ రోజునుండి ఈరోజు వరకు...

మళ్ళీ కిర్రుమంది మంచం. మళ్ళీ నోసారి గుండె ఝల్లుమంది. ధైర్యం తెచ్చుకొన్నానని సంతృప్తి చెందిన క్షణాన్నే అధైర్యం ఎక్కడినుంచి వస్తోంది? తాను తెగించి తీసుకొన్న నిర్ణయం ఎందువల్ల భయాందోళనల్లో కనుమరుగవుతోంది?

ఇంకెంతసేపు ... రెండుగంటలు ఓపిక పడితే సరి. ఈపద్మవ్యూహంలో నుంచి బయటపడుతుంది తను. చాలి చాలని జీతంతో తీరని సరదాలకు స్వస్తి చెప్పుతుంది. కరతలామలకమైన కమ్మని జీవితం మొదలు పెడుతుంది తెల్లవారుతూనే...

రమ్యమైనవాడవా—ఒక
రథము తెచ్చినాడు.
ఎదురు మూడవమ్మ—నీ
ఎదురు మానవమ్మ—

అంటూ విన్పించింది దూరంగా.

ఇంతలో పు మళ్ళీ ఓ వెయ్యి, కాబూ [illegible] తీసి మొదను పట్టినా పొరలించు కొన్నాడు బుజ్జి నిద్రలో. 'పిచ్చివెధవ. తనంటే ప్రాణం. క్షణంకూడా విడిచి ఉండలేదు. మొన్న అంత ప్రమాదంగా ఉండి తను కృష్ణమూర్తిగారి ఆస్పత్రిలో చేరినప్పుడుకూడా తనతోపాటే ఒక్కడే తిని పడుకొన్నాడుగాని విడిచి మాత్రం ఉండలేకపోయాడు.' ఆప్యాయంగా చేతులు నిమిరి, గర్వంగా తన గుండెకు హత్తుకుందామె. అంతలో గుండె బద్దలైంది. 'అయి తే మరి?'

'ఎదురు మానవమ్మ—నీ
ఎదురు మానవమ్మ
అంటూ మళ్ళీ విన్పిస్తోంది.

'అప్పుడమ్మా, దగ్గర దోవలో.... మరి...తేళ్ళూ, ముళ్ళూ ఉంటాయిగా...' అంటున్నాడు బుజ్జి. కలవరిస్తున్నాడు కాబోలు.

తోటవాని కొడుకులిద్దరు, దగ్గర దోవన వెళ్లామనుకున్నందుకు తేళ్ళు పాములున్న బాటమీద, దొంగలుండేచోట నడవ వలసివచ్చింది. దూరమైనా చక్కని బాటపై నడవడమే వివేకం...

అంతేనా?

బుజ్జిలాగే తనుకూడ దగ్గరదోవల్లో కష్టాలుంటాయని నమ్మడమేనా? చుట్టు త్రోవ ప్రయాణంతో జీవితం వ్యర్థం చేసుకొనడం వివేకమా?

'రమ్యమైనవాడవా—ఒక
రథము తెచ్చినాడవా...'

అంటూ మళ్ళీ విన్పిస్తోంది పాట.

'పీడకలలా జరిగిన జీవిత నాటకానికి తెరయి తుది ఘట్టం కావాలి!' దృఢంగా అనుకొంది పార్వతి. అనిశ్చిత స్థితిలో ఆందోళనా భరితమైన అసందంలో భయాన్ని మాటుపెట్టలేదుకు వాటి మాటకే అనుకొంటూందామె.

కర్మం కాని కలిసింటు పుట్టని తన నేరానికి ఇరవైఏళ్ళ [illegible] శిక్ష అనుభవించింది తను. ఊహ వచ్చిన కొద్దీ, కోరికలు [illegible], ధనం [illegible]. అందుకనుగుణమైన అవి ప్రాయాలూ కలగసాగాయి. మనసులో అప్పుడప్పుడు విన్న [illegible] కోటీశ్వరుడో [illegible], ప్రేమించి పెళ్ళాడుతే బాగుండు ననుకొనేది. కాని వాస్తవంలో తానెంత ఆరాటపడుతున్నా, కట్నం తేనిదే [illegible] దొరకడు. అందుకు సాహసించగల స్తోమతు తన నాన్నకు. ఒకో [illegible] నెలకు సంపాదించే రెండువందలతో తిండానికి, ఉంటానికి పోగా ఏమి మిగల్చగలడు నాన్న. ఉన్న ఎకరన్నర మాగాణి అక్కయ్య పెండ్లికీ, [illegible] అన్నయ్య [illegible] వచ్చాయి. తమ్ముళ్ళు చదువు ముగించి తనా, తమ్ముడు

వయసు చెడ్డది

పెళ్ళికెదిగి తనూ, చెల్లి...అమ్మకు నాన్నకు గుండెలమీద కుంపట్లున్నట్టే అనిపించింది.

పెళ్ళికెదిగిన తామిద్దరిని చూచి చంచలించే గుండెల్ని చిక్కబట్టుకో గలిగాడు నాన్న, వాళ్ళాఫీసులో క్రొత్తగా టెంపరరీ వేకెన్సీలో చేరిన ఓ కుర్రాణ్ణి చూసి, పిల్లల పెళ్ళిళ్ళంటూ అమ్మ తొందర చేసినప్పుడల్లా ఆయనేదో అజ్ఞాతమైన ధైర్యంతో సంతృప్తిగా ఆమె నూరడించేవాడు. కాని కొన్నాళ్ళ తర్వాత ఆయనలో ఏదో ఆందోళన గోచరించ సాగింది. ఓనాడు అమ్మతో అంటున్నాడు. 'మా ఆఫీసులో కుర్రాడంటినే...అదేనే శంకరం. అతని సర్వీసు అయిపోనున్నదే. నా కదే చింతగా ఉంది', ఆయనలాగే నాల్గు సార్లనగా, 'పోనిండి, ప్రాప్తం లేనిది ఏదీ సమకూరదు.' అంది. అప్పుడు ధైర్యం చేసి, అమ్మ ఒంటరిగా ఉండగా చూసి నెమ్మదిగా ప్రస్తావించింది తను.

'అమ్మా! అంతగా దిగులు పడుతున్నారే, మా పెళ్ళిండ్లంత ప్రాణ మ్మీదికొచ్చిన అవసరమా అమ్మా!'

'ఓయ్యో! కాదుటే తల్లీ! ఏడిలో అందరు పిల్లలకు పెళ్ళిళ్ళేస్తుడు చేస్తావమ్మా అంటుంటే చెప్పలేక నానోరు వెప్పిపుట్టి పోతుంది...'

'మా పెళ్ళితో వాళ్ళకేం అవసరంట?' కోపంగా అంది తను.

'కాదమ్మా! వో పద్ధతి, సాంప్రదాయం ప్రకారం అందరం పోవాలి కద మరి. పోనప్పుడు మరి అడిగారనుకొంటే ఎలా. ఈడొచ్చిన పిల్ల ఎక్కడుండాలో అక్కడే ఉంటే మర్యాద.'

'అమ్మా! అవన్నీ పాతకాలపు మాటలే. ఈ కాలంలో, ఆడ, మగా సమానంగా చదువుకొని సంపాదించుకొని బ్రతుకుతుంటే ఇంకా ఆ మాటల కర్థమేమిటి? అయినా ఇప్పుడు పెళ్ళి పెళ్ళంటూంటే నాన్న డబ్బెక్కడినుంచి తెస్తాడు. అప్పో సప్పో చేద్దామన్నా తాకట్టు పెట్టేందుకు కూడ ఏమీ లేదు...'


'అయితే ఇంతకూ నీవనేదేమిటి?' అంది అమ్మ అయోమయంగా. ఇక నెమ్మదిగా అసలు విషయం బయట పెట్టడం మంచిదనిపించింది. 'చెల్లి కొచ్చి ముంత దాచడ మెందుకు?' 'అది కాదమ్మా! నాతోటి వాళ్ళంతా చక్కగా కాలేజీలకెళ్ళి చదువుకొంటుంటే నాకిప్పుడీ పెళ్ళెందుకమ్మా! అమ్మా! నన్ను కాలేజీలో చేర్పించండే! చదువుకొని, అదృష్టం బాగుంటే ఏదైనా ఉద్యోగంలో చేరి నా కాళ్ళమీద నేను నిలబడతాను. మీకూ ఇంత ఆసరాగా ఉండగలుగుతాను. పరిస్థితులన్నీసరిగా ఉంటే, కల్యాణం వరకన్నా వెదకేసుకొన్నాక పెళ్ళి మాట తలపెడితే బాగుంటుంది.?'

ఫకాలున నవ్విందమ్మ. తలచుకొంటే తనక్కూడ నవ్వు వస్తోందిప్పుడు. పెద్ద చదువులు చదవాలి, అందమైన మేడలో ఉండాలి, కార్లలో తిరగాలి అన్న తన కోరికలు దాచిపెట్టి, తాను విన్పించిన వాదంలో ఏదో చిన్నతనపు అమాయకత్వం స్ఫురిస్తోందీనాడు. పైచదువులు పెళ్ళికంటే చౌకా? చదివినా ఉద్యోగం దొరుకుతుందన్న నమ్మకమేదీ? ఏదో ఆఫీసులో క్లర్కుగానో, స్కూల్లో టీచరుగానో ఉద్యోగం దొరికినంతమాత్రాన తన కోరికలు తీరతాయా? ఊహలు నిజ మౌతాయా?

ఓ రోజు ఆనందంతో కళకళలాడుతూ, వెంట ఓ పాతికేళ్ళకుర్రాడితో ఇంటికి వచ్చారు నాన్న. అతనికి సర్వీస్ కమీషన్‌నుంచి అదే ఆఫీసుకు పోస్టు చేస్తూ ఆర్డరు వచ్చిందట! ఆనందమంతా నాన్నదే అయింది. అప్పటికి తనేదో నవల చదువుతూ నిద్రపోయి, ఇంకా లేవలేదు.

అంతలో చెల్లి వచ్చి నిద్రలేపింది తనను. కమ్మని కలల్లో కదులుతూ గాఢంగా నిద్రిస్తున్న తను చిరాకుపడి లేచింది. ఆకలి గొన్నవాని చేతిలోని ఆకు గాలి తాకుకు తిరగబడ్డట్లనిపించింది... ఎంత చక్కని, హాయైన కల! చక్కని ముఖ వర్చస్సుతో, చురుకైన చూపులతో వో స్ఫురద్రూపి...తన భర్త... సాదరంగా నడుముచుట్టూ చేతులేసి నడిపిస్తుంటే వో.పసిడిపాప తన చిటికెన వ్రేలందుకొని నడుస్తుంటే, పాలరాతి గచ్చుమీద పరిచిన తివాసీలమీద సుతారంగా నడిచి వచ్చి కారులో కూర్చొంది. భర్త దర్జాగా డ్రైవ్ చేస్తూంటే. ఆవరణలోని పూలమొక్కలు గుబాళించే సువాసనలు పీల్చి మత్తుగా కదిలిపోయింది కారు ... ఎక్కడికో...అంతలోనే పానకంలో పుడక.

నిద్రమత్తులో చెదిరిన వెంట్రుకలతో నలిగిన బట్టలతో ఉన్న, తన ఆకారం, అవయవ సౌష్టవం, తన నాకర్షించాయట. తన నిద్రమత్తు యౌవన భారంగా తోచిందట! తర్వాత చాలా



పోర్చు తనతో అన్నారు. నిజంగా తానప్పుడు చక్కని చుక్కలా ఉండేది. నల్లగా వత్తుగా, పిరుదులు దాటే జడ, వెంట్రుకలు నలువైపుల కప్పగా నడుమ మబ్బులో చంద్రునిలా మొగమూ ... ఆమె బుగ్గలు వెచ్చగా అనిపించాయి. ఆ చక్కదనమంతా ఏమై పోయిందో! సంసారంలో బడ్డాక ఇంకా చక్కదనమా? నిట్టూర్చిందామె.

నాన్న ఆ మాటే మాట మాట్లాడుతూ — అతని పుట్టు పూర్వోత్తరాలన్నీ పరిశోధించి, ఏదో దూరపు బంధుత్వాన్ని పెల్లగించి, వరుసలు కట్టి, తామిద్దరికి ముడిపెట్టి—తేలికపడి నిట్టూర్చాడు. శంకరం—పార్వతి భార్యా భర్తలయ్యారు. కలలన్నీ కల్లలని తెలుసుకొని కఠిన సత్యాలతో కాలక్షేపం చేయసాగింది తానక్కడినుంచి.

రమ్యమైన వాడూ—ఒక
రథము తెచ్చినాడూ
ఎదురు చూడవమ్మా—నీ
బెదురు మానవమ్మా...

మళ్ళీ వినిపిస్తోంది అదే పాట.

పెళ్ళైన క్రొత్తలో, ఆ రేయిలోని ఆనందం—అందులోని ఆప్యాయత, అనురాగం, తనను ముగ్ధపరచి సంతృప్తినిచ్చాయి. అమాయకంగా ఆదరిస్తూ తనంటె ప్రాణంపెట్టే భర్తకన్నా స్త్రీకి క సంపదేముంటుంది. రెండు సంవత్సరాలు గడిచేసరికి పెద్దవాడు పుట్టాడు. ఆయన ఉద్యోగం స్థిరపడింది, అంత వరకు మనఃకేం లోటనిపించింది.

కాని, వాణ్ణి కని తను చాల నీరసించింది. రెండువందలు ఖర్చయ్యాక తాను మనిషయింది. అనారోగ్యమే అంతంత మాత్రమయితే ఆ పిల్లవాడి

పోషణ! వాడి పాలఖర్చు నెలకు ఇరవై. నెల జీతంలో ఏడవ వంతు, వానికిరోగాలు, మందులు, డాక్టరు బిల్లులతో ప్రాణం విసిగిపోయింది. కొడుకు పుట్టిన ఆనందం వాడి కొదోనెల వచ్చేసరికి హరించి పోయింది. అవును మరి. వచ్చిన ఆదాయ మంతా వాడి మందులఖర్చుకే సరిపో నప్పుడు ఇంకెక్కడ ఆనందం? నగా నట్రా కొన్నదూ లేదు. అనువైన చీర కొనాలంటె అశ్వమేథ యాగం...

ఆమెలో నిద్రాణమై ఉన్న ఊహలు తిరిగి మేల్కొన్నాయి. మోడైన ఆశలు తిరిగి చిగిర్చి ఆమె అంతరంగంలో తుఫాను గాలుల్ని వీచ సాగాయి. చక్కగా నమకూరిన సంసారాల్ని చూచినప్పుడల్లా ఆమెలో...వారి అదృష్టాలపై కల్గిన... అసూయ...అణచి ఉంచిన అసూయ ఉవ్వెత్తుగా పెల్లుబికింది. కడుపు నిండడం తప్ప సంతృప్తి నెరుగని సంసా రంపై అసహ్యం జనించింది. రక రకాల చీరలు కావాలని, నగలు కావా లని, లోటే లేక జీవితం పూలబాటలా సాగిపోవాలని, కోరుకున్న కోరికలన్నీ కోడె త్రాచులై పడగెత్తి కర్కోదు కరాళ నృత్యం చేస్తూ కసి తీర్చుకొంటు న్నాయి.

చిన్నప్పట్నించీ తనకూ ప్రక్కింటి ప్రమీలకు ప్రాణానికి ప్రాణంలాంటి స్నేహం. వాళ్ళనాన్నకు కలప వ్యాపారం. గవర్నమెంటు తరపున రోడ్లు వేయిం చడం, బ్రిడ్జీలు కట్టించడం వంటివి చేయిస్తాడట. నాకు ఊహ తెలిసింతర్వా తనే వాళ్ల నాన్న మా ప్రక్క పెంకు టిల్లుకొని డాబా వేయించడం, ఆ తర్వాత మేడ, చుట్టూ తోట, ఆ తర్వాత కారూ ... అయన్ని చూచినప్పు డెల్లా మా నాన్న ఊసూరని నిట్టూర్చేవాడు.

ప్రమీల స్నేహం తన దృష్టిలో ఆమెకో ఉన్నత స్థానాన్ని కల్పించి పెట్టింది. తను ప్రమీలతో వారానికో సారన్నా కారులో వెళ్లి క్రొత్తగా విడుద లైన సినిమాలు చూసొస్తుంది. ఐశ్వర్యం దగ్గర్నించి, చిన్న చెల్లి వరకూ తన అదృష్టానికి అసూయ పడే వారే.

వయసు పెద్దది

ఇక పండుగ పబ్బాలకు వాళ్లింట్లో జరిగే వైభవానికి తనను తానే మరచి, ఏదో పనిపెట్టుకొని అక్కడే గడిపేది. వాళ్లిల్లు వదిలి తను యింటికి రావడం స్వర్గాన్నించి నరకానికి పోవడమే. వార్ధక్యపు సహనానికి పడుచుదనపు పరవళ్లకు ప్రచ్ఛన్న యుద్ధం తమ యింట్లో నివాసం.

ప్రమీల అన్న ఒకతనెక్కడో దూర దేశంలో చదువంతా అయిపోయి, ఏదో చేస్తున్నాడట! మా నాన్న చెప్పించిన చదువు అతని చదువును, అతను చేస్తున్న పనిని ఊహించనే లేకపోయింది. అప్పు డప్పుడతను తమ ఊరు వచ్చినపుడు తమ వీధంతా అతన్ని ఒక మహా పురుషునిలా చూచేది. అతని చదువు, ఆస్తి, అంతస్తు...అన్నీ అతన్నధికుణ్ణి చేశాయి మరి!

అతను వచ్చినప్పుడల్లా తనకేదో అనిర్వచనీయమైన ఆనందం, ఉత్సాహం కలిగేవి. అతనుకూడ తమతో చనువుగా కబుర్లు చెప్తూ, సినిమాలకు, షికార్లకు తీసికెళ్తూ కల్పిస్తూండేవాడు. అయినా అతనిదృష్టి నాకర్షించాలనీ, అతని మెప్పు పొందాలని, ఏవేవో చేస్తేది తను. ఏవేవో మాట్లాడేది. ఎప్పుడన్నా అతను ప్రశంసిస్తే, ప్రశంసగా చూస్తే చాలు, గాలిలో తేలిపోయేది. అతని పెళ్లన్నప్పుడు...తన హృదయ మెలా కుమిలి కుమిలి కృశించి భస్మీపటలమైందో ... తనకు తెలుసు. అంతే! ప్రమీల ఎంత బ్రతిమాలినా పెళ్లికి వెళ్లలేక పోయింది. అతను కూడ ఎంతో బ్రతిమాలాడు. రానంటానికి చేత కాకపోయింది తనకు. నోరు తెరిస్తే మాట రాకుండ కట్టలెగిన వెల్లువలా ప్రవ హించేలా ఉంది తనలో దుఃఖం. నిండుగా నిండి గుండెచుట్టూ గడ్డ కట్టేసట్టుంది ఆ దుఃఖం. ముఖమంతా నవ్వు పులుము కొని, తలవంచి, అడ్డంగా ఆడించింది తను రాలేనని. అంతే

అతను పెళ్లై భార్యతో సహా వచ్చాడు ఇంటికి. అంతకాలంగా యింటికి రావడం యిష్టం కాకుండా వాళ్లింట్లో తిరిగి, వాళ్లింట్లోని తన స్థానాన్ని మహా అదృష్టంగా భావించినదాన్ని నాకా రోజు వాళ్లింటి కెళ్లాలనిగాని, క్రొత్త పెళ్లికూతుర్ని చూద్దామనిగాని అనిపించ లేదు తనకు. అమ్మతోబాటుగా భోజ నాని కెళ్లినపుడు ప్రమీల బలవంతాన లోనికి తీసికెళ్లి వాళ్లవదిన్ని పరిచయం చేసింది. ఆమెను చూసింతర్వాత తనకిక దుఃఖం ఆగలేదు. భోజనానికి ఉండలేక తిరిగొచ్చేసింది.

అతనెంత ఛాయగా ఉంటాడో ఆమె అంత నలుపు. అతనిదెంత తీరైన ఆకా రమో, ఆమె అంత అనాకారి. ఊళ్లో పిల్లలంతా ఎగతాళి చేస్తున్నారని, ఆ అమ్మాయి వీధిబడిలోనే స్వస్తి చెప్పిం దట చదువుకు. అయినా, అగర్భ శ్రీమం తుల ఆడపడుచు కనుక వసిబోగ్గయినా మాణిక్యంలా చెల్లిపోయింది.

వాళ్లకూ తమకూ ఎక్కడ సామ్యం? అందని పండ్లకు అర్రులు చాచినట్లు అతను తనను వరిస్తాడని ఆశించడ మేమిటి? తమకిద్దరకు పెళ్లు కానను కున్నా, ముడి పడుతుందని ఎవరను కున్నారు! ఎవరూ అనుకోనివి జరిగేందు కిదేమన్నా కల్పనా కావ్యమా? నెమ్మ దిగా తనను తనే సంతృప్తి పరచుకొంది.

తీర నప్పు డాశించడం అవివేకం, అపరాధమేమో కూడ. అతి యాసల్లో అగాధాల్లో అట్టడుగున పడి అలమటించే టప్పుడు, వృథాగా ఆందోళన చెందవలసి రావడమే...బహుశ సాంఘమేమో, నరక వేదనంటే అదేనేమో! ఏ. కోరికలే దుఃఖానికి మూలం... జీవితంలోని ఆశా మోహాలు భగవంతుని పరీక్షలోని చిక్కు ప్రశ్నలు ... అనుకొనేది ఓదార్పుకోసం చూస్తూ.

సరే రెండేళ్లాయి పుట్టాడు—అప్పటి వరకూ ఆమెల్లా కొత్తపార్టీసి సినిమా కెళ్లే వాళ్లమేమో, ఆ రెండు రూపాయ లుంటే వాడికి నాల్గురోజులు మందుకొస్తా యన్న ఆలోచనలా పుట్టాయి. అయిన స్థితి ఏమంత బాగా లేదు. ముస్తాబూ, మూలు లూ, వెళ్లి పగలంతా ఆఫీసులో చేసే ఛాకిరీకి నరసించి పోయాడు. సగ

జేబుల్లో జాస్తి కావడంవల్లనో ఏమో దగ్గు, ఆయాసం పట్టుకొని, నాలుగు వందలు వదిలినా వదల్లేదు. ఎక్సురేలనీ, రక్తపరీక్షలనీ, మాత్రలకు, ఇంజక్షన్లకూ పీల్చి పైగా నూరురూపాయలు ఏమాయ చేసి తగ్గుతుందని ధైర్యం చెప్పారు డాక్టరుగారు!

దరిద్రం తన వాళ్లనుకూడ దూరం చేస్తుంది. ఆ లేమిలో, కన్నతల్లి కాలేక కఠినశిలే అయింది తను. పిల్లలు జబ్బుతో మూలుగుతూంటే అసహ్యించుకొంది. భర్త బడలి యింటికొస్తే పాడు పీడ, అనుకొంది. ఈ బ్రతుకులే గోరీల బ్రతుకులని శపించుకొంది. ఆకలితో ఆవురుమంటూ దగ్గరకొచ్చిన పిల్లకు పాలు గుడుపలేని నిస్సహాయ స్థితిలో, పాలడబ్బా కొనలేని నికృష్ట పరిస్థితిలో, విసుగుకపడి కసితీర్చుకొని తన బలహీనం తను మరుగు పర్చుకొంది. కన్నకడుపులో ప్రేగులు కదిలినా, దగ్గరికి తీసిస్తే ఏం కావాలని మారాం చేస్తాడోనని భయపడి గుండెను బండ చేసుకొంది. కళ్లు ధారా పాతంగా వర్షిస్తున్నాయామెకు. అగని ఆవేగంతో వెక్కుతూ దుఃఖం దిగ మ్రింగింది. మ్రింగలేక ఉక్కిరి బిక్కిరయింది. ఆ పశ్చాత్తాపంలో ఉప్పొంగింది తల్లిప్రేమ. అప్రయత్నంగా చేతులు ప్రక్కలోనున్న పసివాడిని పుణికాయి. ఆ స్పర్శలో ఏదో క్షణికమైన ఆహ్లాదాన్ననుభవించిందది పార్వతి. ఆమె మనసులో ఏదో,. నైశ్చల్యం, నైర్మల్యం కలిగాయి. ఆలోచనలన్నీ అంతరించి పోయాయి. సర్వసృష్టి లయం పొంది పరమాత్మలో లీనమయినట్టయింది.

'రమ్యమైన వాడగా—ఒక
రథము తెచ్చినారు.' అంటూ విన్పించ సాగింది మళ్లీ. ఆమె సమాధి భగ్నమైంది. తిరిగి చేరుకొన్నాయి ఆమెలోని ఆలోచనలు.

ఆ వీధిలో పార్వతంటే అందరికీ ఏదో అభిమానం. ఆ వీధంతా కంచారిండ్లే. ఆ యిండ్లమధ్య చాలీ చాలని జీతంతో సాదువుగా, పదుగురా సంసారం చేసే ఆమె, సహనానికి సరైన ప్రతీకగా, సంతృప్తికి సరియైన ఉదాహరణగా ప్రతిష్ట సంపాదించింది. ఆమెకున్న ఆభరణమల్లా శీలమొక్కటే. అందుకే ఆ వీధంతా ఆమె నభిమానిస్తుంది. కష్టానికి సుఖానికి చేతగాకున్నా, మాటతోనైనా, అండగా ఉంటారామెకు. నాలుగ్గోడల మధ్య ఎలా ఉన్నా బయటి వారు చూచేందుకు తానొక ఆదర్శపరుని భార్య. ముగ్గురు బిడ్డల తల్లి. అలాంటి స్థితిలో...

ఎదురు చూడవమ్మ—నీ బెదురు మానవమ్మా... అంటోంది దూరంగా పాట. ఎక్కడో లౌడ్‌స్పీకర్లు బాగు చేసుకొంటున్నట్టున్నారు.


జీవితం ఒక మేడిపండు. కన్పించినంత నిగ్గుగా అన్పించదది. ఆ వీధిలో ఉన్న ప్రేమ ప్రఖ్యాతులు తన ఆశలు నెరవేర్చుతాయా? తనకూ వో యిల్లు, వాకిలి కావాలి. నగా నట్రా కావాలి. ముద్దూ ముచ్చట తీరాలి. వచ్చేది శ్రావణ మాసం, కాదు. తన కవమాసం. తలపుకొచ్చినప్పుడల్లా ఆక్రోశం. ఆమె గుండె వేగం హెచ్చింది. ఛీ. ఈ నికృష్టపు జీవితం తానసుభవించ లేదు. తనకిక విముక్తి కావాలి.

రుక్మిణమ్మా! రుక్మిణమ్మా!!
కృష్ణమూర్తితో నీవు
కులికవమ్మా!

మళ్లీ మొదటినుంచి విన్పించసాగింది పాట. పార్వతి ఆలోచనలన్నీ అటే సాగాయి. అది తనకు హెచ్చరిక కాదు గద! అవును. అదృష్టం వెన్నుతట్టి ప్రోత్సహిస్తోంది. తానిక బలహీనతలన్నీ అణచిపెట్టి అడుగు ముందుకు వేయాలి. సూటియైన చుట్టుతో తాను గమ్యం చేరుకోలేదు. ఇప్పటికే అలసిన తనకింక అంత ఓర్పు లేదు. ప్రమాదాన్ని దాటి దగ్గరి త్రోవనే సాగిపోవాలి. బరువు బాధ్యతలే కాక, బ్రతుకులో సౌఖ్యమూ, సంతోషమూ కూడ ఉన్నాయని తెలిసి, అవివేకంగా అశ్రద్ధ చేయడం...

ఆలోచనలతో తల దిమ్మెక్కిపోయింది. ఏదో అలసట ఆవహించింది. కనులు వాలిపోయాయప్రయత్నంగా. తనకు తెలీకుండానే నిద్రలోకి జారిపోయిందామె. ఆ కలత నిద్రలో ఏవేవో కలలు...తన నెవరో తరుముతున్నారు. భయంతో బలం కొద్దీ పరుగెత్తి పోతోంది...ఎవరో తనను ఆప్యాయంగా చేయందిచ్చి నడిపిస్తున్నారు...ఎదురుగా ప్రవాహం, అవతలికి వెళ్లాలి, కాలవ దాటేందుకు చిన్న కర్ర వంతెన, ప్రక్కన ఆసరాగా ఏమీలేదు, పట్టుకునేందుకు, దాటడానికి భయం వేసింది. అయినా ముందుకు నడిచి, అడుగులో అడుగు వేసుకొంటూ పోతోంది, క్రింద ప్రవాహం, నెమ్మదిగా అల్లి బిల్లి తిరుగుతూ సాగిపోతోంది, చటుక్కున కళ్లు తిరిగాయామెకా నీళ్లను చూడగానే. వెర్రికేకవేసి పడిపోయింది...కారుని బాక్ హవుస్‌లోకి ప్రవేశించబోయింది.

'అమ్మా!' నో బికారివెధవ వెంట వో పదేళ్ల పిల్ల...మొఖం చిట్లించుకొంటూ పోబోయింది తను.



'దిక్కులేని వాణ్ణమ్మా!' దీనంగా పలికాడా పిచ్చిగాడు. విసురుగా హాండ్ బాగ్ తెరిచి నిర్లక్ష్యంగా పారేసింది చేతి కొచ్చిన నోటు.

'డబ్బెందుకు తల్లీ...ఆకలిగా ఉంది. ...అన్నం పెట్టించండి ... నాల్రోజుల బట్టి అన్నం లేదమ్మా మా నాన్నకు.' అంటోందా పిల్ల. ఎవరో మంచి కుటుంబానికి చెందిన వాళ్ళలాగే ఉన్నారు పాపం!

తను నిర్విణ్ణురాలైపోయింది. డబ్బెందుకు తల్లీ!... డబ్బు కడుపు నింపుతుందా తల్లీ!...ఆమె చెవుల్లో మళ్ళీ మళ్ళీ ప్రతిధ్వనించాయి. ఆ కంఠస్వరం తనకు పరిచితమైందిగా తోచింది ... పూర్వ స్మృతులేవో కదిలాయామె మనసులో...పరీక్షగా చూసిందామె ఆ పిల్ల ముఖంలోకి...

ఆ పిల్ల...తన కుమార్తె శశికళ...

ఆ ప్రక్కనే తన భర్త...

ఒక్కసారిగా వీచుకుంది గాలి. ...కంపించింది. చేతి హాండ్ బ్యాగ్ కూలి మీద పడింది. ఆ గాలిలో పక్కు ...కాని నలిగిపోతోంది...

'అమ్మా!' బిగ్గరగా అరిచింది...

నిద్ర పట్టిపోయి కళ్ళు తెరిచిందామె నెమ్మదిగా. మూల్గుతూ, కాళ్ళు చేతులు విదిలిస్తూ అటూ యిటూ పొర్లుతూన్నట్లు గమనించి, ఒక్కసారిగా లేచి కూర్చుంది అయోమయంగా. మంచం మీద కూర్చుని తనవైపే తిరిగి, విభ్రాంతుడైనట్లు చూస్తున్నారాయన. ఆయన చేతిలో నోట్ల కట్టలు! అర్థంకాక తెల్లబోయి చూసిందామె.

వయసు చెడ్డది

'నీకోసమే పార్వతీ. నీకోరికలు తీరడానికి లంచం పట్టడం కన్న మార్గం కన్పించలేదు. నిజాయితీకి సుఖం లేదు పార్వతీ...' ఏదేదో అంటున్నారాయన. తనకేదేం వినిపించడం లేదు.

బయట కొద్దిదూరంలో కారు హారన్ మాత్రమే వినిపిస్తోంది ఉండి ఉండి. ఆమె హృదయం స్తంభించినట్లయింది. పిలుపు గుడ్లతో ఆ నోట్ల వంక అలాగే చూస్తుండిపోయింది. శంకరానికదేం అర్థం కాలేదు.

'పార్వతీ...ఏమిటి పార్వతీ...' కలలోలా వినిపిస్తోందాయన మాట. 'పార్వతీ...పార్వతీ' అంటూ ఆదుర్దాగా లేచివచ్చి దగ్గర కూర్చొని తనను చేతిలోకి తీసుకొన్నారు. తనకంతా తెలుస్తూనే ఉంది. కాని నోటమాట రావడం లేదు. ఏవో అదృశ్య హస్తాలు తన సర్వాంగాలూ నొక్కిపట్టాయి.

బయట కారు హారన్ వినిపిస్తోంది... మళ్ళీ...మళ్ళీ.

రమ్యమైన వాడవా—ఒక

రథము తెచ్చినాడవా.... అంటూ పాట దూరాన్నుంచి వినిపిస్తోంది.

'పార్వతీ! ఏమైనా పీడకల వచ్చిందా? అలా చూస్తావేం పార్వతీ!' ఆదుర్దాగా అంటున్నాడు భర్త.

ఆమె పిచ్చిదానిలా అస్థిరంగా అయోమయంగా చూస్తోంది నడి సవ్వడిలేని ఆ నిశిరేయిలో ఆ పాట...ఆ కారు హారన్...


ఇటు భర్త పిలుపు ఆమెను బలంగా తనవైపుకు ఆకర్షించుకొంటున్నాయి. ఆ తాకిడికి తాళలేని ఆమె హృదయం ఆవేగంగా...మరెంత ఆవేగంగా స్పందిస్తూ పరుగెత్తసాగింది, క్రమంగా ఉధృతమవుతున్న ఆ సంఘర్షణకామె వణికిపోతూ నొయ్యబారి, పిలుపు గుడ్లతో వాలిపోసాగింది. ఆత్రంగా ఆమెను తన చేతుల్లోకి తీసుకొని నెమ్మదిగా పరుండబెట్టి సైకిలు తీసుకొని బయటకు పరుగెత్తాడు శంకరం.

వాళ్ళ నాన్న అరుపులకు పిల్లలంతా లేచి కూర్చున్నారు. అంతా అయోమయంగా వుంది. వాళ్ళకు. అమ్మ! అంతవరకు బాగానే ఉండి, అందరికీ అన్నం పెట్టి, తాను తిని పడుకొన్న అమ్మకు ఆకస్మికంగా ఇంత జబ్బు రావడం వాళ్ళకు భయం కల్గించింది. తల్లి దగ్గరకు చేరి, తట్టి పిలుస్తూ పెద్దగా ఏడవసాగారు.

ఇంటిలో అవతలి వాటాల్లో వాళ్ళు మేలుకొని అక్కడకు చేరారు. కాని, పరిస్థితి అర్థంకాక చూస్తుండి పోయారు. ఇద్దరు వయసు మళ్ళిన స్త్రీలు మాత్రం తమకు తెలిసిన చిట్కాలు ప్రయోగించసాగారు.

ఓ అరగంట పోయాక డాక్టరును వెంటబెట్టుకొని ప్రవేశించాడు శంకరం. డాక్టరు పరీక్షించి, ఏవో ఇంజక్షన్లిచ్చాడు. కొద్దిసేపటితర్వాత కళ్ళు తెరిచింది పార్వతి. ఆమె చాలా బలహీనంగా ఉంది. కోలుకునేందుకు మందిస్తున్నాను, అయినా ఆమెనేమీ మాట్లాడనీయవద్దు' అన్నాడు డాక్టర్ మరో మందు సిరంజిలోకి ఎక్కిస్తూ.

కన్నీరు కారుస్తూ, ఏదో చెప్పాలని, బలహీనంగా పెదవులు విప్పబోతున్న పార్వతిని వారిస్తూ, 'నాకంతా తెలుసు పార్వతీ. ఇప్పుడేం చెప్పవద్దు'-అన్నాడు శంకరం తలవైపున కూర్చుని, ఆమె చెంపలు నిమురుతూ. 'అమ్మా!' అంటూ మంచంమీదకు చేరిన పిల్లలను హృదయానికి హత్తుకొందామె. ఉప్పొంగిన సంతృప్తి, సంతోషం ఆమె కళ్లల్లో ఉబికాయి. ప్రవహించే కన్నీటిని అరికడతా నెమ్మదిగా కళ్ళు మూసుకొందామె. ●





దేవుడు ఉన్నాడని - స ప్రమాణంగా పెద్దలు చెప్పినందువల్ల వున్నాడని నమ్ముతావేగాని కొందరికి మనస్సులో సందేహం ఉండనే వుంటుంది—దేవుడున్నాడా? లేడా? అని. ఆ సందేహం ఎలా తీరుతుంది?

మనకు కనబడనివాడు లేడని అనుకోవడం సహజమే! కాని—ఆలోచిస్తే—కనబడనంత మాత్రాన లేడని చెప్పడమూ సరికాదని తోస్తుంది.

సూర్యుడు అస్తమించి చీకటి వ్యాపించినకొద్దీ క్రమంగా ఆకాశంమీద చిన్నవీ, పెద్దవీ ఎన్నెన్నో నక్షత్రాలు కనబడతాయి, మిల మిల మెరుస్తూ. అవి పగటిపూట కనబడవు. అవి కనబడలేదనే కారణంవల్ల అవి పగలులేవని చెప్పగలమా? సూర్యుని వెలుగు ఆకాశంపైని వ్యాపించడంవల్ల ఆ వెలుగులో లీనమయిపోయి నక్షత్రాలు పగలు కానరాకుండా పోతున్నవి. ఈ విషయం అందరికీ తెలిసినదే కదా! అలాగే—అజ్ఞానం మన హృదయాకాశాన్ని ఆవరించినందువల్ల మనలోనే ఉండే దేవుడు మనకు కానరాకుండా పోతున్నాడు.

భగవంతుడు మన హృదయంలోనే వున్న సంగతి తెలుసుకోలేక ఆయనకోసం బయట వెతికితే ప్రయోజనం ఏమి వుంటుంది? నిదానంగా పరిశీలిస్తే మన అంతరంగంలోనే భగవంతుడు దర్శనమిస్తాడు.

ఒక వూళ్ళో ఒకడు ఉన్నాడు. అతనికి చుట్ట కాల్చడం అలవాటు. అగ్గిపెట్టె ఎప్పుడూ జుబ్బా జేబులో వుంటుంది. ఒకనాడు అర్ధరాత్రి సమయంలో అతనికి మెలకువ వచ్చింది, నిద్రలో. వెంటనే చుట్ట కాల్చాలని బుద్ధి పుట్టింది. అగ్గిపెట్టె కోసం జేబులు వెతికాడు. అది కనబడలేదు. చుట్ట కాల్చడం తప్పనిసరి అయింది. పొరుగింటికి వెళ్ళి అగ్గిపెట్టె అడుగుదామనుకున్నాడు. పొరుగువారికి నిద్రాభంగం కలిగితే తన కేమి? తన పని నెరవేరాలి గదా! అప్పుడు చీకటిగా వుండడంవల్ల అతడు తన పడక గదిలోవున్న దీపం పట్టుకొని పొరుగింటికి పోయి తలుపు తట్టి, అక్కడివారిని లేపాడు. వారు కంగారుపడి లేచివచ్చి తలుపు తీసి 'ఏమిటి విశేషం? అర్ధరాత్రివేళ ఎందుకు వచ్చావు?' అని అడిగారు. 'ఏమీ లేదు. చుట్ట కాల్చుకోవడానికి— ఎంత వెతికినా అగ్గిపెట్టె దొరకలేదు. అగ్గిపుల్ల కోసం మిమ్మల్ని లేపవలసి వచ్చింది. శ్రమ యిచ్చినందుకు క్షమించండి.' అన్నాడు.


వాడి మాటలకు వారు ఆశ్చర్యపోయారు.


'ఓయి పిచ్చివాడా! నీ దగ్గర అగ్గిపెట్టె లేకపోతేనేమి? దీపం వున్నది గదా! దానితో చుట్ట ముట్టించుకో వచ్చునే? అలా చెయ్యకుండా ఆ దీపం పట్టుకునే వచ్చి అగ్గిపుల్ల కోసం నిద్రా భంగం చేశావే! నీకంటె తెలివిలేనివాడు ఎవడైనా వున్నాడా?' అని వారు అన్నారు.

భగవంతుణ్ణి దర్శించే విషయంలో ఈ ఉదాహరణ చాలును. మనం మన హృదయంలో దివ్యజ్యోతివలె వెలుగుతున్న భగవంతుణ్ణి—మన అజ్ఞానంవల్ల చూడలేక—ఆయన ఎక్కడనో వున్నాడని అనుకుంటూ బయట వెతుకుతున్నాం.

తనలో వుండే దేవుణ్ణి చూడలేని అజ్ఞానులైన అంధులకు ఆయన బయట ఎక్కడ కనబడతాడు?

దేవుడు ఎక్కడో ఉన్నాడనుకోవడం పట్టి భ్రాంతి తప్ప మరేమవుతుంది?





జరిగిన కథ

సుధాకర్‌కి మగపిల్లాడు బాబ్జీ, ఆడపిల్ల మున్నీ వున్నారు. భార్య పోయింది. ఆ స్థానంలో లలిత వచ్చింది. రెండో పెళ్లివాడు అనగానే ఆమె అదితో అనేక రకాలుగా వూహించుకుంది. కాని, పెళ్ళయ్యాక ఆ అపోహ అంతా తొలిగిపోయింది. సుధాకర్ ఆమెని పువ్వుల్లో పెట్టుకుని పూజిస్తున్నాడు. జీవితం మధురంగా గడిచిపోతోంది. సుధాకర్ చెల్లెలు అరుణ చూడ్డానికని వాళ్లింటికి వచ్చింది. ఎంతయినా ఆడబిడ్డ కదా, ఆమె పేరు నిలబెట్టుకునే వెళ్లింది. పిల్లలిద్దరికీ తల్లి స్థానాన్ని పూర్తిగా నింపింది లలిత. సుధాకర్‌కి కావలసింది అదే. సుధాకర్ సంపాదన చాలకపోవడాన్ని గ్రహించి తనుకూడా ఉద్యోగంలో చేరింది లలిత. ఆ యింటికి ఆడపడుచుల రాకపోకలు, పెట్టుపోతలు ఎక్కువయ్యాయి.

6

మర్నాడు ఆదివారం. తీరికగా వంటపనిలోకి దిగింది లలిత. బాబ్జీ అందకుండా పారిపోతూంటే వాడితో సమానంగా పరిగెత్తి కబుర్లుచెప్పి మరిపిస్తూ స్నానం చేయించింది లత. మున్నీ మాత్రం బెరుకుగా చూస్తూ గోడకి ఆనుకుని నిలబడింది.

'హాయ్. బొండా. నువ్వు రా. నీకూ పోసేస్తాను.' అంటూ పిలిచింది లత.

'మా అమ్మాయిని బోండా అంటావా? నీలాగా బక్కగా ఊపిరి లేనట్టు వుండాలేమిటి?' అని సరదాగా పోట్లాటకి దిగాడు సుధాకర్.

'అవునవును, రబ్బరు బొంగులా వుండాలి, కూర్చుంటే లేవలేదు. మీ అమ్మాయిని ఎవడు చేసుకుంటాడో బెంగలా వుంది' అంది లత వెక్కిరిస్తూ.

'ఎవరూ చేసుకోకపోతే మీ తమ్ముడున్నాడుగా' అన్నాడు సుధాకర్ నవ్వుతూ.

'అదీ! అలా చెప్పండి బావగారూ. అందుకేనా మా తమ్ముడి చుట్టూ ఈ బోండా అంత వదలకుండా తిరుగుతోంది. ఊఁ. మీరూ ముందు ప్లాన్‌లోనే వున్నారన్నమాట. సరే అయితే. మా తమ్ముడికి కట్నం ఎంత యిస్తారు?' వియ్యాలవారి తీవి చూపిస్తూ అడిగింది.

కొత్తా పాత లేకుండా కలుపుగోలుగా మాట్లాడుతూ నవ్వుతూ నవ్విస్తూ అల్లరిచేసే చెల్లెలి మాటలు విని నవ్వుకుంది లలిత.

'సిటీ చూడటానికి మాతోపాటు నువ్వూ రావాలక్కా. ఎప్పుడూ యిల్లో అంటావు' లత చిరాకుపడుతూ పట్టుదలగా కూర్చుంది తమతోపాటు బయలుదేరమని.

లలిత అంగీకరించ లేదు. సుధాకర్ వినుక్కున్నాడు. 'కొందరు చకచకా పనులు చేసుకుంటారు. హుషారుగా బయట తిరిగి వస్తారు. ఉద్యోగంచేసే వాళ్లందరూ యిలాగే అవసోపాలు పడుతున్నారా? పిల్లలని తీసుకుని సరదాగా తిరిగిరారూ!'

వినిపించుకోనట్టే వంటింట్లోకి వెళ్ళిపోయింది లలిత. వెనుకే వస్తున్న చెల్లెలిని బతిమాలుతున్నట్టు అంది. 'మా ఆడపడుచు లిద్దరిలోనూ బావుండదని వెళ్లాను. అసలే తిరగలేక అలసిపోతూంటే పిల్లలు ఏడిపించుకు తింటారు. రావాలన్న సరదా వుంటే నేను రానా? బలవంతం చేయకు లతా. ఆయన కేకలు వేస్తారు. ఎందుకు వచ్చిన గొడవ? మీరు వెళ్లిరండి'

అక్క కళ్లల్లోకి లోతుగా చూసి నిట్టూర్చింది లత.

రాత్రి ఎనిమిది గంటలయ్యింది. పిల్లలని నిద్రపుచ్చి అలాగే పడుకుని నిద్రపోయింది లలిత. బయట తలుపు తట్టిన శబ్దం మంచి నిద్రలో వున్న ఆమెని లేపలేదు. చివరికి వినుగ్గా తలుపు బాదటంతో ఉలిక్కిపడి లేచి కళ్లు నలుపుకుంటూ తెరిచింది.

'ఎనిమిది అయ్యిందో లేదో ఏమిటా మొద్దు నిద్ర?' కోపంగా అడిగాడు సుధాకర్.

అలసిపోయిన తమ్ముడి ముఖంలోకి చూస్తూ 'ఎలా వుందిరా హైద్రాబాద్?' అని అడిగింది.

'తర్వాత తీరికగా పరామర్శిద్దువుగాని ముందు భోజనాలు వడ్డించు' షర్ట్ విడుస్తూ చిరాకు పడ్డాడు సుధాకర్.

ఏకాంగా వంటగదిలోకి వెళ్లిపోయింది లలిత.

'ఏమిటిది? తినమనే పెట్టావా? గొంతు దిగటం లేదు' రెండవ ముద్ద ఎత్తుతునే విసుక్కున్నాడు.

'బాగానే వుంది. దేనికేమయ్యిందని?' విస్మయంగా అడిగింది లత.

'మీ అక్క వంట కనుక నీకు బాగానే వుంటుందిలే. అయినా రాను రాను వంట యిలా ఏడుస్తోందేం?'

చెల్లెలూ తమ్ముడూ వచ్చారని రెండు మూడు రకాలు చేయాలి అనుకుంది లలిత పొయంకాలం. కాసే విపరీతంగా ఒళ్ళు నొప్పులతో బద్ధకంగా వుండి చెయ్యలేక మొక్కుబడిగా వంట అయ్యిందనిపించి అలాగే పడుకుని నిద్రపోయింది.

'ఈ కూడూ కూరా తినాలనే పెట్టావా? కూరలో అసలు ఉప్పు వేసావా? వండలేకపోతే చెప్పు. వంట మనిషిని కూడా పెడతాను' విసురుగా కంచం తోసేసి లేచి చెయ్యి కడుక్కున్నాడు.

లలితకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. తన చెల్లెలి ముందూ తమ్ముడి ముందు తనని చులకన చేయాలనా అతని ఉద్దేశం? తమ గురించి వాళ్ళేలా ఊహించుకుంటారో బావగారిమీద ఎంతటి చులకన అభిప్రాయం ఏర్పరుచుకుంటారో అన్న ఆలోచనయినా లేదేం ఈ మనిషికి!

తను కాపరానికి వచ్చిన కొత్తలో వంట సరిగ్గా కుదిరేది కాదు. అన్నం సరిగ్గా ఉడికేది కాదు ఒకోసారి. మాడు వాసన వచ్చేది. లేదా మెత్తగా పేస్టులా అయిపోయేది. కూర వూటకి ఒక రకంగా వుండేది. ఉప్పు తక్కువయితే కారం ఎక్కువయ్యేది. కాదు రెండూ ఎక్కువో తక్కువో అయ్యేవి. పులుపు సరిపోయేది కాదు. ఒకోసారి ముద్ద సరిగ్గా ఉడికేది కాదు. అయినా సర్దుకొని పోయేవాడు. యిదేం బ్రహ్మవిద్య. నాలుగు రోజులు పోతే బ్రహ్మాండంగా కుదురుతుంది అంటూ అనునయించే వాడు. అటువంటి సుధాకర్ ఒక్కపూట కూరలో ఉప్పు తక్కువయ్యిందని అన్నం కొద్దిగా బిరుసుగా వుందనీ సహించలేక పోతున్నాడు. ఎందుకింత మార్పు?

'అక్కా—మజ్జిగ' శ్రీను అడిగాడు.

'కొద్దిగా అన్నం పెట్టించుకో' వడ్డించబోతే వారిస్తూ గబగబా రెండు ముద్దలు తిని వెళ్ళిపోయాడు. పదిహేనేళ్ళవాడు వాడికున్నపాటి జ్ఞానం అయినా లేకపోయింది అతనికి! నిట్టూరుస్తూ చెల్లెలివైపు చూసింది.



వళ్ళోంలో గీతలు గీస్తూ ఏదో ఆలోచిస్తూ కూర్చుంది లత.

'అదేం తినటం లేదేం? నీకూ ఎక్కటం లేదా?' ఎంగిలి పళ్ళాలు తీస్తూ అడిగింది.

'నువ్వూ పెట్టుకో అక్కా యిద్దరం తిందాం' తలెత్తి చూస్తూ అంది లత.

గదిలో ఏదో విసిరివేసిన శబ్దం వినపడింది. లలిత అటు చూసి ముఖం తిప్పేసుకుంది. లత అటే చూస్తూ ఏదో అనబోయి ఊరుకుంది. శ్రీను తనకేమీ పట్టనట్టే ఒక దుప్పటి దిండూ తీసుకుని ముందు వరండాలో పడుకున్నాడు.

'నాకు నిద్ర వస్తోంది త్వరగా కానీ లతా' అంది ప్రక్కనే కూర్చుని కావలసినవి వడ్డిస్తూ.

'నువ్వూ వడ్డించుకో' కోపాన్ని అణచి పెట్టుకుంటూ అక్కముఖంలోకి చూసింది లత.

'తింటానులే నువ్వు కానీ' లలిత విసుక్కుంది. లత మాటలు పొడిగించకుండా నాలుగు మెతుకులు కొరికి 'తిన బుద్ధి కావటంలేదు' అంటూ చెయ్యి కడిగేసుకుంది.

వంటిల్లు సర్ది మస్ని తలకిందనుండీ దిండు తీసుకుని కిందవేసుకుని పడుకుంది లలిత.

అంతా చూస్తూవున్న లత నిట్టూరుస్తూ లేచివెళ్ళి మిగిలిన మజ్జిగ గ్లాస్‌లో పోసి తెచ్చి యిచ్చింది.

లలిత

'ఎందుకే యివన్నీ? ఒకపూట. తినకపోతే ఛస్తానా?' లతని చిరాకుగా చూసింది.

'యిప్పటికే సగం చచ్చి బ్రతుకుతున్నావు. యింకా తిండికూడా లేకుండా మాడితే రేపు లేచింది మొదలుపెట్టి చాకిరీ చేయటానికి ఓపిక వుండవద్దూ?' కటువుగా సమాధానం యిచ్చింది లత.

పడక గదివైపు ఒకసారి చూసి మౌనంగా గ్లాసు అందుకుంది లలిత.

ఒకరి ముఖాలు మరొకరు చూసుకోవటానికి యిష్టపడనట్టే యిద్దరూ చెరోవైపు ఒత్తిగిలి పడుకున్నారు. ఎవరి ఆలోచనలో వారు పలకరించుకోకుండా చాలా సేపటివరకు నిద్రపోలేదు.

తన కాపరాన్ని చూడటానికి వచ్చిన తన వాళ్ళముందు, తనకంటే చిన్నవాళ్ళ ముందు భర్త అసందర్భంగా చిరాకుపడి గొడవ చేయటంతో అవమానాభిమానాలతో కుమిలిపోతూ మొదటిసారిగా భర్తని అసహ్యించుకుంది.

తెల్లవారి ఎండమీద పడటంతో బద్ధకంగా లేచింది లత. సుధాకర్ అసలేమీ జరగనట్టే బావమరిదితో ఖబుర్లు చెబుతున్నాడు. అతను మామూలుగా పలకరించినా ముభావంగా ఊరుకుంది లత. బావమీద ఒకవిధమైన చులకన భావం ఏర్పడి అతనితో యిదివరలా మనసు విప్పి మాట్లాడలేక పోయింది. అక్కా-బావ మామూలుగా మాట్లాడుకుంటున్నా అది చాలా అసహజంగా తెచ్చిపెట్టుకున్న అభిమానంతో మాట్లాడు కుంటున్నట్టు అనిపించింది.

సాయంకాలం పర్మిషన్ తీసుకుని రోజుకంటే ఒక గంటముందు వచ్చింది లలిత. మరో పావుగంటలోనే సుధాకర్ వస్తూనే 'పిక్చర్‌కి టైమవుతుంది త్వరగా తెమలండి' అంటూ హడావుడి చేసాడు.

లత ఒప్పుకోలేదు 'సినిమా చూడాలన్న ఆసక్తి నాకేమీ లేదు. అయినా మా ఊళ్ళో చూడటంలేదా ఏమిటి? యిక్కడ అనవసరంగా ఇంతింత టిక్కెట్లు పెట్టి బస్సులు మారివెళ్ళి చూసేదేమిటి?' అంది.

'మీకోసం కాదులేవే నాకే చూడాలని వుంది. చాలా రోజులయ్యింది కూడా. మంచిదానివి లేచి త్వరగా తయారవ్వు' లలిత బలవంతం చేయబోయింది.

లత తేలికగా నవ్వేసింది 'నీ కంత సరదాగా వుంటే తర్వాత మీ రిద్దరూ వెళుదురు గానీలే. అసలు మనం మాట్లాడుకున్నట్టే లేదు. రోజూ హడావుడిగా పనిచేసుకుని పరిగెత్తటంతోనే నీకు సరిపోతోంది. హాయిగా కూర్చుని ఖబుర్లు చెప్పుకుందాం' అంటూ రానని భీష్మించుకుని కూర్చుంది.

కాఫీతాగి శ్రీనుని పిల్లలని తీసుకుని వెళ్ళాడు సుధాకర్.

లలిత ప్రాణ స్నేహితురాలు విమలాదేవి వాళ్ళ ట్రాన్స్‌ఫర్ గురించి ప్రక్కింటివాళ్ళ కొత్త కోడలు గురించి ఎదురింటావిడ చేయించుకున్న నెక్లెస్ గురించి ఖబుర్లు చెబుతున్న లత హఠాత్తుగా అంది.

'నిన్ను చూస్తే నాకేమీ బావుండ లేదక్కా' అని.

చెల్లెలు ఎప్పుడో అలాంటిమాట ఏదో అనేస్తుందని లోలోపల భయపడుతున్న లలిత కొద్దిగా ఉలిక్కిపడింది.

'బావని చేసుకోవటంలో నువ్వు తొందరపడ్డావు. అప్పుడే నేను మొత్తుకో లేదూ? అయినా అంత పిరికితనం వుంటే ఈ కాలంలో సుఖపడలేరక్కా. ఎవడో



కేద్దు కట్నం లేకుండా వచ్చిందే చాలని అమ్మా నాన్నా అనుకున్నారు. యిన్ని ఏళ్ళుగా ఎదురుచూసి విసిగెత్తిపోయి అభిమానంతో దెబ్బతిని నువ్వు అంగీకరించావు. పెళ్ళికాకపోతే నువ్వు బ్రతకలేక పోయేదానివా? హాస్టల్లో చేరి నా సంపాదనతో నేను బ్రతుకుతాను. నాకు నచ్చినవాడు నన్ను కావాలని ముందుకువస్తే అప్పుడే పెళ్ళి చేసుకుంటాను అని ధైర్యంగా అనలేకపోయావు.'

'యిప్పు డేమయ్యిందని?'

అత కొద్దిగా ఆశ్చర్యంగా మరింత కోపంగా చూసింది.

'నా కింతే రాసి పెట్టి వుంది. నా అదృష్టం యింతే అని ఖర్మకి వదిలిపెట్టి బ్రతికే కాలం కాదక్కా యిది. వివాహం అంటే ఏమిటి! నూరేళ్ళపంట అంటారేకానీ ఆ మాటలో అర్థం తెలుసా ఏళ్ళకి? నీ సంసార జీవితం ఎంత అందంగా వుందో కనపడుతూనే వుందిగా.

'నీకు కోపం వచ్చినాసరే బావని చేసుకోవటంలో చాలా పొరపాటు పడ్డావు అక్కా. యిద్దరు పిల్లలు, చాలీ చాలని జీతం, ఎక్కడో మూల చుట్టం మునలాయనకి చాకిరీ ఏమిటది? బండచాకిరీ చేయటానికి మాటలు పడటానికే పెళ్ళి చేసుకున్నావా? యింత చేసినా కాస్త మంచి అయినా కృతజ్ఞత అయినా వుందా మనుష్యులకి?' కసిగా అంది.

'అన్నీ తెలిసివుండి కూడా నువ్విలా అంటే నేనేం చెప్పను లతా? నా పెళ్ళికి పూర్వం నాన్నకి మనశ్శాంతి వుండేదా? అమ్మ ప్రతిమాటకి ముందు ఎలా నెను క్కునేది సాధించేది నే నెలా మరిచిపోతాను? వాళ్ళకి నామీద ప్రేమలేకనా?'

'అవునక్కా వాళ్ళ గుండెలమీద బరువు దించావు. చెల్లెళ్ళు పెళ్ళిళ్ళు కావటానికి నువ్వు అడ్డు రాకూడదనుకున్నావు. నీ ఆశలూ కోరికలూ అన్నిటినీ మరిచిపోయి యిల్లాలి వయ్యావు. సమస్యలు శాశ్వతం కాదక్కా. జీవితాంతం బాధపడేది నువ్వా యింకా ఎవరయినానా?'

'నీకు తెలియదు లతా ప్రతి సంసారంలోనూ యిలాంటి చిన్న చిన్నవి

అక్షయ తూణీరం


కార్టూను గేయాలు

*** శిశిర ***

(గత సంచిక తరువాయి)

33. నవలావళి నవలల్లో
నవత లేక పోదనుటకు
వేదవ్యాయ విస్మృతాక్షి
రచనలొకటి రెండు సాక్షి.






34. గోరంతలు కొండంతలు
చేయు నేర్పుగల కాంతలు
చిన్న కథలు సరిపోవని
దించెత్తిరి నవలపైని.

35. పాత చెరుకు - కొత్త పేరు
పాడిందే పన్ను మోరు
వీర మెత్తు లేదు నెన్ను
కుక్కగొడుగు మేగజెన్ను.

(ఇంకావుంది)



తప్పక్షే'

లత కోపంగా ఏదో అనబోయి తనని తాను నిగ్రహించుకుంది. నెమ్మదిగా లలిత సంభాషణ మార్చింది.

నువ్వెంత అంటే నువ్వెంత అని ఎదురుతిరిగి పోట్లాడే చెల్లెలు ఈ కొద్ది రోజులలోకే ఎంతగా మారిపోయింది? తన గురించి తన సంసారం గురించి ఎంతగా బాధపడుతోంది!

యింట్లో ప్రతి చిన్న విషయానికి తగాదా పెట్టుకుని కూర్చునే లత తన కోసం ప్రాణం పెడుతోంది. తోడబుట్టిన వారి అనురాగం మమత ఎంత గొప్పవి!

లలిత ఆలోచన మధ్య విస్మయంగా చెల్లెలిని చూసింది.

'నీతో ఒక విషయం చెప్పాలక్కా' సంకోచంగా అంది లత.

వాల్చుకున్న ఆ కనురెప్పలు బిడియంతో భయంతో చెప్పలేక తడబడుతున్న చెల్లెల్ని అనుమానంగా చూసింది.

'మా రేణూ లేదూ వాళ్ల అన్నయ్య...' అక్క ముఖంలోకి చూస్తూ ఆగిపోయింది.

'ఊఁ. వాళ్ల అన్నయ్య?' లలిత స్వరంలో ఎన్నో ప్రశ్నలు అనుమానాలు.

లత చూపులు మరల్చుకుంది. దూరాన ఎక్కడో చూస్తూ ఊపిరి బిగపట్టుకుని చెప్పేసింది. 'పెళ్లి చేసుకుంటానన్నారు.'

'ఎప్పుడు?' అప్రయత్నంగా అడిగింది.

'ఏమిటా తెలివి తక్కువ ప్రశ్న' అన్నట్టు చూసింది లత.

లలితకి నెమ్మదిగా అర్థమయ్యింది. రేణుక అన్నయ్య హౌస్ సర్జన్, అని తెలుసు. ఆ పైన కథ తను ఊహించుకోగలదు.

'అమ్మా నాన్నా ఒప్పుకుంటారా?' చాలాసేపటికి తేరుకుని అడిగింది.

లత మాట్లాడలేదు.

'అసలు వాళ్లకి తెలుసా?'

తెలియదన్నట్టు తల ఊపింది.

సెలవకాలం సెలవులో రాకుండా యిప్పుడు పరీక్షల ముందు చదువుకోకుండా సెలవ యున్నాయంటూ వచ్చిన చెల్లెలి రాకకి కారణం అర్థమయ్యింది లలితకి. విస్మ

యంగా లత ముఖంలోకి చూస్తూ వుండి పోయింది.

ఇబ్బందిగా కదిలింది లత. కొద్ది క్షణాల తర్వాత నిదానంగా అంది 'కులాంతర వివాహం కనుక ఎవ్వరూ ఒప్పుకోరని నాకు తెలుసు. చెల్లాయి లిద్దరి పెళ్ళిళ్ళకి కష్టమవుతుందేమో నావలన అన్న భయం నాకు వుంది. కానీ నా ఆశలూ కోరికలని చంపుకుని తక్కువ కట్నంలో దొరికినవాడిని నాన్న తీసుకు వస్తే నేను పెళ్ళిచేసుకోలేనక్కా. నాకు ఉద్యోగం చేయటం యిష్టం లేదు. నీ అనుభవాలు చూస్తుంటే నాకు చాలా భయం వేస్తోంది కూడా. రేణుక వాళ్ళ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఎటువంటి వాళ్లో ఈ మూడేళ్ళనుండి నాకు తెలుసు. వాళ్ళ అభిరుచులు అభిప్రాయాలు మంచి చెడులన్నీ పూర్తిగా తెలుసు. అన్నిటినీ మించి అతను నామీద చాలా అభిమానం పెంచుకున్నారు. ఎవరో ముక్కూ ముఖం ఎరుగని వ్యక్తిని చేసుకుని ఆ తరువాత అభిప్రాయాలు సరిపడక బాధపడేకంటే మనసుకి నచ్చిన వ్యక్తిని అందునా నన్ను యిష్టపడి నేనే కావాలని పట్టుబట్టి కూర్చున్న అతన్ని కాదని ఎందుకనాలి?

'కులం ఒకటి కాకపోవటమే కదా అభ్యంతరం? కొద్ది రోజులు అమ్మా వాళ్ళు బాధపడతారు. ఆ తర్వాత అందరూ మరిచిపోవచ్చు. ఈ రోజులలో యిదేమీ వింతకాదు. చెల్లాయిల పెళ్ళి యిప్పటి మాట కాదు. యింకా నేనెందుకు భయపడాలి? రేణు వాళ్ళ నాన్నగారు మొదట్లో కాదు కూడదంటే తక్షణమే యింట్లోనుండి వేరే వెళ్ళిపోయి రిజిష్టర్ మారేజ్ చేసుకుంటానన్నారు అతను. వాళ్ళ అమ్మగారికి నేనంటే మొదటినుండీ యిష్టమే. కులం ఒకటి కాదన్నా సరిపెట్టుకున్నారు. రేణు పెళ్ళి అయ్యాక చేసుకోమని ఒక షరతుపెట్టి చివరికి అంగీకరించారు వాళ్ళ నాన్నగారు.

'రేణుకి సంబంధాలు వస్తున్నాయి. ఒకటి దాదాపు ఖాయం అయినట్టే. నా పరీక్షలు కాగానే పెళ్ళి చేసుకుని వేరే కాపురం పెట్టాలంటున్నారు. అప్పటికి

క్లాస్ వచ్చేస్తే అయిపోతుంది. ఎక్కడో ఉద్యోగంకూడా వస్తుంది.

ఎలాంటి తొట్రుపాటూ లేకుండా చెల్లెలు చెబుతోంటే బొమ్మలా కూర్చుని వింటూ వుండిపోయింది లలిత. తన కళ్ళముందు పుట్టి పెరిగిన చెల్లెలు ఎంతగా ఎదిగిపోయింది? తనకి కావలసిన దేమిటో స్వయంగా నిర్ణయించుకుని ధైర్యంగా సంపాదించుకుంటుంది. జీవితాన్ని పంచుకోవలసిన భాగస్వామిని ఎన్నుకుంది. కన్నవారు కాదు పొమ్మన్నా అధైర్యపడిపోక కొత్త జీవితాన్ని ప్రారంభించటానికి సిద్ధపడుతోంది!

బి. ఏ. మొదటి సంవత్సరంలోనే రేణుకతో స్నేహం బలంగా అల్లుకుంది. వాళ్ళ అన్నయ్య మురళితో పరిచయం ప్రేమగా మారి ఎంతకాలం అయ్యిందో. ఆ ప్రేమ ఎంత ఎరకూ పెరిగిందో! ఎన్నెన్నో సందేహాలు. కానీ ఎలా అడగాలో తోచలేదు లలితకి.


అక్క మనస్సు గ్రహించిన దానిలా లత సమాధానం చెప్పింది. 'రేణు వాళ్ళింటికి వెళ్ళినప్పుడు అతనితో కూడా మాట్లాడే దాన్ని. ఈ రెండు సంవత్సరాలు చనువుగా ఎన్నెన్నో విషయాలు గురించి వాదించుకునే వాళ్ళం. కాని ఈ సంవత్సరం మొదటినుండీ అతని ప్రవర్తనలో మార్పు కనిపించింది. రేణు కూడా కావాలనే మా యిద్దర్నీ ఒంటరిగా

లలిత

వదిలి పని వంకతో వెళ్ళిపోయేది. సినిమాలకి వెళ్ళినా ముగ్గురం వెళ్ళేవాళ్ళం. ఎన్నడయినా అసభ్యంగా అతను ప్రవర్తించలేదు. కథలలో సినిమాలలో లాగా డైలాగులు అప్పచెప్పలేదు. ముఖ్యంగా అదే నా కెంతగానో నచ్చింది. ఒకవేళ ఈ పెళ్ళి ఏ కారణం వలనయినా ఆగిపోతే బాధపడతాం కానీ బ్రతుకలేమని వాపోము. కానీ ఆ అసంతృప్తి మా జీవితాంతం మమ్మల్ని వెంటాడుతుందేమో! అయినా అనుకోని విధంగా వచ్చిన యింత మంచి అవకాశాన్ని నే నెందుకు వదులుకోవాలక్కా?'

అవును. ఎందుకు వదులుకోవాలి? కన్నవారికి భయపడి లేదా వాళ్ళచేత మంచిదని పొగిడించుకోవాలనా? పసివాళ్ళయిన చెల్లాయిల భవిష్యత్తు గురించి అంచనాలు వేసుకుంటూ తన జీవితాన్ని నాశనం చేసుకోమనటం సమంజసమా? కుటుంబానికి మచ్చ వస్తుందని పరువు ప్రతిష్ఠల కోసం ప్రాకులాడటానికి అంత చేయరాని పనేమీ చేయటం లేదుగా!

కన్నె మనసు బంగారు కలలో కరిగిపోతూ కోరికల వేడిలో చేసుకున్న నిర్ణయం కాదు. దూరదృష్టితో ఆలోచిస్తూ. మమతలు పెంచుకున్న మనసులు హద్దులు మీరకుండా శాశ్వతంగా



ఒకటి కావాలని అనుకుంటున్నారు. లతకి యింతకుమించి మంచి సంబంధం తేలేరు నాన్న. ఒకవేళ అదృష్టవశాత్తూ వచ్చినా మురళిని ప్రేమిస్తున్నంత గాఢంగా అతన్ని అభిమానించలేకపోవచ్చు. లత నిర్ణయాన్ని కాదని ఎందుకు అనాలి?

'నిన్ను చూస్తూవుంటే చాలా ఆశ్చర్యంగా వుంటదమ్మా. కానీ చాలా సంతోషంగా కూడా వుంది. నిజంగా నిన్ను అభినందిస్తున్నాను' ఆప్యాయంగా చెల్లెలి చెయ్యి నొక్కింది.

లత కన్నులలో ఆనందం, తృప్తి కృతజ్ఞత తొంగి చూసాయి.

'నువ్వు కాదనవనే ధైర్యం నాకుంది అక్కా. పరీక్షలు అయ్యేవరకూ అమ్మా వాళ్ళకి చెప్పను. చెబితే ఆ గొడవలలో నాకు చదువు సాగదు. బావకి కూడా అప్పుడే చెప్పవద్దు' అంది.

రెండు రోజులుకాగానే లత ప్రయాణం అయ్యింది.

'అప్పుడే ఏం తొందర? యింకో నాలుగురోజులయ్యాక వెళుదువుగానీ' అంటూ అభ్యంతరం చెప్పబోయాడు సుధాకర్.

'యింకా ఎందుకు బావా? చూడవలసినవన్నీ చూసాంగా.'

ఆ మాటల్లో వ్యంగ్యం అర్థమయ్యింది సుధాకర్‌కి.

'అంటే?' అని రెట్టించాడు.

'మా అక్కయ్యని చూడాలని వచ్చాం. యింకా చాలనే చూసాముకదా వెళతాం' అంది లత కైపెళుసుగా.

చెల్లెలి మనస్సు ఎంతగా బాధపడిందో లలితకి తెలుసు. భర్తకి కోపం వచ్చి ఏమాట అనేస్తాడో అన్న భయంతో చెల్లెలిని లోపలికి పిలిచింది.

లలిత ఎంతగా బ్రతిమాలినా బలవంతం చేసినా కోప్పడినా యింకో నాలుగురోజులుండటానికి లత ఒప్పుకోలేదు. పరీక్షలు దగ్గర పడుతున్నాయి, చదువుకోవాలి మళ్ళీ కాలేజి తెరుస్తారు అంటూ పట్టుదలగా ప్రయాణమైంది. మౌనంగా వినటమే తప్ప ఎక్కువగా మాట్లాడటం అలవాటులేని శ్రీను అభ్యంతరం చెప్పలేదు.

'యిక్కడ ఆ రాత్రి జరిగినది మరిచిపో. ఎప్పుడో కోపం వచ్చినప్పుడు నాలుగు మాటలు అన్నా మీ బావ మామూలుగా బాగానే చూసుకుంటారు. నేను సుఖంగా ఆరోగ్యంగానే వున్నానని చెప్పు అమ్మతో. అంతకుమించి ఒక్కమాటకూడా చెప్పవద్దు. నామీద ఒట్టు' అంటూ చెల్లెలు చేతిలో సూట్‌కేస్ అడుగున దాచిపెట్టిన అయిదు రూపాయల నోటు పెట్టింది. 'హైద్రాబాదులో మంచి గాజులుంటాయని పేరు. రాళ్ళగాజులు కొందామని అనుకున్నాను. కనీసం అవన్నా కొనిపెట్టలేకపోయాను. యింటికి వెళ్ళాక నువ్వు కొనుక్కో' యినే నేను పెట్టకలిగే చీరలూ సారెలూ అన్ని కానుకలూను'అంది కన్నీళ్లతో.

'చిన్న పిల్లనా ఏమిటి?' అంటూ లత తీసుకోలేదు.

'నన్ను చిన్నబుచ్చకు లతా. నీకేమయినా చీరలు పెట్టానా? యింకేమయినా కొనివ్వ కలిగానా?' రుద్ధ కంఠంతో అంది.

'అయిన వాళ్ళం చూడాలని వస్తే సంతోషపడాలి కానీ అవీ యివీ పెట్టలేదని బాధపడకూడదక్కా. పెట్టుపోతలు వేడుకగా పెట్టుకునే కాలం కాదిది. అయినా పరాయి వాళ్ళమా? నాకు పెట్టలేదని నువ్వు చిన్నబుచ్చుకోవటం ఏమిటి? యిలాగయితే అసలెవరమూ రాము' అనునయంగా అంది.

'ఏమీ పెట్టలేం. టికెట్ అయినా కొనండి' అంది భర్తని చాటుగా పిలిచి.

'అంటే?' సుధాకర్ కనుబొమలు ముడిపడ్డాయి. 'నీ సంపాదన నీ యిష్టం. నీ వాళ్ళకి పెట్టుకుంటానంటే కాదనటానికి నేనెవడిని?'

అతనెందుకు అలా మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు లలితకి. నెలాఖరు యింట్లో పైసా లేదు. స్నేహితుడి దగ్గర అలవాటు ప్రకారం అప్పు చేసాడని తెలుసు కనుక టిక్కెట్టు కొనివ్వమనటం తప్పా? తన సంపాదనంతా కన్నవారికి దోచిపెడుతోంది కనుకనే రాక రాక వచ్చిన చెల్లెలుకి జాకెటుగుడ్డ అయినా పెట్టలేకపోయింది. తన సంపాదన తనిష్టం వచ్చినట్టు ఖర్చు పెట్టుకుంటే బాగానే వుండేది. ఆడపడుచులకి చీరలు పెట్టేవాడు. స్నేహితులకి డిన్నర్లూ సినిమాలంటూ జల్సా చేసేవాడు. అవన్నీ తను అడగలేదూ?

'టైమవుతోంది. వెళ్ళండి' పొడిగించకుండా అవతలకి వెళ్ళిపోయింది.

చెల్లాయి అమ్మడూ రిక్షా ఎక్కుతూ వుంటే లలితకి కన్నీళ్ళు ఆగలేదు. మాట్లాడడానికి గొంతు పెగలలేదు.

'వెళ్ళివస్తాం అక్కా. బావగారూ వీలు చూసుకొని యిద్దరూ రండి' శ్రీను సెలవు తీసుకుంటూ అన్నాడు.

(ఇంకా వుంది)

దారిగన్నట్టు

పిశుపాటి ఉమామహేశ్వరమ్



'శేఖరం లేడాండీ'

మెట్లెక్కుతూన్న రాంబాబుని చూడగానే రుక్మిణమ్మగారి మొహంలో వెయ్యి వోల్టుల ప్రకాశం నిండింది.

'సమయానికి వచ్చావు నాయనా! వాడవాళ్లో లేడు. క్యాంపు కెళ్లాడు. నిన్ననే రావలసింది. రాలేదు. ఇవ్వాడే కోడలికి నెప్పులు మొదలైనాయి. దిక్కుతోచని సమయంలో దేముళ్లాగా వచ్చావు'

ఆవిడ కంఠంలో తనని చూసిన ఆనందంకన్నా, కోడలు విషయంలోని కంగారు ఎక్కువగా ధ్వనించడంతో రాంబాబుగుడా కొద్ది కంగారుపడ్డాడు.

'నువ్వూళ్లో ఉన్నావని ఒక్క ముక్కైనా చెప్పిపోలేదు వాడు. కబురు చేసుందును'

'లేదండీ! వారం రోజులైంది నేను మా వూరువెళ్లి ఇప్పుడే బస్సు దిగాను. ఇంకా రూంకిగూడా పోలేదు. దోవేకదా పిడున్నాడేమో చూసి పోదామని...'

లోపల్నించి కేకలాంటి మూలుగొకటి వినబడింది.

రుక్మిణమ్మగారు వెంటనే వెనక్కి తిరిగి 'కాస్త లోనికిరా నాయనా' అంటూ వెళ్లిపోయింది.

రాంబాబు లోపలికి నడిచాడు.

లోపలి వేపునించి నలుగురైదుగురి కంఠాలు వినవస్తున్నాయి.

'సందేహం లేదు. పురిటి నొప్పులే. రంగమ్మనైనా పిలిపించండి'

ఒకామె తొందర జేస్తోంది.

మరు నిముషం రుక్మిణమ్మగారు హాల్లోకొచ్చింది. భయమూ, కంగారూ, కర్తవ్య విమూఢతా ఆమె మొహంలో గూడుకట్టుకు నున్నాయి.

'కాస్త మంత్రసానిని పిలుచుకురావాలి బాబూ'

'ఎక్కడండీ ఇల్లు?'

ముందామె గుర్తులు చెప్పింది. శేఖరం స్కైకిల్ కే వెతికేసరికి రెండుమూడు నిముషాలు పట్టింది. ఇక్కడ మాయమై అక్కడ ప్రత్యక్షమైనంత ఊపులో రంగమ్మ ఇంటిముందు వాలాడు రాంబాబు.

ఆమెను నిద్రలేపి మత్తు వదిలించి తీసుకు వచ్చేసరికి అరగంట దాటింది.

ఈ లోపల నెప్పుల ఉధృతం మరింత ఎక్కువైంది కళ్యాణికి.

'హాల్లో — పచార్లు చేస్తున్నాడు రాంబాబు.

లోపలి నుంచి వస్తోంది కళ్యాణి వేస్తున్న ఆర్తనాదాలు వింటున్నకొద్దీ అతనికేదో కంగారుపుట్టింది. జ్ఞానం తెలిసాక స్త్రీ పురిటిబాధ ఇంత క్లోజప్పులో చూడ్డం ఇదే మొదటిసారి.

రాంబాబు తల్లిదండ్రులకు ఏకైక పుత్రుడు.

కనీసం అక్కా చెల్లెళ్ళైనా లేక పోవడం మూలాన ఇటువంటి అనుభవం ఇంతవరకూ అతని అనుభవంలోకి రాలేదు.

'ఈ మాత్రం దానికే కంగారు చేస్తే ఏమిటమ్మా! కాస్త ఓర్చుకోలేవూ.'

అవతల ఆమె అంత నరకయాతన అనుభవిస్తుంటే రంగమ్మ కంఠం అంత హాపీగా ఎలా ఉండగలిగిందో!

రాంబాబు పచార్లు ఆపలేదు. మనస్సులో ఆతృత హెచ్చింది.

రంగమ్మ కంఠం తారస్థాయిలో వినిపిస్తోంది.

'ఏ డాక్టరుకీ చూపించకుండా ఎలా ఉన్నారమ్మా! నావల్లకాదు. హాస్పిటల్‌కి తీసుకుపొండి.'

అవతలివాళ్ల బాధని గమనించిన చిహ్నాలు రవ్వమాత్రంగా కూడా లేవు ఆమె కంఠంలో.

రెండు మూడు నిముషాలు గడిచాక కొంగుకి చేతులు తుడుచుకుంటూ ఇవతలికి వచ్చింది రంగమ్మ.

పరధ్యాన్నంగా పచార్లు చేస్తున్న రాంబాబు గబగబా ఎదురెళ్ళి 'ఏంపిల్ల' అనడిగాడు.

రాంబాబు వంక విచిత్రంగా చూసి నవ్వి అన్నది రంగమ్మ.

'అంత తొందరేంటయ్యా బాబూ. [illegible] పురిటాళ్ళు! ముందు హాస్పిటల్‌కి తీస్కెళ్ళండి.'

'హాస్పిటల్! ఆమె నా భార్యకాదు' ఈ మాటలు రాంబాబు నోటిలోనే ఉండి పోయాయి.

ముందుగానే తయారుగా ఉన్నారు రుక్మిణమ్మగారు.

'హాస్పిటల్‌కు వెళ్ళాలట బాబూ.'

'రిక్షా డబ్బు ఇప్పించండి.'

ఫీ[illegible] [illegible] [illegible] కోసం వచ్చింది రాంబాబుకి.

మాట్లాడకుండా డబ్బు ఇచ్చాడు.

రంగమ్మ వెళ్ళిపోయింది.

రాంబాబు రిక్షా పిలుచుకు వచ్చేసరికి రుక్మిణమ్మగారు అన్నీ సర్దుకుని రెడీగా ఉన్నారు.

కళ్యాణి నిలువలేకపోతోంది.

రాంబాబు కడుపులో దేవినట్లయింది.

వెంటనే ఆమెనుంచి చూపులు తప్పించుకున్నాడు.

కడుపుతో ఉన్న వాళ్ళని చూడాలంటే రాంబాబుకి భయం, అసహ్యం. చిరాకు.

ఇల్లు తాళంవేసి వారి వెనకే బయల్దేరాడు సైకిల్ మీద.

హాస్పిటల్ చేరారు.

రుక్మిణమ్మగారికి మెటర్నిటీ వార్డు చూపించి బయటకు వచ్చి కూర్చున్నాడు రాంబాబు.

బయట ఇంకా నలుగురైదుగురు ఉన్నారు.

రాంబాబుకి అంతా కొత్తగా ఉంది. ఎప్పుడూ హాస్పిటల్లో కాలుపెట్టి ఎరగడు. అంతమంది గర్భిణీ స్త్రీలను ఒకచోట చూసి, వాళ్ళ ఆక్రందనల్ని వినేసరికి గుండె ఆగినంత పనైంది.

వెంటనే వెనక్కి పరిగెట్టుకొచ్చేశాడు.

పక్కనున్న ముసలాయన అంటున్నాడు.

'మూడ్రోజుల్నుంచి ఇక్కడే పడిగాపులు పడి కూర్చున్నాము. ఇంతవరకూ పురుడు రాలేదు. విషయమేమిటంటే చెప్పరు. రెప్ప వాలకముందే రెండొందలు ఖర్చయ్యాయి. భగవంతుడేంచేస్తున్నాడో!'

ఆ మాటలు వింటుంటే రాంబాబు భయం ద్విగుణీకృతమయింది.

'కళ్యాణి కూడా మూడ్రోజులపాటు నెప్పులు పడుతూ అలానే ఉంటుందా' హఠాత్తుగా భగవంతుడు గుర్తొచ్చాడు రాంబాబుకి. రెండు చేతులూ అప్రయత్నంగానే కలుసుకున్నాయి.

'కళ్యాణి సుఖంగా ప్రసవించేటట్లు అనుగ్రహించు దేవుడా!'

నైట్ డ్యూటీ [illegible] రాంబాబు వాలకాన్ని చూసి [illegible].

'భయమా బాబూ.'

రాంబాబు [illegible].

'ఇదే మొదటిసారా?'

'అవును.'

'మరేం భయం లేదు లెండి. అంతా సుఖంగా జరిగిపోద్ది.'

వాడికి నిద్ర రాకుండా ఉండడంకోసం వచ్చే పోయే వాళ్ళతో బాతాఖానీ వేస్తూ ఉచిత సలహాలూ, సానుభూతులూ అందజేస్తుంటాడు.

రాంబాబు చిన్నగా నవ్వుకున్నాడు.

'లోపలున్న రోగులకి పీడా అభయమిచ్చేవాడు.'

అరగంట తిరక్కుండానే రుక్మిణమ్మగారు బయటకు రావడం చూసి ఎదురెళ్ళాడు రాంబాబు.

'పురుడొచ్చిందాండీ.'

'రాలేదు బాబూ. అక్కడందరూ నిద్దర్లుపోతున్నారు. లేపినా లేవడం లేదు. నేనే ఖాళీగా ఉన్న ఓ బెడ్‌ను చూసి పడుకోబెట్టాను. పిలిస్తే పలికే దిక్కులేదు. ఇంటికెళ్ళిపోదామంటూంది కోడలు. ఒక్క క్షణం కూడా ఉండదుట!'

'ఈ పరిస్థితుల్లో ఇంటికా!'

'నేనెంతో చెప్పి చూశాను. లాభం లేదు. రిక్షాని పిలు నాయనా.'

'లేపలేకపోయారా వాళ్ళని.'

'లాభంలేదు బాబూ! వాళ్ళు పలకరు. పైగా విసుక్కుంటారు.'

తిరుగు టపాలో ఇంటికొచ్చేశారు.

మళ్ళీ అమ్మలక్కలందరూ గుమిగూడారు.

'విన్నారా పిన్నిగారూ! మనకి తెలీనే తెలీదూ. మరియమ్మ ఊళ్ళోకొచ్చిందిట.'

ఆ మాట వింటూనే రుక్మిణమ్మగారి ప్రాణం లేచొచ్చింది.

'మా ఇంట్లో కానుపులన్నీ ఆమె చేతి చలవే. [illegible] బాబూ [illegible] [illegible].'

'[illegible] చెప్పండి...ఆమె [illegible].'

'[illegible] తెలుసుకున్న రాంబాబు [illegible] మరియమ్మ [illegible] [illegible] [illegible].

'[illegible] బాబూ [illegible] [illegible] [illegible] [illegible]...[illegible]'

రాంబాబు [illegible] [illegible] [illegible] [illegible] మరియమ్మ.

[illegible]

ఉంటుంది కాబోలు!

గదిలోకెళ్లి కళ్యాణిని చూస్తూనే అన్నది మరియమ్మ.

'ఏంటమ్మా ఇంకా ఇంట్లోనే ఉన్నారూ...వెంటనే ఆస్పత్రికి తీస్కెళ్లండి ... ఒంట్లో రక్తమేదీ... మందు లేమన్నా ఇప్పించారా...ఆ... డాక్టరు మొఖమే చూళ్లేదూ...హయ్యో పిల్ల ఎలా పాలిపోయిందో చూడండి... రక్తమెక్కించాలి...లేపెతే లాభంలేదు...'

రాంబాబు కాళ్లు చల్లబడ్డాయి ఆమె నిర్ణయం వింటుంటె.

కళ్యాణి కేకల మధ్య మూల్గులమధ్య రుక్మిణమ్మగారి కంఠస్వరం హాస్పిటల్‌కు వెళ్లి తిరిగొచ్చిన వైనం వివరిస్తోందావిడ.

'... అందుకని తిరిగొచ్చేస్తారా... ఆళ్లు లేచేవరకూ ఉండాలిగానీ... ఇంట్లో లాభంలేదు... రక్తం మెక్కించాలి ... లేపోతే గడవడం కష్టం... అక్కడ కాకపోతే కేథలిక్ ఆసుపత్రికి పదండి...నే తీస్కెడతాను ... నెత్తి నెట్టుకు చూస్తారు...'

రుక్మిణమ్మగారు ఇవతలికి వచ్చింది.

రాంబాబుకి ప్రోసీజర్ అర్థమై పోయింది.

'మీరేం కంగారు పడకండి నే వెళ్లి రెండు రిక్షాలు తెస్తాను సిద్ధంగా ఉండండి...'

పరిగెట్టాడు రాంబాబు రిక్షాలకోసం.

ఓ రిక్షా చుట్టూ పరదా కట్టించి కళ్యాణితోపాటు మరియమ్మ కూర్చుంది.

నాలుగుసందులు తిరిగేలోపలేదో కళ్యాణి పరిస్థితి మరింత ఉధృతమైంది.

మరియమ్మకేదో అనుమానం కలిగింది.

'రిక్షా వెనక్కితిప్పు బాబూ'

మళ్లీ ఇంటి కొచ్చేశారు.

రాంబాబుకి దిక్కు తోచకుండా ఉంది. బోనులోని పులిలాగా హాల్లో చెడుగుడాడే స్తున్నాడు.

ఏం జరుగుతోంది? ఏం జరగబోతోంది?

గుండెదడ హెచ్చింది.

లోపల్నుంచి మరియమ్మ బిగ్గరగా అంటోంది.

'లాభంలేదు. సమయం దగ్గరపడింది. ప్రభువుమీద భారమైడం తప్ప ఏమీ చెయ్లేం. మీరు తిరిగిరాకుండా ఉండాల్సింది. ఒకటికి రెండుసార్లు ప్రయాణపు కుదుపు...పిల్లకెంత కష్టం...అసలీ పరిస్థితిలో గడప దాటించొచ్చా ... అసలే రక్తంలేదు...'

మరియమ్మ ఏసుమీద భక్తిపాటలు అందుకుంది. పరిశుద్ధ గ్రంధాన్ని చదివి వినిపించింది.

రాంబాబు బలాపచార్లు చేస్తూనే ఉన్నాడు.

తెల్లవారింది.

మొహం కడుక్కోమన్చెప్పి కాఫీ ఇచ్చింది రుక్మిణమ్మగారు.

సయించలేదు రాంబాబుకి. డోకొచ్చినంత పనైంది.

క్షణక్షణానికీ తన పరిస్థితిలా ఐపోతోందేమిటి? ఎందుకిలా గుండె దిగజారిపోతోంది? కళ్యాణి తనకేమవుతుంది? స్నేహితుడి భార్య అంతేగా? బంధువైనా కాదుగదా? ఎందుకింత కంగారు? ఎందుకింత ఆవేదన? బాధ?

కాలం గడుస్తూనకొద్దీ కళ్యాణి పరిస్థితి మరింత విషమిస్తూంది.

ఇప్పుడో కాస్సేపట్లోనో అనుకున్న విషయం అలాగే వెనక్కుపోతోంది.

బయట నుంచుని ఆమె అరుపులు, కేకలు, మూల్గులు వినలేక పోతున్నాడు రాంబాబు.

'అమ్మో ... చచ్చిపోతున్నాను దేముడోయ్... లబ్బా...ఏమిటీకోత...బాబోయ్... భరించలేను...జన్మ జన్మలకీ వొద్దు... ఈబాధ...నన్ను...నీలో...కలిపేస్కో దేముడోయ్...అమ్మో...బాధ...మంట...'

ఈ విధమైన ఆర్తనాదాలు చెవిన బడ్తాంటే బెంబేలెత్తి పోతున్నాడు.

రుక్మిణమ్మగారేదో చీటీ డబ్బులూ తెచ్చిచ్చి 'త్వరగా తీసుకురావాలి' బాబూ అన్నది.

ఆవిడ కంఠంలోని ఒణుకుచూస్తే మరింత భయమేసింది రాంబాబుకి.

వెంటనే బజారు పరిగెట్టాడు సైకిల్ మీద. వచ్చేదార్లో ఆఫీసు దగ్గిర ఆగి ఓ లీవ్‌లెటర్ పడేసి మరి వచ్చాడు.

మందులు!...మందులు! ... మందులు!

ఇంటికీ బజారుకీమధ్య తిరిగినవాడు తిరిగినట్టే ఉన్నాడు రాంబాబు. ఈక్షణం ఈక్షణం ... అనుకుంటుంటేనే గంటల గంటలు దొర్లిపోతున్నాయి.

పన్నెండు...ఒంటిగంట ... మూడు... ఐదు...ఏడు...

మళ్లీ చీకటిపడింది.

బిగుసుకు పోయాడు రాంబాబు.

ఏం చూడవల్సొస్తుందో! ఏం వినవల్సొస్తుందో!

ఉన్నట్టుండి సన్నగా ఏడుపులు వినిపించాయి లోపల్నించి.

రాంబాబు భయంతో చచ్చిపోయాడు.

'మీరూర్కోండమ్మా! అంతా సుకంగా జరుగుద్ది. కంగారు చెకండి...'

మరియమ్మ బైటకొచ్చింది.

'చూడుబాబూ! అమ్మాయికి గుర్రపు వాతం వచ్చింది...'

గుర్రపు వాతం!

గుండె బెజారయింది రాంబాబుకి.

ఈ మాటెక్కడో విన్నట్టుందే. ఈ జబ్బు వచ్చిన వాళ్లెవరూ బ్రతికినట్టు వినలేదు! భగవంతుడా శేఖరం కాపురాన్ని రక్షించు!

'...అర్జెంటుగా ఏంబ్లెన్స్ తీసుకు రావాలి. పదినిముషాల్లో పిల్ల హాస్పిటల్లో ఉండాలి. ఫైర్‌స్టేషన్‌కాడ ఉంటుంది.'

రాంబాబు సైకిల్ తీశాడు.

పంచర్!

ఏం చెయ్యాలో తోచలేదు.

'మా అబ్బాయి సైకిలేస్కెళ్లు బాబూ'

వెనకనించి వచ్చిందొకావిడ.

ఆఘమేఘాల మీద ఫైర్‌స్టేషన్ చేరుకునేలోపల మూడుసార్లు డాష్ ఇవ్వబోయి క్రింద పడ్డాడు రాంబాబు.

సైకిల్‌కి బ్రేకుల్లేవు.

రాంబాబు మనసేదో కీడు శంకించింది.

'ఆంబ్లెన్స్ కావాలి' అన్నాడు లోపలికెళ్లి తడబాటుతో, భయంతో' నీరసంతో, నిస్సత్తువతో—

వాళ్ళేవో కాగితాల మీద సంతకాలు పెట్టించుకుని డబ్బు తీస్కున్నారు ఐదు

నిముషాల్లో శేఖరం ఇంటి ముందాగిన 'అంబ్యులెన్స్' ఆ సందులో పెద్ద సంచలనాన్ని కలిగించింది.

రాములవారు అడవుల కెళ్ళే సీన్లో వీడ్కోలు కొచ్చిన జనంలాగా అందరూ వీధిలో నిలబడి పోయారు. పిల్లలు కారు చుట్టూ గుమిగూడారు.

రాంబాబు ప్రాణాలు పైపైనే పోయాయి. మతి స్థిమితం తప్పింది. ఏమీ ఎరగని తను ఎరక్క చిక్కాడు. ఈ సందడినీ ... ఈ జనాన్నీ వదిలి ఎక్కడికేనా పారిపోదామనిపించింది.

ఇక్కడుంటే ఏం చూడాల్సొస్తుందో!

స్ట్రెచ్చర్ మీద పడుకోబెట్టి కళ్యాణిని కారులో కెక్కించారు.



రుక్మిణమ్మగారు ఎక్కుతూ 'నువ్వు కూడా ఎక్కు బాబా' అన్నది.

రాంబాబుకి కాళ్ళూ చేతులూ ఆడ లేదు.

'నేను స్కైకిల్‌మీద వస్తాలెండి' అన్నాడు.

'ఫర్వాలేదు బాబూ కాస్త సాయం కావాలి. పిల్ల ఎగిరెగిరి పోతోంది'

రాంబాబు ఇంటికి తాళమేసి కారులో ఎక్కాడు.

అంబ్లెన్స్ బయల్దేరింది.

కళ్యాణి ఉండుండి కాళ్ళూ చేతులూ కొట్టుకుంటోంది.

నోట్లో ఉండలాగా చుట్టిన గుడ్డ పీలిక!

'హుహుమ్మం'టూ గురక!

ఆమె పరిస్థితి చూస్తూంటే రాంబాబు నిలువెల్లా నీరైపోయాడు.

మెదడు మంచుముద్దలాగా ఐపోయింది.

ముసలామె లోలోపలే కుళ్ళుతోంది.

హఠాత్తుగా కళ్యాణి కాళ్ళూ చేతులూ కొట్టుకోడం ప్రారంభించింది.

ఆమె నింతదగ్గిర్నుంచి చూడ్డం ఇదే మొదటిసారి రాంబాబుకి.

'ఆ కాళ్ళు గట్టిగా నొక్కి పట్టుకో బాబా కదలకుండా' అన్నది రుక్మిణమ్మ గారు తను చేతులు కదలనీకుండా అదిమి పెడుతూ.

అరక్షణం సందేహించాడు రాంబాబు.

కళ్ళముందు శేఖరం రూపం మెదిలింది.

దాలిగుంట

వాడుండాల్సిన స్థితిలో తనున్నాడు! దైవలీల!

వెంటనే ఆమె రెండు కాళ్ళనూ నొక్కి పట్టాడు.

హాస్పిటల్ చేరారు.

కళ్యాణిని దింపి వరండాలో క్రింద పడుకోబెట్టి 'ఏదమ్మా మీ స్ట్రెచ్చర్' అన్నాడు డ్రైవర్.

'ఖాళీ లేదు వస్తుందిలే... తొందరేమిటీ...'

'మా స్ట్రెచ్చర్ మాక్కావాలి. ఖాళీ చేసి ఇవ్వండి...'

నర్సులూ, కారువాళ్ళూ పోట్లాడుకుంటున్నారు.

'నువ్వేమన్నా మా ఆఫీసర్‌వా అడగటానికి' అంటోంది నర్స్.

'పైకి రిపోర్టు చేస్తాను. అంత పొగరా' అంటున్నాడు డ్రైవర్.

'పొగరూ గిగిరూ అన్నావంటే జాగ్రత్త' హెచ్చరిస్తోంది నర్స్.

కళ్యాణి ఎగిరెగిరిపడ్తోంది. గురక పెడ్తోంది.

ఇవతల చావుబ్రతుకుల్లో ఉన్న పేషెంటుని వదిలి వాళ్లలా పోట్లాడుకుంటుంటే ఆశ్చర్యంతోపాటు అసహ్యం కలిగింది రాంబాబుకి.

'ముందు పేషెంట్ సంగతి చూడండమ్మా. నిముషంగడిస్తే ఏమవౌతుందోనని మేం హడిలి ఛస్తూంటే'

చాలా అసహనంగా అన్నాడు రాంబాబు.

'మాకు తెల్సులేవయ్యా ఏంచెయ్యాలో' విదిలించిపారేసింది నర్స్.

కళ్యాణిని లోనికి తీస్కెళ్ళారు.

రాంబాబు బయటే నిల్చుండిపోయేడు.

అరగంట గడిచింది.

లోపల్నించి ఏ వార్తా రాలేదు.

రాంబాబుకు రక్తవేగం హెచ్చింది. అంత చలిగాలిలోనూ చిరుచెమట పట్టింది. ఎంత వద్దనుకున్నా మనసు పదే పదే కీడు శంకిస్తోంది.

దిక్కు తోచడంలేదు. కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు.

'ఎలా ఉందండీ అమ్మాయికి'

వాగర్చుకుంటూ వచ్చాడు వో ముసలాయన. అయనెవరో రాంబాబుకి తెలీదు.

'ఇంతవరకేం జరగలేదు' భయమూ, బాధతో కూడిన నిర్లిప్తతతో అన్నాడు.

శ్మశాన వైరాగ్యం లాంటిది ఆవహించింది రాంబాబుని.

ఆయన హడావుడిగా లోపలికెళ్ళాడు.

రెండు నిముషాలు పోయాక రాంబాబు ముందునించే దూసుకు పోయాడు.

వెనువెంటనే ఓ డాక్టరూ ఆయనా మాట్లాడుకుంటూ లోపలి కెళ్ళారు.

ఐదు నిముషాలు పోయేక ఓ కారు రాంబాబు ముందునించే దూసుకుపోయి వార్డుదగ్గర ఆగింది.

ఒక లేడీడాక్టరు దిగి లోనికి పరిగెట్టింది.

రాంబాబుకంతా అగమ్య గోచరంగా ఉంది.

ఏం జరుగుతోందో, ఏం జరగబోతోందో అందరూ ఎందుకిలా పరిగెట్టుతున్నారో, ఆ ముసలాయన ఎవరో అర్థంకాలేదు.


తనూ లోపలికి పరిగెట్టాడు.

'వెంటనే ఆపరేషన్ చెయ్యాలి. క్విక్...బి ప్రిపేర్డ్...క్విక్...'

లేడీడాక్టర్ తొందర పడ్తోంది.

నర్స్ ఒక కాగితంతెచ్చి సంతకం పెట్టమన్నది.

రాంబాబు ఆ కాగితంలోకి చూశాడు.



'ఈ ఆపరేషన్‌కు నేను మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను. తల్లిప్రాణమూ బిడ్డ ప్రాణమూ ఏమైననూ హాస్పిటల్‌వారు బాధ్యులుకారు.'

గుండె నెవరో పిండినట్లైంది.

'ఇది ఊర్కేనే నామినల్ ప్రికాషన్. మీ భార్య ప్రాణానికేం భయంలేదు బిడ్డ సంగతి చెప్పలేం. క్విక్.'

ఆ నర్స్ మొహంలోకి విచిత్రంగా చూశాడు రాంబాబు.

'ఆమె నా భార్యకాదు. నా స్నేహితుడి భార్య. ఆ ముసలావిడ అతనితల్లి. ఆమె చేత పెట్టించండి సంతకం.'

నర్స్ 'సారీ' అంటూ రుక్మిణమ్మగారి దగ్గర కెళ్ళింది.

ఆ కాగితాన్ని చూస్తూనే ఆవిడ బావురుమంది.

రాంబాబు కింక అక్కడ నిలబడడానికి ధైర్యం చాల్లేదు.

ఒక్క ఉదుటున బయటికొచ్చి పడ్డాడు.

రక్తం గడ్డకట్టినట్లైంది.

బస్సు దిగినవాడు సరాసరి రూంకి పోకుండా శేఖరంగాడికోసం ఆగటమేమిటి? ఈ విచిత్ర పరిస్థితిలో చిక్కుకు పోడమేమిటి?

ఎందుకు తను మామూలుగా ఉండలేక పోతున్నాడు? కళ్యాణెవరు? తనెవరు? తన కెందుకంత చిత్తసంక్షోభం?

ఏదో రూపు తెలీని భయమూ, బాధా తోసేసిన సుడిగుండాల్లోకి జారిపోతున్న రాంబాబు తనని తాను సంభాళించుకోలేక పోతున్నాడు. కీడుశంకించే ఆలోచనల తాకిడికి తట్టుకోలేక పోతున్నాడు,

ఓ అరగంట గడిచాక ముసలాయన బయటికొచ్చి తన్ను తాను పరిచయం చేసుకున్నాడు.

'మావాడు శేఖరం నక్కిల్లేలెండి. రెండ్రోజుల్నించీ ఊళ్ళోలేను. ఇందాకనే వచ్చాను. ఇంటి కొచ్చేసరికి గగ్గోలుగా చెప్పింది మా ఆవిడ. నురపొగక పరిగెట్టు కొచ్చేశాను. డబ్బైనా విరజిమ్మాలి, ఇప్పుయెన్నైనా చెయ్యాలి లేపోతే హాస్పిటల్లో ఏమ్మా జరగవ్. పిల్ల మనసూటు విరు. డి.యం.వా.

కొడుకు నా స్నేహితుడు. ఆయనకు నేనంటే మా పెద్ద అభిమానం. మా అమ్మాయిల పురుళ్ళన్నీ నెత్తిన పెట్టుకుని చేశారు. చేరి ఏరగంటైనా మొహం చూడనివాళ్ళు నేను పిల్చుకుని విషయం చెప్పేసరికి పరుగు పెత్తుతున్నారు. మరేం భయంలేదు లెండి. ఏనాడేనిగారి హస్తవాసి మంచిది...'

ఇలాగే ఆయనేదో చెప్తూనే పోతున్నాడు గానీ రాంబాబు కదేం వినబడ్డం లేదు.

లోపల కళ్యాణి ఎలాఉంది?

హఠాత్తుగా లేచి నిల్చున్నాడు రాంబాబు.

శేఖరానికీ, మిగతా వాళ్ళకూ టెలిగ్రాము ఇవ్వమని రుక్మిణమ్మగారు చెప్పిన సంగతి గుర్తుకొచ్చింది.

జేబులో శేఖరం 'డైరీ'ని ఓసారి తడిమి చూసుకుని 'వస్తానండి' అంటూ రిక్షాలో వైరాఫీసుకి పోయి సైకిల్ తెచ్చుకుని టెలిగ్రామ్స్ ఇచ్చి హాస్పిటల్ కొచ్చేసరికి రుక్మిణమ్మగారు ఎదురొచ్చింది.

'ఆపరేషన్‌చేసి బిడ్డనుతీశారుబాబూ! ఆడపిల్ల'

రాంబాబు మొహం వికశించింది.

'కోడలు పిల్లకి స్పృహలేదు. ఇరవై నాలుగ్గంటలవరకూ రాదుట. ఇరవై నాలుగ్గంటలు గడువుపెట్టారు బాబూ' అంటూ వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

ఆవిడని ఎలా ఓదార్చాలో అర్థం కాలేదు రాంబాబుకి.

ఆవిడ కున్నంత సంక్షోభమూ తను మనస్సులో అనుభవిస్తున్నాడు.

ఐదు నిముషాలు పోయాక తనని తనే సంబాళించుకుని అన్నదావిడ.

'ఇక నువ్వింటికెళ్ళు బాబూ! సమయానికి దేముడల్లేవచ్చి ఆదుకున్నావు. వేలిలో మగదిక్కులేక ఎంత అల్లాడేదాన్నో. నీ ఋణం జన్మలో తీర్చుకోలేను'

రాంబాబు మామూలుస్థితికి వచ్చాడు.

'అంతమాట అనకండి. అంతా సుఖంగా ముగిసింది. అంతేచాలు. రేపొద్దున్న వస్తాను' అని చెప్పి ఇవతలి కొచ్చాడు.

దాలిగుంట

అప్పటికి రాత్రి తొమ్మిదిన్నరైంది.

నిన్నరాత్రి తొమ్మిదిన్నరకి దిగాడు తను ఊళ్ళో. అప్పట్నించి పచ్చి మంచి నీళ్ళైనా ముట్టలేదు. నిన్నమధ్యాహ్నం ఇంటిదగ్గర తిన్న భోజనం.'

మనసులోని తుఫాను తగ్గుముఖం పట్టేసరికి ఎప్పట్నించో పీడిస్తున్న ఆకలి, నీరసం, నిస్సత్తువ నిలువనీయలేదు రాంబాబుని.

కాని ఏమీ తిన బుద్ధికాలేదు. తినే స్థితిలో లేడు.

ముందు విశ్రాంతికావాలి మానసికంగా, శారీరకంగా.

సరాసరి రూంకొచ్చిపడ్డాడు.

తాళంతీస్తూనే మంచం మీద వాలిపోయాడు.

మగతగా కళ్ళుమూసుకున్నాడు.

పక్కగదిలోనుండి గాజుల గలగలలు.

చిన్నగా నవ్వులు, గుసగుసలు...

సావిత్రమ్మగారి కంఠం.

ఉలిక్కిపడి కళ్ళుతెరచి చీకట్లోకి చూశాడు రాంబాబు.

సావిత్రమ్మగారు! ప్రకాశరావుగారు!

ముప్పైయ్యయిదేళ్ళ ఆవిడ! నలభై పై బడిన ఆయన!

రాంబాబు ఆశ్చర్యం నించి తేరుకోలేక పోయేడు.

తనింకా ఊర్నించి రాలేదనుకుంటూ హాయిగా, స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు.

పన్నేళ్ళుగా కాపురంచేసిన ఆ మనుషుల్లో ఇంకా ఇంత పచ్చి శృంగారం దాగి ఉందా!

రాంబాబుకి మరుక్షణం హాస్పిటల్లో బెడ్ మీద స్పృహలేకుండా పడివున్న 'కళ్యాణి' రూపం గుర్తుకొచ్చింది.

పక్కగదిలో సావిత్రమ్మగారు పగలబడి నవ్వుతోంది.

కళ్యాణినీ, సావిత్రమ్మనీ పోల్చి చూడసాగింది రాంబాబు మనసు.

ఎంత భయంకరమైన అనుభవం!

మొదటిసారికే 'నాకీ బాధ ఒద్దు బాబోయ్ ..నాకే జన్మకీ ఒద్దు బాబోయ్' అంటూ గోడపెట్టిందే కళ్యాణి!

ఏమనిపిస్తుంది బిడ్డలతల్లికి ఆ బాధ తెలీదా? మొమ్మొదటిసారైతే ఏడ్వవలసొస్తోంది? తనే ప్రోత్సహిస్తోంది!

ఎంతబాధ! ఎంత నరకం!

ఇన్నేళ్ళ అనుభవమే 'పెళ్ళిపెటాకులూ వద్దు బాబూ' అనిపించిందిగదా తనచేత — ఇటువంటి బాధను ఎనిమిదిసార్లు అనుభవించి ఉండికూడా ఇంకోసారికి సిద్ధమౌతున్నాడా ప్రకాశరావుగారు!

ఈ బాధ ఈ నరకయాతన ఇదంతా మిథ్యేనా?

'జన్మజన్మలకికూడా ఈబాధ ఒద్దు బాబోయ్' అంటూ ఆక్రోశించిన కళ్యాణి కూడా రేపింతేనా?

హఠాత్తుగా జ్ఞానోదయమైంది రాంబాబుకి.

తనలో తనే నవ్వుకున్నాడు.

'నిజమే! ఇదంతా మిథ్యే. జనులందరూ ఇలా మొదటిసారికే భయపడి నట్టైతే భారతదేశం అధికజనాభాతో బాధపడేదా!'

ఆడవారిని గురించి, వారి మనస్తత్వాన్ని గురించి అయోమయ స్థితిలో ఆలోచిస్తుంటే ఎప్పుడో తెలీకుండా నిద్రపట్టింది—బ్రహ్మచారి రాంబాబుకి.

ఉత్తరాలు రాసేవారికి మనవి

ఉత్తరాలు రాసేవారు ఈ కిందివి గమనించగోరుతాము.

—రచనలలో ఇంగ్లీషు లిపి వాడరాదు.

—రాసేవారి పూర్తిపేరు చిరునామా ఉత్తరంలో ఉండాలి. అంతా తెలుగు లిపిలోనే ఉండాలి.

—అన్ని ఉత్తరాలూ వ్యక్తుల పేర కాక సంపాదకుడు, ఆంధ్రపత్రిక వారపత్రికకి రాయాలి.

—సంపాదకుడు



ఏడాదిలో!


కె. రామలక్ష్మి

'ఏడాదిలో ఏం వచ్చేస్తుందమ్మా, అలా సాధించి పోస్తారుట' అంటూ పక్కింటి పిన్నిగారు అత్తయ్యతో చెప్తున్నారు. ఏమిటత్తయ్యా, అంటే వాళ్ల అమ్మాయికి పెళ్లయి సరిగా ఏడాదేనా కాలేదా, ఇది తెలియదు అది తెలియదు అంటూ అత్తగారు ఆడబిడ్డలు సాధిస్తున్నారట. అదీ చెప్తుంది, అంటూ వివరించింది అత్తయ్య. అదీ నిజమే, ఓ ఏడాదిలో ఏం వస్తుంది—పట్టుమని పన్నెండు నెలలు! పెళ్లి ప్రేమాహడావిడీ అంతా జరిగేసరికే అన్నెళ్లు దాటిపోయింది అన్నారు. అదీ నిజమే—గాని కొత్త పెళ్లికూతురి జీవితంలో తొలి ఏడాది — కొత్త జీవితానికి తొలి మెట్టు. ఆ ఏడాదిలో ఇంగితం ఉన్న ఓ ఆడపిల్ల ఎన్ని నేర్చుకోవచ్చో తెలుసా? అంటూ నిలదీసింది అత్తయ్య.

పెళ్లి అయిన తొలి నెలల్లో కాళ్లు నేలమీద మనస్సు మేఘాల్లోనూ ఉండడం ఎంత సహజమో, కొద్ది నెలల తరువాత వాస్తవానికి దిగడమూ అంత సహజమే. తొలిరోజుల్లో వాస్తవం—దైనందిన విషయాలు—చాలా దూరం అనిపిస్తాయి. సమస్యలసలే కనిపించవు. సాటివారితో కలిసి మెలిసిపోవడం అన్నది ఎంతో సుఖవుగా హాయిగా ఉంటుంది. కాని కొద్ది నెలలు గడవగానే వాస్తవానికి దగ్గర కావడం నేలమీద కాలూనడం తప్పనిసరి.. ఆ క్షణంలోనే తెలిసివస్తుంది—ఎంతో స్వేచ్ఛా ఆనందాలకు ఆలవం అనుకున్న తను పెళ్లి కాస్త తనతోపాటు ఎన్నో కొత్త సమస్యలని తెసుకు వచ్చిందని అర్థమవుతుంది. అంతే కాదు... కాలం పోను పోను ఇంకా సమస్యలు ఎక్కువ అవుతాయే గాని తగ్గవనీ అర్థం అవుతుంది. ఈ సమస్యలని తప్పించుకు తిరిగి ప్రయోజనం శూన్యమని, వాటిని అర్థం చేసుకొని, పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తూ పోవడమే జీవించడం అనీ అర్థం అవుతుంది...వివాహము, వైవాహిక జీవితమూ కూడా ఇతర వృత్తులలాగే...అనుభవంతో నేర్చుకోవలసినదే గాని దానంతట అది తెలిస్తేది కాదు. వివాహం తనతోపాటు ఎన్నో తెస్తుంది—వీటితో కొన్ని మానసికం అయినవి. కొన్ని వాస్తవిక పరిస్థితులకు సంబంధించినవి. ఇవి జీవితానికి అవతల నిలబడి నేర్చుకోలేనివి. అందుకే వివాహం అయిన తొలి సంవత్సరంలో అమ్మాయి ప్రతిక్షణం కష్టపడి—ఇవన్నీ నేర్చుకుంటూనే ఉంటుంది.

దైనందిన సమస్యలని పరిష్కరించుకుంటూ వర్తమానం అనుభవయోగ్యంగా చేసుకుంటూ తొలి సంవత్సరంలో గృహిణి అష్టావధానం చేస్తూంటుంది.

ఇవన్నీ ఇప్పుడెందుకత్తయ్యా, అంటే చేతులు కాలాక ఆకులు పట్టుకునే పరిస్థితిలో పడకుండానే చిట్కాతల్లో అటుంది. ముహూర్తం వెళ్లేలోగా అంటూ, అబ్బాయి ఫారిన్ వెళ్లేలోగా అంటూ త్వరపడి పెళ్లిళ్లు చేసేస్తూ — అమ్మాయిలకి సుందర స్వప్నాలకి



నాంది పలికిస్తారు పెద్దలు. వారి బాధ్యత కట్నం కానుకలు యిచ్చి పెళ్లిచేసి అమ్మాయిని అత్తవారింటికి పంపించడంతో తీరిపోతుంది. ఇంక స్వేచ్ఛ లభించిందనీ, డ్యూయెట్లు పాడుకుంటూ కాలక్షేపం చేయవచ్చుననీ భర్త వెంట నడిచిన అమ్మాయికి వాస్తవం తెలిసి వచ్చేసరికి మానసికాందోళన ఎదురౌతుంది. ఇద్దరితరఫు వారూ ఒకరిని ఒకరు దెప్పుకోవడం ప్రారంభం అవుతుంది. అందుకే తొలి పన్నెండు మాసాలలో ఒక కొత్తపెళ్లికూతురు ఏం నేర్చుకొని ఉండాలి? అన్న ప్రశ్న.

(పైవారం: అబ్బాయిగారి ఆటకట్టు)



గండరగండడు

జనానికి నచ్చే కథని ఎన్నుకోవడమా? నచ్చిన మంచికథని ఎన్నుకొని జనరంజకంగా నిర్మించడమా? అన్న మీమాంసలో చాలమంది బోల్తా కొట్టేస్తున్నారు. అనుభవజ్ఞులైన వారు జనానికి 'ఇవి కావాలి' అని తమకు తోచిన మార్పులూ కూర్పులూ చేర్చినా, కథ అసలు రూపం చెడకుండా కాపాడుతుంటారు!

కథలో కొత్తదనమూ, వినోదదాయకమైన సన్నివేశాలూ నిండుగావున్న జానపద చిత్రాల్లో సంజీవని ఫిలిమ్స్‌వారి 'గండరగండడు' ఒకటి.



'గండరగండడు'లో కాంతారావు, జ్యోతిలక్ష్మి

అలకాపురి మహారాజ్యం సిరిసంపదలకి 'స్వర్ణమాల' ఆధారం. దానిని కైవశం చేసుకోవాలని, తద్వారా అజేయుడు కావాలని మాంత్రికుడు కాంకంచుని ఆశ. అలకాపురి మహారాజు కుమారుడే మనోహర్. అతనికి ఈ రహస్యం తెలుస్తుంది. తెలిసి అడుగడుగునా ఎదురయ్యే ఆపదలను ఎదుర్కొంటూ శత్రువుల్ని సంహరించుకుంటూ విజయాన్ని సాధిస్తాడు. విజయాన్ని సాధించాడు గనుక అతనికి రహస్యం చెప్పి శిలా ప్రతిమ అయిపోయిన 'దేవత'కి కూడా విమోచనాన్ని ప్రసాదిస్తాడనే ప్రేక్షకులు ఊహించుకోవాలి? కథలో పట్టువున్నట్టు ఈ చిత్రంలో మాంచి నవ్వులయిన సన్నివేశాలు చాలా వున్నాయి.

ఒక ధర్మబుద్ధిగల రాజు అతని న్యాయస్థానంలోనే నిందితుడుగా నిలవడం. అతన్ని మరో దేశపు రాజు నిందితుడుగా నిరూపించడం లాంటి సన్నివేశాల చిత్రీకరణలో దర్శకుడు మరింత ఉపజ్ఞ కనబరచి వుంటే చిత్రానికి బలంగా వుండి వుండేది. అలాగే సింగన్న పాత్రని అవకాశమున్నా వినియోగించుకోలేకపోవడం కూడా ఒక లోపమే. కమేడియన్సు చాలామంది వున్నారుగాని నవ్వు పుట్టించే సన్నివేశాలే లోపించాయి. సంభాషణలు పేలవంగా వున్నా కథాగమనం వాటికి ప్రాణం పోసిందని చెప్పాలి.

ఇలాంటి చిన్న చిన్న లోపాలని తన నటనతో మరుగుపోగలిగేంత రిలీఫ్‌ని అందించారు కాంతారావు. హీరోయిన్‌గా అనిత భవిష్యత్తుకు సోపానాలు వేసుకున్నది. రాజనాల, త్యాగరాజుల నటన బాగున్నది. తదితర ముఖ్యపాత్రలని రావు గోపాలరావు, ధూళిపాళ, మిక్కిలినేని, జ్యోతిలక్ష్మి, విజయలలిత, మోదుకూరి సత్యం, సురేఖ మొదలైన వారు పోషించారు.

సిద్ధహస్తుడయిన నవలా రచయిత కృష్ణమోహన్ (ఎం. ఏ యస్.) రాసిన కథకి జి. కె. మూర్తి సంభాషణలు రాశారు. దర్శకుడు కె. యస్ ఆర్. దాసు. మాయలూ మంత్రాలతో వినోద భరితమైన గండరగండడు చిత్ర నిర్మాతలు జి. రామం, వి. చంద్రశేఖరం.

—సీకరాజు

సినిమా

నిర్మాత అయిన హాస్యనటుడు!

ప్రతి చిత్రంలో హాస్యానికి ప్రత్యేక స్థానం యివ్వబడుతూంది. హాస్యరసాన్ని పోషించి మెప్పించడం చాలా కష్టం... ఈ రసంలో దిట్టలుగా పరిగణింపబడుతున్న మన హాస్యనటులు చిత్ర నిర్మాణానికి కూడా పూనుకోవడం గమనించదగ్గ విషయం.

స్వర్గీయ కస్తూరి శివరావు నిర్మాతగా కొన్ని చిత్రాలను నిర్మించారు. రేలంగి వెంకట్రామయ్య 'సమాజం' చిత్రానికి అధినేత! పద్మనాభం రేఖా అండ్ మురళీ సంస్థను స్థాపించి



'[illegible]'లో రాజశ్రీ.

నాల్గయిదు చిత్రాలను నిర్మించిన విషయం మీ అందరికీ తెలిసినదే. నాగభూషణం 'నాటకాలరాయుడు' చిత్రానికి నిర్మాత ఇపుడు రాజబాబుకూడా నిర్మాత అయ్యాడు.

బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్

రాజబాబు స్థాపించిన సంస్థకు బాబ్‌అండ్‌బాబ్ ప్రొడక్షన్స్ అని పేరు; కథను రాజబాబు వ్రాసారు. మాటలను భమిడిపాటిచే వ్రాయించ దలచినటు చెప్పారు. నేటి ప్రపంచంలో ఒక అమాయకుని స్థితియేమిటి? అనే అంశంపై కథను అల్లినట్టు తెలుస్తూంది. దర్శకత్వాన్ని జి. వి. ఆర్. శేషగిరిరావు, ఆర్టును బి. ఎన్. కృష్ణ, సంగీతాన్ని చక్రవర్తి, కూర్పును గోపాలం నిర్వహించగలరని, షూటింగు కార్యక్రమాలను ఏప్రిల్, మే మాసాల్లో ప్రారంభించగలమని చెప్పారు.

తెలుగు చిత్రం ప్రజాదరణ పొందితే, తమిళంలో నాగేష్‌తోనూ, హిందీలో మోహన్ చోటీతోనూ నిర్మించడానికి ప్రయత్నించ గలనని రాజబాబు వెల్లడించారు. ప్రస్తుతం ముప్పై చిత్రాల్లో రాజబాబు నటిస్తున్నారు.

ప్రయోజనాత్మకమైన సందేశం

హీరో కృష్ణ నిర్మాత అయ్యారని మీకు తెలిపివున్నాను. ఆయన నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'అగ్నిపరీక్ష' అని పేరు పెట్టారు. ఈ చిత్రంలో దేశభక్తి ప్రపూరిత మయిన పాటలను ప్రయోజనాత్మకమైన సందేశాన్ని చూడగలం. నవంబరు 14 నెహ్రూ జన్మదినం. ఆ దినమే పాటల రికార్డింగు దినమయింది. ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం వచ్చింది. అదేరోజున ఈ చిత్ర నిర్మాణసంస్థ వెలసింది. జనవరి 26 మనదేశం రిపబ్లిక్ అయింది. కృష్ణ తన చిత్రంయొక్క షూటింగును ఆదేరోజున ప్రారంభించదల్చారు. ఈ చిత్రానికి పరప్రసాదరావు నిర్దేశకుడు. ఆదినారాయణరావు సంగీతసారథి; స్వామి కెమరా చోదకుడు. విజయనిర్మల కృష్ణ నాయికా నాయకులు. సహాయక పంపిణీదారులు.

రచయితలకి మనవి

ప్రచురణకి స్వీకరింపబడని తమ రచనలు తిప్పివంపగోరే వారు వ్రాతప్రతులతోబాటు తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామా కల కవర్లు పంపాలి. స్టాంపులు మాత్రం పంపిన రచనలు తిప్పిపంపటం సాధ్యం కాదు కనుక రచయితలు పై నిబంధనని గమనించ ప్రార్థన. (విడిగా స్టాంపులు అతికించిన, స్వంత చిరునామా కవరు పంపించినప్పటికీ రచనలు తిప్పిపంపటానికి వీలుకాదు.)

సం||



"లక్ష్మీ కటాక్షం"లో రాజశ్రీ, ఎన్. టి. ఆర్. కె. ఆర్. విజయ.

పాత్రలకి నిండైన తారాగణం

కౌముదీ అధినేత ఎం. సుందరరామి రెడ్డి తెలుగు వెండితెర అతిరథ మహారథులను ఆయత్తం చేస్తున్నారు. మనోజ్ఞంగా రూపొందించబడిన 'శ్రీ కృష్ణ విజయం' ఆంధ్ర ప్రేక్షకావళికి కానుకగా సమర్పించడానికి సంసిద్ధమై కథా పాత్రలకు సరయిన నిండయిన సమర్థనీయమయిన తారాగణాన్ని యెన్నుకుంటున్నారు.

సినిమా

కృష్ణపాత్రను ఎన్. టి. రామారావు, నారద భూమికను టి. ఎల్. కాంతారావు, ప్రతినాయకుని వేషాన్ని ఎస్. వి. రంగారావు, రుక్మిణికి దేవికను, కథా నాయికగా జయలలితను ఎన్నుకోవడం జరిగింది. తదితర ప్రధాన పాత్రలకు ప్రముఖ నటీనటులను పెట్టుకుని భారీ ఎత్తున చిత్రనిర్మాణానికి పుపక్రమిస్తు

సినిమా డైరీ

● పద్మశ్రీ పిక్చర్స్ "అల్లుడే మేనల్లుడు" షూటింగు శారదాలో డిసెంబరు 6 నుండి 12 వరకు శ్రీ పి. పుల్లయ్య దర్శకత్వంలో జరిగింది. కృష్ణ, కృష్ణంరాజు, ధూళిపాళ, విజయనిర్మల, శాంతకుమారి పాల్గొన్నారు.

● ఏ. ఎం. ప్రొడక్షన్స్ "మా మంచి అక్కయ్య" షూటింగు వాహినిలో డిసెంబరు 4 నుండి 10 వరకు వి. రామచంద్రరావు దర్శకత్వంలో జరిగింది. కె. ఆర్. విజయ, రాజశ్రీ, కృష్ణ పద్మనాభం, గీతాంజలి నాగభూషణం, సూర్యకాంతం, రాజబాబు పాల్గొన్నారు.

● 7 భూమి పిక్చర్స్ "ఆలీబాబా" షూటింగు వాహినిలో విఠలాచార్య నిర్దేశకత్వంలో డిసెంబరు 6 నుండి 20 వరకు జరిగింది. ఎన్. టి రామారావు, జయలలిత, సత్యనారాయణ, నాగభూషణం సూర్యకాంతం, హేమలత పాల్గొన్నారు.

● జోతిసినీసిండికేటు "పెత్తందార్లు" షూటింగు గోల్డెన్‌లో డిసెంబరు 6 నుండి 12 వరకు సి. ఎస్. రావ్ నిర్దేశకత్వంలో జరిగింది. ఎన్. టి. రామారావు, సావిత్రి, విజయనిర్మల, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, సంధ్యారాణి, రాజబాబు, రమాప్రభలు పాల్గొన్నారు.

● ఉషశ్రీపిక్చర్స్ యొక్క షూటింగు డిసెంబరు 7న ఏవిఎస్ స్టుడియోలో ప్రారంభమైంది. నవయుగ శ్రీ చంద్రశేఖరరావు స్విచ్ ఆన్ చేసారు. పూజ పాటును శారగపై దర్శకుడు సుబ్రహ్మణ్యం చిత్రీకరించారు. శ్రీ పి. వెన్నప్పరెడ్డి నిర్మించేయీ చిత్రంలో శోభన్‌బాబు కథానాయకుడు.

రని తెలుస్తూంది. ఈ చిత్రానికి పింగళి సంభాషణలను, గోఖలే ఆర్టును, పెండ్యాల సంగీతాన్ని నిర్వహిస్తారు పౌరాణికాలను ప్రేక్షక జనరంజకంగా తీయగల కమలాకర కామేశ్వరరావు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

* * *

సురేష్ మూవీస్ నిర్మించిన 'సిపాయి చిన్నయ్య' ఖమ్మంలో అర్ధశత దినోత్సవాన్ని డిసెంబరు 18 వ జరుపుకుంటూంది. ఈ కేంద్రంలో 'చిన్నయ్య' రికార్డు కలెక్షన్సును తెచ్చిపెడుతున్నట్టు నిర్మాత రామానాయుడు వెల్లడించారు. ఈ చిత్రంలో




'గండర గండడు'లో సురేఖ, మోతుకూరి సత్యం.

పాల్గొన్న ప్రధాన నటీనటులు అందరూ ఖమ్మం వెళ్తున్నారు. తమ రెండవ చిత్రం యొక్క షూటింగు మార్చిలో వుండగలదని, నాగేశ్వరరావు హీరో పాత్రను పోషించగలరని నిర్మాత చెప్పారు.

* * *

నటి జమునకు దరుమశెట్టి పేట్ రోడ్డులో ఒక పెద్ద భవంతి వుంది. ఆ భవంతిలో ఒక భాగాన్ని నిర్మాత రామానాయుడుకు అద్దెకిచ్చింది శ్రీ నాయుడు డిసెంబరు 11 వ 'బోగ్‌రోడ్డు' నుండి



సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో
MEDIUM
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
మీ కోసము...అపూర్వమైన సౌందర్యము. రోజంతా
తాజాదనము... రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో.
సింథాల్ లో ప్రపంచములో కెల్ల ఎంతో బాగుగా పనిచేసే
క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫీన్) ఉంది.
జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా
తాజాగా ఉంచగలదు
సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు
Interpub/GS/20 Tel

సినిమా

మకాం మార్పారు:
దర్శక సోదరులు
తలపెట్టిన హిందీచిత్రం

దర్శక నిర్మాతలు, అన్నదమ్ములు అయిన ప్రత్యగాత్మ, హేమాంబరధరరావు గార్లు డిసెంబరు 25న బొంబాయిలో 'ఆత్మాఆర్ట్స్ ఇంటర్నేషనల్' నిర్మించనున్న హిందీచిత్రం యొక్క షూటింగును ప్రారంభిస్తారు. ఈ చిత్రానికి కె. పి. ఆత్మ నిర్మాత నిర్దేశకుడు. వీరి తమ్ముడు హేమాంబరధరరావు సహనిర్మాత.

* * *

హేమాంబరధరరావు వడవళవిలో నిర్మించిన ఏర్‌కండిషన్డ్ ప్రివ్యూ థియేటరును జనవరిలో ప్రారంభం చేస్తారు. ఈ థియేటరుకు 'అడపడచు' చిత్రానికి విజయాన్ని సాధించిన సుభాషిణి పేరును పెట్టారు.

సాంకేతిక నిపుణులకి
సగం వాటా

ఒక చిత్రం నిర్మించాలంటే కథ, డబ్బు, నటీనటులు మాత్రం వుంటే చాలదు. దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, ఎడిటరు, సంగీత సారథి, నృత్య దర్శకుడు, స్టిల్ కెమెరామన్‌లు కూడా చాలా అవసరం. వీరు లేనిదే చిత్రం తయారు కాదు. ఈ సాంకేతిక నిపుణులకోసం నిర్మాత రామానాయుడు ఒక సత్కార్యాన్ని చెయ్యదలిచారు. సురేష్ టెక్నిషియన్స్ పేరిట వారికి అర్థ వాటా యిచ్చి ఒక చిత్రాన్ని నిర్మించి తద్వారా వచ్చే లాభాలను వాళ్లకు పంచి పెట్టాలని నిర్ణయించడం అభినందించదగ్గ విషయం.

* * *

ప్రకృతిలో ఏక్షణం ఏం జరుగుతుందో

మీకు తెలుసా?

సినిమాల్లో ఛాన్సులు దొరకడమే తరువాయి వున్న పేరును మార్చుకోవడం చాలామందికి అలవాటయింది.

'స్త్రీ సాహసం' చిత్రంలో క్యారెక్టర్ నటుడు స్వర్గీయ సి. ఎస్. ఆర్. ఆంజనేయులు విలన్‌గా నటించారు.

మాస్కో స్టుడియోల్లో నటిస్తున్న నటీ నటులకు నెలకు మూడు వేల అయిదువందల రూపాయలు జీతం యిస్తారట.

మనకు తెలియదు. భగవంతుడు ఒక ప్రక్క ఎనలేని సంతోషాన్ని యిచ్చినట్లే యిస్తూ, మరొక ప్రక్క భరించలేని దుఃఖాన్ని కల్గించడం ఆయన ఒక్కడికే చేతవును. ప్రేక్షకుల ఆదరణ శోభన్‌కు ఎనలేని ఆనందాన్ని కల్గించింది. అదీ గాక తను కష్టపడి సంపాదించిన డబ్బుతో యిల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేస్తున్నాననెడి ఆత్మతృప్తి యేర్పడిన సంతోష సమయంలో ఆ సర్వేశ్వరుడు శోభన్‌బాబు సోదరిని తన సాన్నిధ్యానికి తీసుకువెళ్లాడు.

'మా సోదరికి నేనంటే పంచప్రాణాలు ఆమెకు ముప్పై నిండకుండానే దేవుడు తన దగ్గరికి తీసికెళ్లి నాకు తీరని నష్టాన్ని, కష్టాన్ని కల్గించాడు' అని వాపోయాడు.

నీడలేని స్త్రీగతి:

స్త్రీకి మాంగల్యమే ప్రాణం; స్త్రీకి భర్తే దైవం; స్త్రీ భర్త నీడనలేక జీవితాన్ని గడపడం దుర్భరం. అప్పుడు ఆ స్త్రీగతి ఏమిటి? దానికి కవి దాశరథి యిచ్చిన సమాధానం యిదే.

మంచుచినుకే రాలి
మంచి ముత్యామాయె
తాళిలేని ఒంపాతల్లి
తల్లడిల్లి పోయింది
పిగ్గువిడచిన బతుకు
బుగ్గిలో కలిసింది.

నటి వాసంతి నిర్మించే 'భలేపాప' చిత్రంలో కె. ఆర్. విజయకు సంభవించింది ఈ చిత్రానికి విరామచంద్రరావు దర్శకుడు.

'అడుగడుగునా కొత్తదనం:'

'మహామంత్రి తిమ్మరుసు' వంటి కళాత్మక చిత్రాన్ని నిర్మించి పండితపామరులను మెప్పించి ప్రశంసల నందుకున్న నిర్మాత రామబ్రహ్మం ప్రస్తుతం జగద్విదితమయిన 'అలీబాబా' కథను కొంగ్రొత్త విశేషాలతో, నూతన పంథాలో

నిర్మిస్తున్నారు. డి. వి. నరసరాజు కథనంలో కొత్తదనం అడుగడుగునా కనిపిస్తుంది. విఠలాచార్య దర్శకత్వం నెరపుతున్న యీ చిత్రంలో జయలలిత, రామారావులు నాయికా నాయకులు. ఈ చిత్రానికి ఘంటసాల సంగీత దర్శ

సినిమా

కత్వంలో సుశీల పాడినపాటను యిటీవల విజయాగార్డెన్స్‌లో రికార్డు చేసారు

రావోయి రావోయి రాలుగాయి
రాక రాక వచ్చావు రాత్రి వుండి
పోవోయి
నీ కోసమే రేయి ఆగింది.
నినుచూసి తనువేమో వేగింది.

ఈ పాటను సి. నారాయణరెడ్డి వ్రాసారు. హీరోయిన్ జయలలిత హీరోను వుద్దేశించి కణియమాక్కు సన్నివేశంలో పాడుతుంది.

—శ్రీనివాస్.

డ్యూయెట్‌లో ఫీట్



సాతనూరు డాంవద్ద భవానీ ఫిలింస్ అవుట్ డోర్ షూటింగు జరిగింది. లక్ష్మి, శోభన్ బాబు నటించిన ప్రేమ పాట చిత్రీకరణ జరిగింది. షూటింగు జరుగుతున్నప్పుడు లక్ష్మికాలును శోభన్‌బాబు తనకు తెలియకుండా తొక్కాడు. శోభన్‌బాబు బూటుకాలు బలంగా పడటంవల్ల లక్ష్మికాలు వాచింది. ఆ వాపు పదిరోజుల వరకు వుండి యిప్పుడే నయం అయింది. కాలు వాపుతోనే శృంగార ఘట్టంలో నటించింది. లవ్ డ్యూయెట్ చాలా ఎఫెక్టివ్‌గా వచ్చింది.

— తిరుమలయ్య.

అవీ-ఇవీ...

ఆంధ్ర కళాసమితి

తాతానగర్ 'ఆంధ్ర కళాసమితి'వారు ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు.

* * *

రాయల కళాసమితి [రిజిష్టర్డు] హిందూపురం కార్యనిర్వాహక సంఘం యీ సంవత్సరం డిశంబరు మాసం చివరి వారంలో తొలి నాటక పరిషత్తు పోటీలు—నాటక, నాటిక, ఏకపాత్రాభినయములలో పోటీలు జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆంధ్రేతర ప్రాంతాలలో వున్న తెలుగు నాటక సంస్థలన్నీ యీ పోటీలలో పాల్గొనవచ్చును. వివరాలకి కార్యదర్శికి రాయాలి.

పుస్తకాలు

తు లు

ంపుటి. వివిధ రచయితలు. ప్రకాశకులు-
చయితల సహకార సంఘ ప్రచురణ,
ర్, హైదరాబాద్. వెల : రు. 6.00)
ధ రచయితలతో కొందరు సహకారసంఘంగా
ను రచనలు ప్రచురించుకొనే ఈ పద్ధతి
ంగా వుంది.
ంబంధం లేని స్త్రీపురుష ప్రేమ
బంధించే 'పొగలేని నిప్పు.' సమాజం.
శువుగా మనిషిగా పశువుగా చేసే 'మనిషి
యువకుడికి ఉద్యోగం, యువతికి పెళ్ళి
తొలిగే 'కన్నెచెర', లభ్యమయిన
అలభ్య ఆంతర వైవిధ్యాలుచెప్పే
పజిల్' ఉద్యోగంలో ఉన్న స్త్రీ ఆఫీసు,
్రతులతో బాధామయంగా ఉండే 'కథ
లేదు,' ఆలోచింప జేసే కథలు.
ంతుడు సినీమా ప్రపంచంలో చిక్కుకు
క్కపోయిన కథ, 'సినీమా (కి) కథ' బీద
స్త్రం చారెడు దూరమనే రచన 'రంగి',
చక్కదిద్దటానికి కాలవసి వచ్చిన,
రచయిత 'పిచ్చివాడు' కథ గుర్తుకు
నీమాలో నటింపబోయినా తండ్రి
ని 'అవశ్యం పితురాచారం' పోలీసు
హృదయం పొందే విచిత్రావేదన
పాడ', చదువుకొన్న సావిత్రి, పరం
ంగా భర్తకు అమితానందం అను
ంచటం చూపే 'శాంతించిన పసు
కుదెరువు కోసం చేజేతులా శరీరం
నే 'మేలు చేసిన కీడు' చదువుతుంటే
మిణుకు మంటూ పరమార్ధంగా
తుంది.
న మహాత్మ్యం' 'సంతాప సభ'

' అసంపూర్ణ నవలిక.
సేమే మిగిలింది' వంటి కథలు యువతి
అవ్యవస్థకు తార్కాణాలు.
కలుగుతుందని తెలిస్తే, ఏ కళ్యాణి
టిలోంచి పారిపోవటం మంచిదే! సంతో
ంది.
పెద్దలవీ పిన్నలవీ, ప్రముఖులవీ,
కథలున్నాయి. ఆయా రచయితల
పరకాయా కథలు ఉత్తమాలే!
ప్రశంసా పాత్రం. త్వరలో మర్రి
లు వెలుగులోకి వస్తాయని ఆశింప

రచయిత్రి: శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి
ప్రచురణ. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్
బ్యూటర్సు, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రా
బాదు. వెల : రు. 2-00)

వారధి రెండు నాగరకత సంస్కృతులకు సంకేతం. అటు పట్టణం, ధనాపేక్ష, స్వార్థం, ఇటు పల్లె, నిరపేక్ష, నిస్వార్థకం—చూపే రచన. మధ్య వంతెన వరదరాజు. వరద సంస్కృత పదం కాదు. కావాలంటే తెలుగు! ఒక వరద వస్తే తప్ప ఈ నాగరకత సంస్కృతులు విభిన్నమయినవి ఏకం కావు. ఆ మధ్యలో వారధి కూలిపోవచ్చు ఫలితం! ఏముంది? రెండు నాగరకతల, సంస్కృతుల సంఘర్షణలో ప్రాణనష్టం తప్పదు.

అనూరాధ కూతురెందుకు చనిపోయింది? నెలలు నిండక ముందే పుట్టింది కనుక! అనూరాధ ఎందుకు మరణించింది? కాలం తీరి! అంతేనా? సంఘర్షణ భరింపలేక! (నిజమేనా?) పూర్ణ ఎందుకు గతించింది! కన్నకడుపు కోత పెట్టటానికి! కొడుకు గాని కొడుకు వరదరాజును కొడుకుగా (మరిది మాట దూరం) చేయటానికి! అన్నపూర్ణ ఎందుకు జీవితం చాలించింది! తన కొడుకును మీనాక్షికి కొడుకుగా చేయటానికి! రత్తయ్య ఎందుకు పరమపదించాడు? కాలం తీరి! రత్తయ్య ఆ వయస్సులో పెళ్లెందుకు చేసుకొన్నాడు? సృష్టి తండ్రీ సృష్టి ఈ రచయిత్రి ఏడిపించటానికి కాకపోతే ఇన్ని చావులు ఎందుకు వ్రాయటం? అన్నదమ్ముల మధ్య, అక్కచెల్లెళ్ల మధ్య, అన్నాచెల్లెళ్లమధ్య వదినా మరదుల మధ్య, భార్యాభర్తల మధ్య ఎందుకింత ఆప్యాయత, ఆత్మీయత, అనురాగం చిత్రించింది?

సాంఘికంగా నైతికంగా, మానసికంగా వారధి చక్కని నవల. నాగరకత ముసుగులో హృదయం చంపుకొంటున్న సమాజానికి మేలుకొలుపు!

కొన్ని అసహజాల మాటకేమి, ఎక్కడయినా వుంటాయి, ఈ నవల హృదయం కదిలించింది. పాఠకుల హృదయాలలో నిలచి పోతుంది.

కళ ఎందుకు?

[నవల: రచయిత్రి: శ్రీమతి ముప్పాళరంగనాయకమ్మ, ప్రకాశకులు: ముప్పాళ సీతారామస్వామి పబ్లికేషన్స్ ఎన్. ఎ. డి. [పి. ఓ.] విశాఖపట్నం—9. వెల: రు. 6—00]

కళ ఎందుకు అనే ఈ నవల కళ జీవితానికి అని సందేశం ఇస్తుంది.

కళా బాల కూతుళ్ళు పద్మిని, మోహిని. నృత్య సంగీతాలలో ఆరితేరినవాళ్ళు. పద్మిని గోపాల్‌ని ప్రేమించి, శరీరం అప్పగించి, గర్భవతిఅయితే, భ్రాంతిలో అవివాహితగా చనిపోయింది. మోహిని సుధాకర్‌ని ప్రేమించి, పెళ్ళి చేసుకుని, భ్రాంతిలో వేరయి, తెలివి వచ్చి, భర్తకు సమీపమయింది.

కథా ప్రధానస్త్రీ పాత్రలు రెండు భ్రాంతితో పడ్డాయి. ఒకపాత్ర బ్రతుకు సమాప్తమయింది. ఆ భ్రాంతితోనే మరోపాత్ర గట్టెక్కింది.

స్త్రీ పాత్రలలో నృత్య సంగీతాలు, పురుషపాత్రలలో చిత్రలేఖన కవిత్వాలు ఉన్నాయి. అందుకోసమే ఆ పాపులు సృష్టింపబడ్డాయి. అవి సమాజంలో ఉన్నట్లు కాదు. వూహలో ఉన్నట్లు! లలితకళా ప్రాధాన్యం చెప్పాలనుకొనేదీ నవల. జీవితం గౌణం. అప్రధానం.

అంతచిన్న విషయం చెప్పటానికి ఇంతపెద్ద పుస్తకం ఎందుకు వ్రాయవలసి వచ్చిందా అంటే సమాధానం లేదు. సగానికి సగం ఎడిట్ చేసినా ఏ లోపమూ రాదు నవలలో.

యువతీయువకులు ఇద్దరు కలసినప్పుడు ఏం మాట్లాడుకొన్నా బాగానే వుంటుందనే రచయిత్రి అభిప్రాయంతో ఎవరు ఏకీభవించకపోవచ్చు. రచనలో సంయమనం కొరవడింది. నవలంతా చాలా ఒదులు ఒదులుగా వుంది. ప్రసిద్ధుల గేయాలు పేజీల తరబడి బడి వ్రాసేకంటే ఆమె ఫలానా పాట పాటింది అంటే సరిపోదా, పాటంతా వ్రాయాలా?

కృష్ణవేణి, బలిపీఠం రచయిత్రేనా ఈ రచయిత్రి అనిపిస్తుంది, నవలంతా చదివింతర్వాత. నవలలో కథ ప్రధానంగా వర్ణనలు అప్రధానంగా ఉండాలన్న విషయం, మునుపు తెలుసుకొన్న రచయిత్రి ఇప్పుడు మర్చిపోకూడదు.

ఈరచన మాటల పొందికే గాని, హృదయం స్పందింప చేయటంలేదు. రచయిత్రి రచనా విధానంలో తిరోగమనం చూడలేరు పాఠకులు. రచయిత్రి మళ్ళీ చైతన్యం పుంజుకోవాలి.

—మనోరాణి

కళ్యాణ ఘడియ

శ్రీమతి అద్దేపల్లి వివేకానందాదేవి రచన. ఎమెస్కో పాకెట్ సైజు 160 పేజీలు. వెల: రు. 2. యం. శేషాచలం అండ్ కో, మద్రాసు, సికింద్రాబాదు, మచిలీపట్నం.

ఈ నవలలో కల్యాణి అచ్చం నూరు పైసల తెనుగు పడుచు. ముల్లర్ అనే అమెరికన్ యువకుడిపై మోజు పడింది, వలచింది, వలపు పొందింది. ఈ వలపు గాథ చాలావరకు కల్యాణి మనసులోనే దోబూచులాడటం, చివరికి కళ్యాణ ఘడియ రాకుండానే కథ ముగియటం జరిగింది.

రచయిత్రి విదేశయానం చేసినవారు కాబట్టి కల్యాణి ఫారెన్ యాత్రను అద్భుతంగా చిత్రించగలిగారు. కల్యాణి, సరోజల స్నేహబంధం ఎంతో ఆప్యాయంగా వుంది. దేశంగాని దేశంలో ఒకే దేశం వాళ్ళు—అందునా ఒకే భాష వాళ్ళు, పైగా చిన్ననాటి స్నేహితులు కలిస్తే ఎంతగా ప్రాణం లేచి వస్తుందో? అటువంటిదే సరోజా, కల్యాణిల మధ్య అనుబంధం.

ఈనాడు విదేశయాత్ర చెయ్యటమనేది అబ్బురం కాదు. వెళ్లి వచ్చి మనదేశానికి మనం ఏం చెయ్యగలిగామన్నది ప్రశ్న. అక్కడ నేర్చుకు వచ్చిందానికి సార్థకత ఏమయినా ఉన్నదా అన్నది సమస్య.

కథానాయిక కల్యాణి విషయంలో అటువంటి సార్థకత కనిపిస్తున్నదా అని.

భగ్న జీవులు

రచన: శ్రీ నారా కిశోర్‌బాబు, క్రౌన్ 1/8 సైజు, 86 పేజీలు. వెల: రు. 1—50. ప్రకాశకులు: కిశోర్ పబ్లికేషన్స్, కంతేరు, [గుంటూరు జి.]

'భగ్నజీవులు' నవలిక చదివాక, ఇది ఏవిధంగా నిలుస్తుంది? అనే సందేహం వెంటనే కలుగుతుంది. కథా ప్రవాహం పాతపుంతల పట్టినదే. పైగ దాని ఇష్టం వచ్చినట్టు పోయిందే గాని, రచయిత కలానికి లొంగి నట్టు కనిపించదు.

రాధకోసం మధు నిరీక్షించటంతో కథ మొదలు. నాయకుడు మధుకీ, నాయిక రాధకూ ప్రణయం ఎలా అయినట్టు?— తండ్రికి భయపడి తూగే మధుతన ఆదర్శాలన్నింటినీ గుర్తిస్తాడు కాస్తంత విషాదం. ఒక హత్య. రాధ మంగళసూత్రం తెన్నాడగా మధు దేవదాసుగా మారి, అవతారం చాలిస్తాడు.

నాయకుడితో గాని నాయికతోగాని పేరంతైనా ఆదర్శం కనబడదు. పాఠకుడికి వారిపై సానుభూతి కలగదు. ఇందులో మాటిమాటికీ పాత్రలను కలుస్తుండటం ఈ రచయితలో ఒక 'మేనరిజమ్'.


రచన గ్రాంథికమూ కాదు, వాడుకభాషా కాదు— కలగాపులగం. 'కాలం ప్రశాంతంగా నడుస్తున్నది'— 'లోకమంతా అంధకారంలో మునిగితేలుతుంది'— వంటి అనవసర వర్ణనలు కథలో నగానికి పైగా చోటు చేసుకుంటున్నాయి.

పరిచయవాక్యాలు రాసిన రచయిత మిత్రులు

వివాహము

సాయంప్రదాయము, సంస్కృత గల ఆర్య వైశ్య కుటుంబమునకు చెందిన సాధారణ రూపవతి, 23 సం॥ వయస్సుగల పట్టభద్రురాలైన కన్యకు నెలకు రు. 500/- మించిన ఆదాయము గల వైశ్య ఉద్యోగులు వివరములు దయచేసి వ్రాయండి: బాక్సు నెం. 828, C/o ఆంధ్రసచిత్ర వారపత్రిక, మద్రాసు - 1

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టరు



హోయర్
(గ్యారంటీతో)
నెలకు రు. 5/-వంతున చెల్లించి, 3 బ్యాండ్ ఆల్‌సరాల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. వివరములకు:

VIRLA AGENCIES (30)
Roop Nagar, Delhi-7.

పుస్తకాలు

అన్నట్టు —ఈ రచయితకు సాహిత్యాభిలాష, నూతన రచనా కుతూహలం మెండు'. కనుక, చిన్ననవలైనా ప్రకటించేముందు మరికొంత అనుభవం గడించటం అవసరం.

—శివకుమారి

కంఠాభరణము

రచన: శ్రీ పానుగంటి — లక్ష్మీనరసింహారావు, డెమీ సైజు 160 పుటలు, వెల:రూ. 2. ప్రకాశకులు: యం. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

ఆధునిక వాఙ్మయంలోని అపర్వరత్నాల్లో ఇదొకటని దీన్ని ప్రచురించిన ఎమెస్కోవారు చెప్తున్నారు. ఇది నిజమే! బహుగ్రంథకర్తలైన పానుగంటివారు అర్ధశతాబ్దికి పూర్వమే దీన్ని రచించారు. పిఠాపురం మహారాజుగారు ఏదైనా నవ్వు పుట్టించే నాటకాన్ని వ్రాయాలని కోరగా— వారి ఆశ్రితులైన రచయిత ఒక కథను కల్పించి రమారమ నెలరోజుల్లో దీన్ని ముగించారట. అప్పటి హాస్యదృశ్యాల్లో ఇది మంచిపేరు తెచ్చుకుంది. పరమభాందముల సంభాషణలోనూ, నస్యపూర్తి చేసుకుంటున్నవైశ్య ప్రముఖుని ప్రవర్తనలోనూ, అతుకుపుల కవితలోనూ, జరిగిన సంఘటనలలోనూ కూడా చక్కని హాస్యాన్ని చొప్పించి రచయిత దీన్ని రసవంతంగానూ, ప్రదర్శనయోగ్యంగానూ కూర్చారు. ఎన్నోసార్లు ప్రదర్శింపబడి, యిది మంచిపేరు తెచ్చుకున్నది. కంఠాభరణం మూలంగా ఇందులో కథ చకరాగా నడిచింది. ఆనాటి సామాన్య కుటుంబాలలోని సంఘటనలు స్వాభావికంగా చూపబడ్డాయి.

ఈ నాటక ముద్రణం సర్వాంగసుందరంగానూ, ఆకర్షణీయ మైనట్టి వర్ణచిత్రంతోనూ వెలువడింది. దీన్ని పరిచయం చేస్తూ సుప్రసిద్ధ హాస్యరచయిత —బారిస్టర్ పార్వతీశం గ్రంథకర్త శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు హాస్యరచయిత కుండవలసిన లక్షణాలు వివరిస్తూ, అవన్నీ పానుగంటివారిలో ఉన్నవని 'కంఠాభరణ'మే రుజువు చేస్తున్నదని చెప్పారు.

హాస్యప్రియులూ, సాహిత్యాభిమానులూ అందరూ చదివి ఆనందించవలసిన గ్రంథం ఇది.

—ఆంగీరస

ఉషస్సు

ప్రత్యేక సంచిక—స్త్రీ సమాజము, శ్రీకాకుళం, ఆంధ్ర, వెల: రు. 2—00 లు.

సాంఘిక కార్యక్రమాలతో పాటు ఇలా సాహితీ కృషిని కూడా చేపట్టిన శ్రీకాకుళం స్త్రీ సమాజం వారు అభినందనీయులు. ఈ సమాజం తరఫున గ్రంథాలయాన్నొకదాన్ని నడుపుతూ, చదవడమే ప్రధానంగా కాకుండా చదివిన రచనలపై విమర్శనములు, చర్చలు సందేహములు వెలిబుచ్చుట కూడా ముఖ్యంగా తలపోస్తూ ప్రాతప్రతినొకదాన్ని నిర్వహిస్తున్నారట వీరు. దీని ద్వారా కృషి గాంధీ శతజయంతి సందర్భం సంచికని వెలువరించారు. ప్రముఖులతో బాటు 'ఉషస్సు' రాణిమ్మరవి. అన్ని వ్యాసాలూ చక్కగా రచింపబడి కవిత్వం కూడా బహుళంగా ప్రచురింపబడింది.

స్త్రీ సమాజం వారటువంటి ప్రత్యేక సంచికను తెస్తూ సాహితీ క్షేత్రంలో బలంగా కాలూనిన నాడు, తమ కార్యకలాపాలగురించి తెలిపిన నారపుటమే కాక మార్గదర్శనం కూడా కాగలవు. పత్రికలు లేవు. గృహలక్ష్మి, ఆంధ్ర స్త్రీల పత్రికలు ఎందుకనో కనుమరుగైపోయాయి. అవి లేని లోటును శ్రీకాకుళం స్త్రీ సమాజం వారు తీసుకోగలరన్న ధైర్యం—ఉషస్సు కలుగుతుంది.

సాహితీ సుగతుని స్వాగతం

గ్రంథకర్త, తిరుమల రామచంద్ర. ప్రచురణ: విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ 366, వెల 7—00.

తిరుమల రామచంద్రగారు అప్పుడప్పుడు రాసిన వ్యాసాల సంపుటి ఇది. ఇను గురించి ఇందులో ప్రస్తావన. ఎంత చేస్తే అన్ని కొన్ని విషయాలపైన వాదం అతిశయం. రచయిత విమర్శక పరిశోధకులు అని తెలుస్తుంది. మనకు తెలియని విషయాలు అనేకము ..... ధూమపానం", "ఈ ...... చింత" వగైరా వగైరా

ఈ వ్యాసాలు చదువుతూ ఆనందం కలుగుతున్నాయి. పండితులు రాశారు, అన్న భయం వుండదు.

వాఙ్మయ చరిత్రకారులు, వారి గురించి రాశారు. వారివి గురించి విషయాలు తెలుసుకోవచ్చు. అన్నమాచార్యులు చిలుకూరి నారాయణరావుగారు, శాస్త్ర మహాచార్యులు ఇత్యాదుల వాఙ్మయ పరిశ్రమ చేశారో తెలియవస్తుంది.

ఇది రాసేందుకు ఎంత చదవవలెనో గ్రహించవచ్చు. దక్షిణభాషలు చక్కగా చేశారు. లోకచరిత్ర, వృత్తాంతములు స్పష్టంగా వివిధ విషయాలు ఎలా శ్రీ తిరుమల రామచంద్రగారు ప్రతి అంశం ఆకళింపు చేసుకొని వ్యాసాలను రా

విరామకాలంలో పేజీలు తిరగేస్తూ యాలు — సారస్వతాన్ని గురించి సాహిత్యపరిచయం చేసుకొని — పాఠకులు ఆనందించగలరు.

—సాద

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Tha Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.